ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 2, 2010

పదకొండవ సమావేశము, సంపుటము II, నంబరు.4

విరోధినామ సంవత్సర పాల్గుణ బ.2

**TUESDAY, THE 2ND MARCH, 2010**

**ELEVENTH SESSION, VOLUME II, NO.4**

**11 PHALGUN, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళవారం, మార్చి 2, 2010

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. అర్జీల సమర్పణ ః

4. 311 వ నిబంధన క్రింద మధ్యాహ్న భోజన పథకం నిధుల విడుదల గురించి ః

5. అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుట ః
విషయం : i) 70 వ నిబంధన కింద ప్రకాశం జిల్లాలోని చీమకుర్తిలో గని కార్మికుల మృతిని గురించి.
ii) 70 వ నిబంధన కింద సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల నియామకాల గురించి.

6. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

7. 2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు ః

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2010,** మార్చి **2** వ తేది, మంగళ వారం
పదకొండవ సమావేశపు పదవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానాల అనుమతి గురించి</u>

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు.)*

MR. CHAIRMAN: Today, I have received two adjournment motions. The adjournment motion given notice of by Sri Puvvada Nageshwara Rao Garu and others regarding failure of the Government in controlling the prices of essential commodities and also to discuss on the increase in the prices of petrol and diesel has been disallowed.

The second adjournment motion given notice of by Sri Cherupally Sitaramulu Garu and others regarding suffering of poor people due to hike of prices of essential commodities, petrol and diesel adversely affecting the lives of common people has also been disallowed.

(INTERRUPTIONS)

(Addressing Sri Puvvada Nageshwara Rao) You have already raised this subject last month also. You cannot raise the same issue in the same session.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లీ) : సర్, యూనియన్ బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్ కూడా పెట్టారు. బడ్జెట్‌లోనే పెట్రోలియం మరియు డీజిల్ ధరలను పెంచారు. మా ఆవేదన మీకు చెప్పుకోవాలి. మా ఛైర్మన్ గారు వింటారనే విశ్వాసంతోనే మేము ఎడ్జర్నమెంటు మోషను ఇచ్చాము. లేకపోతే మీ ఆగ్రహానికి గురి కాక తప్పదనే భావనతో మీకు ముందరే చెబుతున్నాను. సర్, అప్పర్ హౌజ్‌లో కాస్త ఇబ్బందికరమైన పరిస్థితి అయినప్పటికీ మా ఆదుర్దాను అర్థం చేసుకుంటారనే ఉద్దేశ్యంతో మీకు వాయిదా తీర్మానం ఇచ్చాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, ధరల పెరుగుదల మీద నేను వాయిదా తీర్మానం ఇచ్చాను. బడ్జెట్‌లోనే పెట్రోలు, డీజిల్ ధరలను పెంచారు. ఇప్పటికే ధరలు పూర్తిగా పెరిగి, ప్రజలు తినలేని, కొనలేని పరిస్థితి వున్నది. ప్రత్యక్షంగా వీటి రేట్లు పెరిగిన తరువాత, వీటి ప్రభావం పరోక్షంగా అన్ని నిత్యావసర వస్తువుల మీదా పడింది. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ప్రజలు చాలా ఆందోళనతో వున్నారు. కాబట్టి దీని

ప్రాధాన్యతను గుర్తించి ఒక 5 నిమిషాలు చర్చకు అవకాశం ఇవ్వమని, అంతవరకు మన ఏజండా వాయిదా వేయమని తమను కోరుతున్నాను.

(శ్రీ వైవిబి రాజేంద్ర ప్రసాద్ నుండి అంతరాయం )

మిస్టర్ చైర్మన్ : మీరు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వలేదు. అదే కాక మీరు ఎటువంటి పేపరూ ఇవ్వలేదు. Any way, after the question hour, I will take up this matter for discussion.

(INTERRUPTION)

I will allow discussion after the question hour.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, ఒక అసాధారణమైన పరిస్థితి వున్నది కాబట్టి, మీకు బాధ కలిగిస్తున్నప్పటికీ, ఈ అంశం గురించి రేయిజ్ చేయవలసి వస్తున్నది. అంతే తప్ప, ఈ హౌజ్‌ను స్టాల్ చేయడానికో, మరొకదానికో కాదు. మామూలుగా ఇతర వస్తువుల ధరలు పెరగడం వేరు. పెట్రోలు, డీజిలు రేట్లు పెరగడం వల్ల మిగతా వస్తువుల మీద కాస్కేడింగ్ ఎఫెక్ట్ పడుతుంది. పెంచిన ధరలను తగ్గించేది లేదని ప్రభుత్వం చెబుతోంది.

డా. జె. గీతారెడ్డి : సర్, బడ్జెట్ మీద డిస్కషన్ వుంది కాబట్టి, there is an opportunity to make a mention and they can discuss the subject. అప్పుడు ఈ అంశానికి మీరు ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇవ్వండి.

(ప్రతిపక్ష సభ్యులచేత తీవ్ర అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గౌరవ సభ్యులకు బడ్జెట్ డిస్కషన్‌లో యాంపుల్ టైమ్ వుంటుంది. అప్పుడు డిస్కస్ చేయమనండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, కన్నా లక్ష్మీనారాయణ గారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అందరూ బడ్జెట్‌లో మాట్లాడమని అంటున్నారు. బడ్జెట్ పెట్టి 5 రోజులు అయిన తరువాత కూడా మాట్లాడడానికి అవకాశం రాలేదు. ఈ రోజు ఆఖరు రోజు. ఎక్కడ టైము వుంటుంది? మా ఆవేదనను అర్థం చేసుకోండి. ఒకటికి రెండు సార్లు లేచి మిమ్మల్ని బాధ పెట్టి కోపతాపాలు తెచ్చే పరిస్థితి వద్దు. దయచేసి మిగతా అజండాను వాయిదా వేసి, మా ఎడ్జర్నమెంటు మోషనును చర్చకు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. మా ఆవేదనను దయచేసి అర్థం చేసుకోండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సర్, సమస్య చాలా తీవ్రంగా వుంది.

మిస్టర్ చైర్మన్ : క్వశ్చన్ అవర్ తరువాత డిస్కస్ చేద్దాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, దయచేసి 5 నిమిషాల సమయం ఇవ్వండి, సభా సమయం దుర్వినియోగం కాదు.

(ప్రతిపక్ష సభ్యులందరూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)

MR. CHAIRMAN: I will take up the discussion after the completion of the question hour.

(INTERRUPTIONS)

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 10.08 a.m., for ten minutes)

ఉ.10.10

(THE HOUSE REASSEMBLED AT 10.17 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

**<u>LAND UNDER IRRIGATION IN TELANGANA REGION</u>**

Q. No. 81 (3675)

S/SRI S. JAGADEESWAR REDDY (MAHABOOBNAGAR), K.R. AMOS (NOMINATED), T. BHANU PRASAD RAO (KARIMNAGAR) ;

Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state;

a) Whether it is a fact that the extent of land under irrigation in Telangana Districts is less when compared to Coastal Andhra region;
b) if so, the District wise details of irrigated land together with the source of irrigation?

MINISTER FOR IRRIGATION & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):

a) Yes sir.
b) A statement is placed on the Table of the House.

**Statement to LCQ No. 3675(St)**

## *DISTRCT WISE AYACUT PARTICULARS UNDER I&CAD DEPARTMENT*

Acres

| Sl.No. | District | SURFACE WATER | | | IDC | TOTAL |
|---|---|---|---|---|---|---|
| | | MAJOR | MEDIUM | MINOR | | |
| **ANDHRA REGION** | | | | | | |
| 1 | Srikakulam | 225896 | 109599 | 340636 | 14197 | 690328 |
| 2 | Vizianagaram | 0 | 120406 | 291554 | 8785 | 420745 |
| 3 | Visakhapatnam | 0 | 84035 | 247723 | 6211 | 337969 |
| 4 | East Godavari | 697722 | 81244 | 167257 | 28466 | 974689 |
| 5 | West Godavari | 665954 | 56439 | 121484 | 33474 | 877351 |
| 6 | Krishna | 1050637 | 19427 | 103536 | 88026 | 1261626 |
| 7 | Guntur | 1169750 | 27000 | 32726 | 174283 | 1403759 |
| 8 | Prakasam | 561319 | 50801 | 145859 | 144534 | 902513 |
| 9 | Nellore | 591143 | 37287 | 296058 | 13052 | 937540 |
| | **Sub Total** | **4962421** | **586238** | **1746833** | **511028** | **7806520** |
| **RAYALASEEMA REGION** | | | | | | |
| 1 | Chittoor | 23023 | 35313 | 308390 | 2023 | 368749 |
| 2 | Kadapa | 398924 | 78831 | 138085 | 13316 | 629156 |
| 3 | Anantapur | 176500 | 41969 | 174922 | 5055 | 398446 |
| 4 | Kurnool | 650645 | 40075 | 81659 | 24847 | 797226 |
| | **Sub Total** | **1249092** | **196188** | **703056** | **45241** | **2193577** |
| **TELANGANA REGION** | | | | | | |
| 1 | Mahaboobnagar | 180918 | 14600 | 258384 | 64315 | 518217 |
| 2 | Medak | 0 | 34513 | 286350 | 7568 | 328431 |
| 3 | Rangareddy | 0 | 5600 | 133047 | 1908 | 140555 |
| 4 | Nalgonda | 573322 | 58813 | 265123 | 112574 | 1009832 |
| 5 | Nizamabad | 267489 | 27807 | 156822 | 50144 | 502262 |
| 6 | Karimnagar | 530865 | 25807 | 279417 | 9075 | 845164 |
| 7 | Adilabad | 100727 | 95005 | 317615 | 54454 | 567801 |
| 8 | Warangal | 533759 | 42302 | 278919 | 6074 | 861054 |
| 9 | Khammam | 275000 | 76922 | 212673 | 75987 | 640582 |
| | **Sub Total** | **2462080** | **381369** | **2188350** | **382099** | **5413898** |
| | **Total** | **8673593** | **1163795** | **4638239** | **938368** | **15413995** |

**PONNALA LAKSHMAIAH**
**Minister for Major & Medium Irrigation**

ఉ.10.20

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, జిల్లాల వారీ గా కల్టివబుల్ ఏరియా, ఇరిగేటెడ్ ఏరియా ఎంత? దీనిలో గ్రావిటి ఎంత, లిఫ్ట్ ఎంత ఉందో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య (అసెంబ్లీ) : అధ్యక్షా, రాష్ట్రం ఏర్పడక ముందు ఎన్ని లక్షల ఎకరాలలో సాగు ఉంది? రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్ని లక్షల ఎకరాలలో సాగు ఉందనే వివరాలను ప్రాంతాల వారీగా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆమోస్ గారు రాష్ట్రంలో కల్టివబుల్ ఏరియా, ఇరిగేటెడ్ ఏరియా జిల్లాల వారీగా ఎంత ఉందని అడిగిన దానికి, శ్రీకాకుళం జిల్లాలో 9.22లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 6.90 లక్షల ఎకరాలు ఉంది. ఇది 74.8 శాతం. విజయనగరం జిల్లాలో 8.32 లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే ఇరిగేటెడ్ ఏరియా 4.21లక్షల ఎకరాలు ఉంది. ఇది 50.6 శాతం. విశాఖపట్టణం జిల్లాలో 7.06లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 3.38లక్షల ఎకరాలు ఉంది. ఇది 37.9శాతం. తూర్పు గోదావరి జిల్లాలో 13.45లక్షల కల్టివబుల్ ఏరియా ఉంటే , ఇరిగేటెడ్ ఏరియా 9.75 లక్షల ఎకరాలు ఉంది. ఇది 72.5 శాతం.

శ్రీ బి. మోహన్ రెడ్డి (ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్) : అధ్యక్షా, ఈ వివరాల ప్రతిని కూడా సభ్యులందరికి ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, అనుబంధ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన తరువాత ఈ కాపీని కూడా సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో 13.61లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 8.77లక్షల ఎకరాలు ఉంది. ఇది 64.4 శాతం. కృష్ణా జిల్లాలో 14.86 లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 12.62లక్షల ఎకరాలు ఉంది. ఇది 84.9 శాతం. గుంటూరు జిల్లాలో 15.94లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 14.04 లక్షల ఎకరాలు ఉంది. ఇది 88.01 శాతం. ప్రకాశం జిల్లాలో 16.56లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే ఇరిగేటెడ్ ఏరియా 9.02లక్షల ఎకరాలు ఉంది. ఇది 54.5 శాతంగా నమోదు అవుతుంది. నెల్లూరు జిల్లాలో 16.72లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 9.37లక్షల ఎకరాలు ఉంది. ఇది 56 శాతంగా ఉంది. రాయలసీమ జోన్‌కు వస్తే, చిత్తూరు జిల్లాలో 18.31లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 3.69లక్షల ఎకరాలు ఉంది. ఇది 20.2 శాతం. కడప జిల్లాలో 15.57లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 6.29లక్షల ఎకరాలు. ఇది 40.4 శాతం. అనంతపురం జిల్లాలో 35.92లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 3.98లక్షల ఎకరాలు ఉంది. ఇది 11.01 శాతం. కర్నూలు జిల్లాలో 29.85లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 7.97లక్షల ఎకరాలు ఉంది. ఇది 26.7 శాతం. రాయలసీమ ప్రాంతంలో ఉన్న నాలుగు జిల్లాలకు కలిపి 22 శాతం కల్టివబుల్ ఏరియాలో నీటి వసతి కల్పించబడింది. అదే విధంగా తెలంగాణ ప్రాంతానికి వస్తే, మహబూబ్‌నగర్ జిల్లాలో 34.92లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 5.18లక్షల ఎకరాలు ఉంది. ఇది 14.8 శాతం. మెదక్ జిల్లాలో 12.68లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, , ఇరిగేటెడ్ ఏరియా 3.28లక్షల ఎకరాలు ఉంది. ఇది 25.9 శాతం. రంగారెడ్డి జిల్లాలో 14.08లక్షల

ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 1.40లక్షల ఎకరాలు ఉంది. ఇది 9.9 శాతం. నల్గొండ జిల్లాలో 27.85లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 10.09లక్షల ఎకరాలు ఉంది. ఇది 36.2 శాతం. నిజామాబాద్ జిల్లాలో 12.39లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 5.02లక్షల ఎకరాలు ఉంది. ఇది 40.2శాతం. కరీంనగర్ జిల్లాలో 19.15లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 8.45లక్షల ఎకరాలు ఉంది. ఇది 44.1 శాతం. ఆదిలాబాద్ జిల్లాలో 20.39లక్షల ఎకరాల కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 5.68లక్షల ఎకరాలు ఉంది. ఇది 27.9 శాతం. వరంగల్ జిల్లాలో 19.79లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 8.61లక్షల ఎకరాలు ఉంది. ఇది 43.5 శాతం. ఖమ్మం జిల్లాలో 13.94లక్షల ఎకరాలు కల్టివబుల్ ఏరియా ఉంటే, ఇరిగేటెడ్ ఏరియా 6.40లక్షల ఎకరాలు ఉంది. ఇది 45.9శాతంగా ఉంది. తెలంగాణ ప్రాంతంలోని 9 జిల్లాలలో ఉన్న 175.19లక్షల ఎకరాల కల్టివబుల్ ల్యాండ్‌కు గాను 54.11లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం ఉంది. ఇది 30.9 శాతంగా నమోదవుతుంది. అదే విధంగా, రాష్ట్రం మొతం మీద 390.58లక్షల ఎకరాలు సాగుకు ఉపయోగపడే ఆయకట్టు ఉంటే, దీనిలో దాదాపు 154.10లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించబడుతుంది. అంటే దాదాపు 39.5శాతం భూమికి నీటి వసతిని కల్పించిన విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఈ డేటాను ఈ రోజే సభ్యులందరికి పంపడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. రాష్ట్రం ఏర్పడకముందు, రాష్ట్రంలో ఎంత కల్టివేటెడ్ ల్యాండ్ ఉంది, తరువాత ఎంత ఉంది, ఇప్పుడు ఎంత ఉందని గౌరవసభ్యులు బసవపున్నయ్య గారు అడిగిన దానికి, ఇటువంటి ప్రశ్న వస్తుందనే ఉద్దేశ్యంతోనే సమాధానాన్ని తయారుచేసుకొని వచ్చాను. రాష్ట్రం ఏర్పడకముందు అంటే 1956కు ముందు రాష్ట్రంలో 33,49,175 ఎకరాలకు నీటి వసతి కల్పించబడితే, దానిలో ఆంధ్ర ప్రాంతంలో 27,06,371 ఎకరాలకు, రాయలసీమ ప్రాంతంలో 2,92,681 ఎకరాలకు, తెలంగాణ ప్రాంతంలో 3,50,126 ఎకరాలున్నాయి. అదే విధంగా, 1956 నుండి 2004 నాటికి ఆంధ్ర ప్రాంతంలో 22,40,841 ఎకరాలకు, రాయలసీమ ప్రాంతంలో 7,52,594 ఎకరాలకు, తెలంగాణ ప్రాంతంలో 19,87,947 ఎకరాలకు నీటి వసతి కల్పించబడింది. అంటే 1954 నుండి 2004 సంవత్సరం వరకు రాష్ట్రంలో 49.81లక్షల ఎకరాలకు నీటి వసతి కల్పించబడిన విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలి. 1956కు ముందు 37 లక్షల ఎకరాలకు నీటివసతి ఉన్న విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి. 2004 నుండి 2009 వరకు అంటే ఐదు సంవత్సరాల కాలంలో మేజర్, మీడియం క్రింద ఆంధ్ర ప్రాంతంలో 6,01,440ఎకరాలు, రాయలసీమ ప్రాంతంలో 4,00,005 ఎకరాలకు, తెలంగాణ ప్రాంతంలో 5,05,376 ఎకరాలకు అంటే మొత్తం 15 లక్షల ఎకరాలకు నీటి వసతి కల్పించబడింది. దీనిలో మైనర్, ఐడిసిని పరిగణలోకి తీసుకోలేదు. రాష్ట్రం మొత్తం మీద ఇప్పటివరకు 98,37,388 ఎకరాలకు నీటి వసతి కల్పించబడితే దీనిలో రాష్ట్రం ఏర్పాటు కాకముందు 33లక్షల ఎకరాలకు, 1956 నుండి 2004 నాటి వరకు 49.81లక్షల ఎకరాలకు, 2004 నుండి 2009 వ సంవత్సరం నాటికి ఐదు సంవత్సరాల కాలంలో 15 లక్షల ఎకరాలకు నీటి వసతి కల్పించబడిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. మొత్తం మీద లెక్కించినట్లయితే, ఆంధ్ర ప్రాంతంలో 55.48 లక్షల ఎకరాలకు, రాయలసీమ ప్రాంతంలో 14.45 లక్షల ఎకరాలకు, తెలంగాణ ప్రాంతంలో 28.43లక్షల ఎకరాలకు ప్రభుత్వాలు నీటి వసతిని కల్పించాయని తెలియచేస్తున్నాను. ఇది సభ్యులడిగిన రెండు అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు.

ఉ.10.30

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన అంకెలు చాలా కన్ఫ్యూజింగ్‌గా ఉన్నాయి. 1956లో కొత్తగా రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలో జిల్లాల వారీగా ఎంత భూమి సాగులో ఉన్నది, రాయలసీమ ప్రాంతంలో జిల్లాల వారీగా ఎంత సాగులో ఉన్నది, తెలంగాణా ప్రాంతంలో జిల్లాల వారీగా

ఎంత సాగులో ఉన్నది అనేది నా ప్రశ్న. 1956 తరువాత 2004 వరకు జిల్లాల వారీగా ఎంత ఇవ్వబడింది, 2009 వరకు ఎంత ఇవ్వబడిందనే సమాచారాన్ని మంత్రిగారు తెలియచేయవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, జిల్లాలవారీగా కావాలంటే తరువాత పంపిస్తాను. ప్రాంతాలవారీగా నమోదు చేయబడినటువంటి సమాచారం అంటే – 1956 కంటే ముందు, 1956 నుండి 2004 వరకు, 2004 నుండి 2010వరకు ఉన్న సమాచారాన్ని వెంటనే పంపిస్తాను. జిల్లాలవారీగా దీనిని విభజించి తరువాత సమాచారాన్ని అందరికీ పంపించడం జరుగుతుంది. I will make it a property of the august House.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, దీనిమీద తమరు షార్ట్ డిస్కషన్ ఏర్పాటు చేసినట్లైతే హౌజ్‌కు, తద్వారా ప్రజలకు తెలిసినట్లుంటుంది. 1956 నుండి 2010 వరకు జలవనరుల శాఖలో అంటే మేజర్ ఇరిగేషన్‌లో మంత్రులు ఆంధ్రావాళ్లు ఎంతమంది ఉన్నారు, తెలంగాణావాళ్లు ఎంతమంది ఉన్నారో కూడా తెలియచేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN : I am not allowing anybody.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. వెంటనే అందుకు సంబంధించిన సమాచారం గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది. ఇది నీటి పారుదల శాఖా మంత్రులతో నిమిత్తం లేకుండా వీటిని ప్రభుత్వ కార్యక్రమాలుగా గుర్తించవలసిందిగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) (మైక్ లేదు) అధ్యక్షా, ఇటువంటి సమాచారాన్ని ఇంటర్‌నెట్‌లో ఉంచే ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు చెప్పిన దానికి మేము అంగీకరిస్తున్నాము. ఒకటి, రెండురోజులలో ఇంటర్‌నెట్‌లో ఈ సమాచారాన్ని ఉంచే ప్రయత్నం చేస్తాము. ముందుగా సభ్యులందరికీ పంపిణీ చేసిన తరువాతనే, నెట్‌లో పెట్టడం జరుగుతుంది. అందులో ఎటువంటి సందేహం లేదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : (నిజామాబాద్) అధ్యక్షా, నిజామాబాద్‌లో రెండు లక్షల అరవై వేల ఎకరాలు చూపించారు. Gutpa and Alisagar ప్రాజెక్టులో సుమారు లక్ష ఎకరాలు చూపించారు. ఏదైనా సమాచారం క్లియర్‌గా ఉండాలి కానీ, ఇటువంటి దొంగ లెక్కలు చూపిస్తే ఎలా? దీనివల్ల చాలా సమస్యలు వస్తాయి.

శ్రీ జి. తిప్పేస్వామి: (అసెంబ్లీ) సార్, దొంగ లెక్కలు అనేది రికార్డుల నుండి తొలగించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సార్, ఒక్క నిముషం సమయం ఇవ్వండి. దొంగ లెక్కలు అన్న తరువాత సమాధానం చెప్పకపోతే ఎలా?

శ్రీ పోట్ల నాగేశ్వర రావు (ఖమ్మం) ః కొత్తగా గత అయిదు సంవత్సరాలలో 15లక్షల ఎకరాలకు అదనంగా సేద్యపు నీరు ఇచ్చారన్నారు. ఏఏ ప్రాజెక్టులకింద ఇచ్చారో వాటి వివరాలను మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః నిజామాబాద్‌లో నిజామ్‌సాగర్ కింద ఉన్న ఆయకట్టు, గుత్పా, ఆలీసాగర్ ఆయకట్టు డబల్ లెక్కలు వచ్చే అవకాశమున్నది అని ఆందోళన చెందుతూ ఇది తప్పుడు లెక్కలు అనే మాదిరిగా గౌరవ సభ్యులు నర్సారెడ్డి గారు మాట్లాడారు, తప్పుడు లెక్కలు ఇచ్చే అగత్యం ఈ ప్రభుత్వానికి లేదు. కొత్త ఆయకట్టు, స్టెబిలైజేషన్ ఆయకట్టు అని రెండూ డిఫరెంట్‌గా చూపిస్తారు కాబట్టి గౌరవ సభ్యులు ఆందోళన చెందవలసిన పనిలేదు. ఇందులో అనుమానానికి ఎంటువంటి ఆస్కారమూ లేదు. నాగేశ్వర్‌గారు అడిగినట్లు – ఏ ఏ ప్రాజెక్టు కింద ఎంత ఆయకట్టు అనేటువంటి సమాచారాన్ని తప్పకుండా అందచేయడం జరుగుతుంది.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః మంత్రిగారు ఇచ్చిన లెక్కలలో సాగు భూమి గురించి చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా నది ప్రవహిస్తోంది. ఆ ప్రాంతంలో కృష్ణా పరీవాహక ప్రాంతం ఎంత? నదీజలాల విషయమై న్యాయమైన వాటా మహబూబ్‌నగర్, రంగారెడ్డి వంటి జిల్లాలకు వచ్చిందా? రెండవది, ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే జలయజ్ఞం నిధుల కేటాయింపు జరుగుతోందా? ఈ లెక్కల ప్రకారం అనంతపురం, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలకు అత్యధికంగా నిధులు రావాలి, అవి వచ్చాయా అని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః ఇటువంటి అసమానతలను దృష్టిలో పెట్టుకొని నీటి వినియోగాన్ని ఎక్కువగా తీసుకురావడానికి, మహబూబ్‌నగర్ జిల్లాకు దాదాపు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే నాలుగు ప్రాజెక్టులను తీసుకోవడం జరిగింది. అవి దాదాపు 70, 80 శాతం పూర్తయిన విషయం, అనంతపురం జిల్లాలో హంద్రీ నీవా సుజల స్రవంతి పథకం గురించి సభ్యులకు తెలియని విషయం కాదు. గతంలో ఎన్నో సంవత్సరాలు ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, కృష్ణా ట్రిబ్యునల్ మనకు మొదటి దఫా ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పనులు పురోగతిలో ఉన్న విషయం గుర్తు చేస్తున్నాను. ఈ సంవత్సరం పూర్తి కాగలిగిన ప్రాజెక్టుల కోసం పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి ఎక్కువ ఎకరాలకు నీళ్లు వచ్చే విధంగా చేయాలని ప్రభుత్వ తలంపుతో ఉన్నది. అదే విధంగా మిగతా ప్రాజెక్టులను కూడా త్వరితగతిన పూర్తిచేయాలనే ఉద్దేశంతో జలయజ్ఞం కార్యక్రమాలు మొదలు పెట్టాము.

<u>అదనంగా మద్యం ఉత్పత్తి</u>

ప్రశ్న నెం. 82 (3747)

శ్రీమతి మసాల పద్మజ (అసెంబ్లీ), శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ), శ్రీ పొగాకు యాదగిరి (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) అదనంగా 84లక్షల లీటర్ల మద్యాన్ని ఉత్పత్తి చేయటానికి 6 కంపెనీలకు అనుమతి ఇవ్వడమయిందా;
ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

ఇ ) ఉత్పత్తి పై లీటరు ఒక్కింటికి రూ. 3/- చొప్పున సెస్సును కూడా వసూలు చేస్తున్నారా;
ఈ ) గత 5 సంవత్సరాల కాలంలో ఉత్పత్తి చేసిన మద్యం వివరాలు ఏమిటి?

ముఖ్యమంత్రి గారి తరఫున పంచాయతీరాజ్ శాఖా మాత్యులు (శ్రీ బొత్సా సత్యనారాయణ ) ః

అ) 2009-10 సంవత్సరంలో ఇప్పటివరకు 239 లక్షల ప్రూఫ్ లీటర్ల సామర్థ్యాన్ని అదనంగా ఉత్పత్తి చేయడానికి ఇప్పటి వరకు 13 ఐ ఎం ఎఫ్ ఎల్ డిస్టలరీస్‌కు అనుమతిని ఇవ్వడమైంది.
ఆ) సంబంధిత డిస్టలరీస్‌లకు లైసెన్సు క్రింద ఇచ్చిన ఉత్పత్తి సామర్థ్యాలు దాదాపు అయిపోయాయి. అందువల్ల, వాటి ఉత్పత్తుల మార్కెటు డిమండును తీర్చడానికి వీలుగా వాటికి అదనపు ఉత్పత్తి సామర్థ్యాలను మంజూరు చేయడమైంది.
ఇ) అవునండీ.
ఈ) ఉత్పత్తి వివరాలను దిగువ ఇవ్వడమయింది.

| సంవత్సరం | పరిమాణం (ప్రూఫ్ లీటర్లు లక్షలలో) |
|---|---|
| 2004-05 | 1516 |
| 2005-06 | 1767 |
| 2006-07 | 1914 |
| 2007-08 | 2159 |
| 2008-09 | 2397 |

డా. మసాల పద్మజ ః అధ్యక్షా, రాష్ట్రంలో దాదాపు 31డిస్టిలరీలు ఉంటే, 29 మాత్రమే పనిచేస్తున్నాయి. 29 డిస్టిలరీల ద్వారా దాదాపు 2,924 లక్షల లీటర్ల మద్యం ఉత్పత్తి అవుతోంది. ఇది చాలదు అన్నట్లు ఇంకా అదనంగా 112 లక్షల లీటర్ల ఉత్పత్తికి అనుమతి ఇచ్చారు. మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూస్తే, సంవత్సరం, సంవత్సరానికి మద్యం ఉత్పత్తి పెరుగుతోంది. 2004 సం.లో అధికారంలోకి వచ్చేముందు బెల్టు షాపులను అరికడతామని మాట ఇచ్చారు. కానీ, ప్రభుత్వానికి ఆదాయం తక్కువవుతున్నప్పుడు, సంక్షేమ పథకాలకు ఎక్కువ నిధులను వెచ్చించడానికి, ఈ రాష్ట్రప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ ఒక ఆదాయవనరుగా, కల్పతరువుగా మారింది.

ఉ. 10.40

2009–10 సంవత్సరానికి ఈ శాఖ నుంచి వచ్చిన ఆదాయం ఎంత? ఈ మధ్య కాలంలో మద్యం రేట్లు పెంచడం వలన కల్తీ సారా ఎక్కువయి, తూర్పుగోదావరి జిల్లాలో అనేక సంఘటనలు జరిగాయి. ఈ మధ్యనే బియ్యం నుంచి కూడా మద్యం తయారుచేయడానికి పర్మిషన్ ఇచ్చిన మాట వాస్తవమేనా? వాస్తవమయితే ఎన్ని డిస్టలరీస్‌కు పర్మిషన్ ఇచ్చారు? అన్నం తినే బియ్యం, దానినుంచి వచ్చే పొట్టునుంచి కూడా మద్యం తయారు చేయడం ఎంత దారుణం అధ్యక్షా. అదేవిధంగా గ్రామస్థాయిలో దాడులు నిర్వహించడానికి తగిన సిబ్బంది లేనటువంటి మాట వాస్తవమేనా? కానిస్టేబుళ్ళ నియామకం ఎప్పటినుంచి చేపట్టారు. అసలు రిక్రూట్‌మెంట్స్ జరుగుతున్నాయా? లేదా? ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఎప్పటిలోగా భర్తీ చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ :- అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన మొదటి ప్రశ్న 84 లక్షల లీటర్ల మద్యాన్ని ఉత్పత్తి చేయడానికి 6 కంపెనీలకు అనుమతి ఇచ్చారా, లేదా అని అడిగారు. 6 కంపెనీలకు కాదు. రాష్ట్రంలో 13 కంపెనీలకు అనుమతి ఇవ్వడం జరిగింది. తరువాత దీనికొరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ పెట్టారా? రిక్రూట్‌మెంట్ జరుగుతోందా? మొదలైన విషయాలు ప్రస్తుత ప్రశ్నలకు సంబంధించి కాకుండా, అనుబంధ ప్రశ్నలు వేయడం జరిగింది. ఉత్పత్తి, ఉత్పత్తి సామర్థ్యమునకు సంబంధించిన సమాచారం గురించి అడిగితే నేను సమాధానం చెబుతాను. లేకపోతే మీరు చెప్పినా నేను నోట్ చేసుకుని వ్రాతపూర్వకంగా గౌరవ సభ్యులకు సమాధానాలు పంపడం జరుగుతుంది. ఉత్పత్తికి సంబంధించి 2004 సం. నుంచి జరిగిన ఉత్పత్తి సామర్థ్యాన్ని గురించి అంకెలతో సహా వివరంగా సమాధానం చెప్పడం జరిగింది. రిక్రూట్‌మెంట్ గురించి అడిగారు. ఎంతమందిని రిక్రూట్ చేశారు ఎన్‌ఫోర్స్‌మెంట్‌కి సంబంధించి అని అడిగారు. మన రాష్ట్రంలో విదేశాల నుంచి వచ్చే మద్యాన్ని కానీ, కల్తీసారాను కానీ నిరోధించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఆ విషయాలన్నింటినీ పరిశీలించడానికి, రాష్ట్రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఉంది. రాష్ట్రంలో దీనికి సంబంధించి ఎటువంటి చర్యలు జరిగినా, తక్షణమే ఈ విభాగం వెంటనే స్పందిస్తూ, తగు చర్యలు తీసుకుంటుంది. వీటిపై ఎన్నో కేసులు కూడా పెట్టడం జరిగింది. కేసుల వివరాలు కూడా ఉన్నాయి. గౌరవ సభ్యులు వీటికి సంబంధించి ఇంకొక ఫార్ములాతో వచ్చి ఉంటే, వీటికి సమాధానం చెప్పడం జరుగుతుంది. ప్రస్తుతం ప్రధాన సమస్యకు వచ్చినట్లయితే, 6 కంపెనీలకు అనుమతిచ్చారని అడిగారు. రాష్ట్రంలో 13 డిస్టలరీస్‌కు అనుమతిని ఇవ్వడం జరిగింది. మరియు ఈ సంవత్సరం అదనంగా 239 లక్షల ప్రూఫ్ లీటర్ల సామర్థ్యాన్ని ఇప్పటి వరకూ ఇవ్వడం జరిగింది. వీటిల్లో ఎక్కడా తారతమ్యాలు లేకుండా ప్రభుత్వం చేస్తున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2004-09 సంవత్సరాలలో మద్యం అమ్మకాలు పెరిగాయన్న విషయాన్ని కూడా సభ్యులు చెప్పడం జరిగింది. 2004 కి ముందు అప్పటికీ - ఇప్పటికీ కల్తీ సారా కానీ, విదేశీ మద్యం ప్రక్క రాష్ట్రాల నుంచి కానీ, మొదలైనవాటినన్నింటినీ అరికట్టి తగు చర్యలు తీసుకుంటోంది. నేను అప్పటి ప్రభుత్వాన్ని విమర్శించడం కానీ, మరొక రకంగా కానీ చెప్పడం లేదు. 2004 సంవత్సరానికి ముందు ఇటువంటి కట్టుదిట్టమైన ఏర్పాట్లు లేవు. కొన్ని లీకేజీలు వచ్చాయి. అలా కాకుండా ప్రతి సంవత్సరం దీని తాలూకు గ్రోత్ రేటు 10 నుంచి 20 శాతం మేరకు పెరుగుతూనే వస్తున్నది. ఆ ప్రకారం సరఫరాలో డిమాండ్ పెరుగుతున్నదనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## <u>గోదావరి నదీ జలాలపై పర్యాటకం</u>

ప్రశ్న నెం. 83 (3717)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాజమండ్రి నుండి పాపికొండల వరకు గోదావరి నదిపై నడుపుతున్న పర్యాటక పడవలు తరచుగా ప్రమాదాలకు గురవుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

పర్యాటక శాఖ మంత్రి (డా.జె. గీతారెడ్డి) :

అ) అవునండీ.

గోదావరి నదిపై రాజమండ్రి నుండి పాపికొండల వరకు పర్యాటకుల కోసం ప్రయివేటు వ్యక్తులు నడుపుతున్న పడవులు, లాంచీలు ఈ క్రింది కారణాల వలన తరచుగా ప్రమాదాలకు గురవుతున్నాయి :-

- పరిమితికి మించి పర్యాటకులను తీసుకెళ్ళడం.
- భద్రతా ప్రమాణాలను పాటించకుండా పడవలను, లాంచీలను నడపడం.
- నదీ ప్రయాణాలకు తగిన సాంకేతిక ప్రమాణాలు లేని పడవలు, లాంచీలను నడపడం.

ఆ) గోదావరి నదిపై పడవలు, లాంచీల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి "రెగ్యులేటరీ అథారిటీని" ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. "రెగ్యులేటరీ అథారిటీ" ఈ క్రింది అంశాలను పర్యవేక్షిస్తుంది :-

- పడవలు, లాంచీల భద్రతా ప్రమాణాలను, అవి నదిలో ప్రయాణించే యోగ్యతను పరిశీలించిన మీదట పడవలు, లాంచీలకు లైసెన్సులను జారీ చేయడం, లైసెన్సులను నవీకరించడం చేస్తుంది.
- పడవలు, లాంచీల సామర్థ్యాన్ని తనిఖీ చేయడం.
- రోజువారీ ప్రాతిపదికన నిర్ణీత సమయాలలో పడవలను, లాంచీలను నడపడం.
- వరదల సమయంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు.
- సాగునీరు, పోలీసు, రెవిన్యూ, అటవీ, పర్యాటక వంటి సంబంధిత శాఖలతో ఈ "రెగ్యులేటరీ అథారిటీ" ని ఏర్పాటు చేయడమవుతుంది. ఈ ప్రతిపాదన ఆయా శాఖల పరిశీలనలో ఉంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ :- అధ్యక్షా, గోదావరి నది మీద పాపికొండల వరకు జరుగుతున్న అగ్రహారాలకు సంబంధించి తరచుగా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. Frequency of accidence ను దృష్టిలో పెట్టుకుని, ఎప్పటిలోగా రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటు చేస్తారు? దీనిని యుద్ధ ప్రాతిపదిక మీద ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇక రెండవది, మీరు ప్రతిపాదిస్తున్న అథారిటీలో, మీరు ఉదహరించిన ప్రభుత్వ శాఖలతోపాటు, తూర్పు, పశ్చిమ, ఖమ్మం జిల్లాలలో ఉన్నటువంటి గోదావరి నదీ ప్రవాహక ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు సైతం దానిలో సభ్యులుగా చేయాలని, అదేవిధంగా పర్యావరణం గురించి మాట్లాడే ఉద్యమకారులను, ఇందులో సభ్యులుగా చేసినట్లయితే, దీనిని ఎఫెక్టివ్‌గా నడపడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఇక మూడవది – గోదావరి నది మీద హేవలాక్ బ్రిడ్జిని పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌తో ఏర్పాటు చేసి, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే విషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి :- అధ్యక్షా, యుద్ధప్రాతిపదిక మీదనే ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. అందుకనే ఈ రెగ్యులేటరీ అథారిటీ ఫాం అవ్వాలనే చిత్తశుద్ధితో ఈ శాఖలన్నింటికీ పంపడం జరిగింది. ఈ రెగ్యులేటరీ అథారిటీలో ఉండే రిప్రెజెంటేటివ్‌ల గురించి కూడా చెపుతున్నాను. రెవెన్యూ డిపార్ట్‌మెంట్లో సబ్ కలెక్టర్–రాజమండ్రి, సబ్ కలెక్టర్ భద్రాచలం, ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధవళేశ్వరం బ్యారేజ్,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖమ్మం, ఫారెస్ట్ డిపార్టుమెంట్‌లో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వైల్డ్ లైఫ్ – రాజమండ్రి ; అలాగే డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ – భద్రాచలం. పోలీస్ డిపార్టుమెంట్‌లో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ – తూర్పుగోదావరి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ – పశ్చిమ గోదావరి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ – ఖమ్మం. అలాగే టూరిజం డిపార్టుమెంట్‌లో ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రిప్రెజెంటేటివ్ ఉంటాడు. అదేవిధంగా, ట్రావెల్ ఏజెన్సీస్ నుంచి రిప్రెజెంటేటివ్స్ ఉంటారు. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచన కూడా మంచిదే. ప్రజా ప్రతినిథులను కూడా తప్పకుండా ఇందులో ఇన్‌వాల్వ్ చేస్తాము. అలాగే ఎన్ని నెలలో కంప్లీట్ చేస్తారన్న ప్రశ్నకు సంబంధించి ఆయా శాఖలకు సంబంధించిన వారి ఒపీనియన్స్ గురించి వెయిట్ చేస్తున్నాము. దీనిని తప్పకుండా మూడు నెలలలోపు కంప్లీట్ చేసే అవకాశం ఉందని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎన్‌జివోలను కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చేయమన్నారు. తప్పకుండా చేస్తాము. ఈ ప్రశ్నకు సమాధానంగా ఆఖరున నేనే చెబుదామనుకున్నాను. ఈ రెప్రెజెంటేటివ్‌లందరినీ పిలిచి, మాట్లాడి వారు ఇచ్చే సూచనలను కూడా ఇందులో పొందుపరచడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హేవలాక్ బ్రిడ్జిని గురించి నేను ఇక్కడ కాదు, అసెంబ్లీలో కూడా జవాబు చెప్పడం జరిగింది. ఎం.పి. ఉండవల్లి అరుణ్ కుమార్, ఎం.ఎల్.ఎ. రౌతు సూర్య ప్రకాష్ గారు, బహుశా మీరు కూడా ఉన్నారేమో, ఒక నెల క్రితం నా ఛాంబర్‌లో రైల్వే, టూరిజం, ఇరిగేషన్ మొదలైన అధికారులందరితో పెద్ద ఎత్తున డీటైల్డ్ మీటింగ్ పెట్టడం జరిగింది. రైల్వేలతో ఫాలోఅప్ చెయ్యాలి కావున మీ ప్రాంత ఎం.పి ఉండవల్లి అరుణ్ కుమార్‌తో మీరు కూడా చెప్పి, అక్కడ నుంచి పర్స్యూ చేసి, పర్మిషన్లు తెప్పిస్తే, టూరిజం డిపార్టుమెంట్ కూడా వీటిని చేయడానికి రెడీగా ఉంది.

ఉ. 10.50

శ్రీ బి. లక్ష్మీ నారాయణ (అసెంబ్లీ) : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో భద్రాచలం పుణ్యక్షేత్రం గురించి మీకు తెలుసు.. అక్కడనుండి పాపికొండలు పోవడానికి వారంలో మూడు రోజులు ప్రయాణీకుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ప్రయాణీకులు అక్కడ విశ్రాంతి తీసుకోడానికి ఒక అతిథిగృహం ఉంది కానీ అది సరిపోవడంలేదు. అక్కడ ఉన్న 3, 4 ఎకరాల స్థలాన్ని పర్యాటక శాఖ ఆర్ అండ్ బి వారికి ఇచ్చారు. అది పుణ్యక్షేత్రం, పర్యాటక స్థలంగా ఉంది కాబట్టి అందులో ఇంకొక వసతిగృహం ఏర్పాటుచేస్తే బాగుంటుందని కోరుతున్నాను. భద్రాచలం నుండి కూనవరం వరకు పోవడానికి 40 కిలోమీటర్లు సింగిల్‌రోడ్ ఉంది. అక్కడ భద్రతా ప్రమాణామాల మీద అవగాహన లేదు. పట్టించుకోవడంలేదు. ఆర్మీ మినిస్టరుగారికి ఈ మినిస్టరుగారు చెప్పి, ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని పర్యాటక శాఖకు సంబంధించిన లాంచీలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, భద్రాచలం నుండి రాజమండ్రి మధ్యలో పోలవరం ప్రాజెక్టు ఉంది. సబ్‌మెర్జ్‌లో మాగ్రామం కూనవరం మునిగిపోతుందని నేను గతంలో కూడా చెప్పాను . పాపిహిల్స్ చూడడానికి పేరంటాలపల్లి లో 19వ శతాబ్దంలో బ్రిటన్ నుండి ఫ్రెంచ్ సాధువు ఒకాయన వచ్చి అన్ని వసతులతో ఒక ఆశ్రమం నిర్మించారు. అక్కడ సీజన్‌తో సంబంధం లేకుండా అన్నిరకాల పండ్లు దొరుకుతాయి . ఇకముందు మనం పేరంటాల పల్లిని చూడం. ఆశ్రమం కూడా సబ్‌మెర్జ్ అవుతుంది . అందువలన అంతా ఇంటరెస్ట్‌గా చూడడానికి వస్తుంటే రాజమండ్రి నుండి కూనవరం వరకు లాంచ్‌లు ఏర్పాటుచేస్తున్నారు . గత సంవత్సరం ఓవర్ లోడ్‌తో యాక్సిడెంట్ జరిగింది. అటువంటి వాటిని నివారించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? డబ్బులు తక్కువ తీసుకుని, ఎక్కువమందిని ఎక్కించుకోవడం వలన యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి, ఇటీవల అంతర్వేదిలో కూడా జరిగింది. 11, 12 మంది

చనిపోయారు. పర్యాటక ప్రాంతాల్ని అభివద్ధి చేయాలని అనుకుంటే ఎక్కువ లాంచీలు పర్మిట్ చేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? దుర్గేష్‌ప్రసాద్‌గారు చెప్పినట్లుగా, ఆ ప్రాంతం నుండి మన హౌస్‌లో ఉన్న వారు, సలహాలు ఇవ్వగలిగే శక్తి వున్న మిత్రులతో ఒక కమిటీ వేస్తే ఉపయోగం వుంటుంది. అక్కడ మునిగిపోతుంది కాబట్టి గెస్ట్‌హౌస్ కట్టినా వేస్ట్ అవుతుంది. కడితే భద్రాచలంలో కట్టాలి, లేకపోతే ఎత్తు ప్రదేశాలలో కట్టాలి . సరైన సలహాలకు కమిటీ ఫాం చేయాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ బి . మోహన్ రెడ్డి : అధ్యక్షా, గోదావరిలో పాపికొండల వైపు వెళ్లే బోట్స్ తరచుగా ప్రమాదాలకు గురి అవుతున్నాయి. కూనవరం చూస్తే చిన్నతరహా జమ్ము కాశ్మీరు గుర్తుకు వస్తుంది. ఆ పరిసరాలు, ప్రాంతాలు అలాగే ఉంటాయి. ప్రస్తుతం అక్కడకు బోటు పర్యటన కొనసాగుతున్నదా? మానివేశారా అనేది చెప్పాలి. ఆ కమిటీలో శాసనమండలి సభ్యులను వేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కోరేది పేరంటాల పల్లి పోలవరం దెబ్బతో మునిగిపోతుందని అంటున్నారు. అందువలన పర్యాటక శాఖ ద్వారా మమ్ములను పిలుచుకుపోయి చూపిస్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి (మాహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని చాలా రిలెవెంట్ ప్రశ్న అడిగారు. దుర్గేష్‌ప్రసాద్ గారు చెప్పినట్లుగా, గతంలో చాలా యాక్సిడెంట్స్ జరిగాయి. డెత్ టోల్ పెరిగింది. ఎక్స్‌ట్రీమిస్ట్ సమస్య కూడ కొంత పక్కన ఉన్న ఛత్తీస్‌ఘడ్ వలన ఉంది. అందువలన పోలీసుశాఖను కూడా ఎలర్ట్‌చేసి, అన్ని సెక్యూరిటీ మెజర్స్‌తో పాటు నాగేశ్వరరావుగారు తరచుగా అంటుంటారు కొత్త లాంచీలు అక్కడవేస్తే, ఇంత చర్చకు అవకాశం లేకుండా హౌస్ సమయం కూడా సేవ్ చేసినట్లు అవుతుంది, టూరిజం ఛైర్మన్‌గా చేసిన అనుభవం ఉంది కాబట్టి గౌరవ మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాను .

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, గతంలో ఇక్కడ బోటు యాక్సిడెంట్స్ జరిగింది. చాలామంది మునిగి చనిపోయారు. వారిని బయటకు తీయడానికి అక్కడ గజ-ఈతగాళ్లు లేరు. రాజమండ్రి నుండి అక్కడకు గజ-ఈతగాళ్లను తీసుకుని వచ్చి నాలుగు రోజులు గాలింపులు జరిపితేగానీ డెడ్‌బాడీస్ బాయటకు తీయలేకపోయాము. అక్కడకు చూడడానికి చాలా ఎక్కువమంది వెళుతున్నారు కాబట్టి, అత్యవసర సహాయం నిమిత్తం అక్కడ ఒకరిద్దరు గజ-ఈతగాళ్లను పెట్టాలని కోరుతున్నాను. ఏదన్నా ప్రమాదం వస్తే, మునిగిపోయిన వారిని బయటకు తీయడానికి ఎవరూ ఉండడంలేదు. అది కూడా ఏర్పాటుచేయాలి. నీళ్లు బాగా లోతుగా ఉన్న ప్రదేశాలలో ఇవి జరిగి మునిగిపోతున్నారు . ఇది కాకుండా ఆపద సమయంలో పర్యాటకులకు తగు సూచనలు ఇచ్చేవిధంగా శిక్షణ పొందినవారిని అక్కడ నియమించాలని కోరుతున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, గోదావరి నదిలో ఇటువంటి పడవ ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. వెస్ట్ గోదావరిలోని బియ్యందిబ్బ దగ్గర ఓవర్‌లోడ్ వలన యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయారు. లక్ష్మీశ్వరం నుండి సఖినేటి పల్లి వరకు నడిచే పడవలు ముఖ్యంగా బలం లేని పడవలు, ఓవర్‌లోడ్, నాటు పడవల వలన పదేపదే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలకు వెస్ట్, ఈస్ట్ గోదావరి జిల్లాల నుండి చాలామంది వెళుతుంటారు. పోలీసు నిఘా సరిగా లేకపోవడం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి . అందువలన బియ్యందిబ్బ దగ్గర ఓవర్‌లోడ్ కాకుండా, మరి క్వాలిటీ

ఉన్న పడవలు పెట్టడంతో పాటు, ప్రైవేటు, ప్రభుత్వ యాజమాన్యంతో లక్ష్మేశ్వరం దగ్గర కూడా పోలీసు నిఘా ఏర్పాటుచేయాలి . అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఉత్సవాలు జరిగేప్పుడు వేలాదిమంది లక్షల మంది అక్కడకు వెళతారు కాబట్టి అక్కడ ఈ ప్రాజెక్టు చాలా అవసరం ఉంది .

డా. జె. గీతా రెడ్డి : అధ్యక్షా, ఇంతమంది ఈ విషయంలో ఇంత ఇంటరెస్ట్ చూపిస్తున్నందుకు అభినందిస్తున్నాను. చాలా ముఖ్యమైన అంశం. యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయి. నా వద్ద ఉన్న స్టాటిస్టిక్స్ చూస్తే 2006 లో ప్రైవేటు బోటు క్రింది ఒక పాప పడి చనిపోవడం జరిగింది. 2007 ఫిబ్రవరిలో ప్రైవేటు బోటువల్ల యాక్సిడెంట్ అయింది. ఇంకొక రెండు బోట్లకు ఆ విధంగానే అక్టోబరు 2007 లో జరిగింది. సెప్టెంబరు, 2009 శివసాగర్ అనే ప్రైవేటు బోటు మునిగిపోతే , అందులో 11 మంది టూరిస్ట్‌లు మునిగిపోయారు. అపుడు టూరిజం డిపార్ట్‌మెంట్ వెళ్లి సేవ్ చేయగా 7 మందిని సురక్షితంగా బయటకు చేర్చారు. జనవరి, 2010 లో ఒక బోటుప్రమాదం జరిగి, అంతర్వేదిలో 11 మంది చనిపోయారు. వీటన్నింటికీ స్పందించి ఒక రెగ్యులేటరీ అథారిటీని పెట్టాలని ఇక్కడకు రాకముందే ఈ ప్రక్రియ ప్రారంభించాము. ఈ విషయాలన్నీ మాదృష్టిలో ఉన్నాయి.

ఉ. 11.00

అధ్యక్షా, దాదాపు ఏడు మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. లక్ష్మీ నారాయణ గారు చెప్పారు. కాని, we are already running. పేరంటాల పల్లి వారికి ఆల్‌రడీ బోట్లు ఎగ్జిస్టింగ్ వున్నాయి. కూనవరములో కొత్త జట్టీలు కూడా under construction లో వున్నాయి. ఈ విధంగా ప్రతి ఒక్కరూ కూడా చాలా సూచనలు చేశారు. సబ్‌మెర్షన్‌కు ముందు మీ అందరూ ఒక టూర్ అక్కడికి తీసుకొని వెళ్లమని అంటున్నారు. మీరందరూ ఓ.కె. అంటే తీసుకొని వెళతాము. అలాగే, మోహన్ రెడ్డి గారు అడిగినదానికి, పాపి కొండలు ట్రిప్ కంటిన్యూ అవుతోందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నా ను. సుబ్బా రెడ్డి గారు అందరిని టూర్‌కు తీసుకొని వెళ్లాలని చెప్పడం జరిగింది. అందరిని టూర్‌కు తీసుకొని వెళ్లతామని చెప్పడం జరగుతుంది. సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌కు దగ్గరగా వుంది, ఎక్స్‌ట్రీమిస్ట్స్ బాధ అక్కడ వుంటుందని చెప్పడం జరిగింది. అక్కడ పోలీసు ప్రొటెక్షన్ పెట్టమని అంటున్నారు. ఈ విషయాన్ని నేను హోం శాఖ మంత్రి గారికి కూడా తెలియజేస్తాను. రాజ కుమారి గారు మాట్లాడుతూ గజ ఈతగాళ్లు వైజాగ్ నుంచి వస్తున్నారు, ఎక్కువ మందిని పెట్టమని అంటున్నారు. ఆల్‌రడీ వున్నారు మాకు. అక్కడ వున్నటువంటి స్విమ్మర్స్ మరియు డైవర్స్ ప్రతి ట్రిప్పు వెనుక వాళ్లు వుంటారు. అది వుంది. అదేవిధంగా గంగా భవానీ గారు కూడా అదే యాక్సిడెంట్ గురించి, ఓవర్ లోడ్, లైసెన్స్ గురించి చెప్పారు. మేము ఏమి చేయాలో ఇందాక నేను చెప్పడం జరిగింది. రెగ్యులేటింగ్ అథారిటీని పెట్టిన తర్వాత లైసెన్స్ అవి అన్నీ కాస్త స్ట్రిక్ట్ అయిపోతాయి. బ్రిడ్జ్ గురించి మాట్లాడారు. సార్, బ్రిడ్జ్ దీనికి సంబంధం లేని విషయం. దానికి ఇంకా ఏమైనా వుంటే తప్పకుండా we will do Sir. ప్రైవేట్‌గా కాకుండా, మేము పర్యాటక శాఖ నుండి ఆరు బోట్లను నడపుతున్నాము. ఒక స్పీడ్ బోట్ వుంది. ఒక డీలక్స్ బోట్ వుంది. ఒక హౌస్ బోట్ వుంది. ఒక fifty seater mechanized boat Chitrangi, Sir Arthur Cotton House boat, Patti Seema వున్నది. కొత్తగా ఒకటి luxury vessel 150 మంది కోసమని మేము మొదలు పెట్టడం జరిగింది. ఇది పట్టీసీమ నుంచి పాపి కొండలు వయా దేవిపట్నం, ఈస్ట్ గోదావరి నుంచి పోతుంది. ఇవి అన్ని మేము చేస్తున్నాము. మంచి సజెషన్స్ వచ్చాయి. ఈ సజెషన్స్ కావాలని మోహన్ రెడ్డి గారో ఎవరో అన్నారు. ఎంఎల్‌సీ లను కూడా పెట్టమని అన్నారు. నేను వాడిన పదం ఏమిటంటే ప్రజా ప్రతినిథులు అని అన్నాను. నేను ఎంఎల్‌ఏ లు, ఎంఎల్‌సీ లని చెప్పలేదు. ప్రజాప్రతినిధులు అంటే దానిలోకి మీరు కూడా వస్తారు. ఎందుకంటే మీ

సజెషన్స్‌ను కూడా మేము తీసుకుంటాము. కాబట్టి, ఈ ఒక్క ప్రశ్నకు ఇంటరెస్ట్ చూపినందుకు మీ సజెషన్స్‌తో మేము ఇంకా ముందుకు వెళ్లి పటిష్టంగా ఈ రెగ్యులేటింగ్ అథారిటీని చేయగలుగుతామని మీకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Question No.84 is postponed at the request of the Member. Now, Question No.85, Minister for Panchyat Raj.

## బివరేజస్ కార్పోరేషన్ లాభాలు

ప్రశ్న నెం.85 (3830)

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో బివరేజీ కార్పోరేషన్ ఆదాయం ఎంత;
ఆ) సదరు కార్పోరేషనుకు స్వంతంగా వున్న లిక్కర్ గోడౌన్ల వివరాలు ఏమిటి;
ఇ) రాష్ట్రమంతటా స్వంతంగా లిక్కర్ గోడౌన్లను కలిగి వుండటానికి ప్రభుత్వ సమక్షంలో ఏదైనా ప్రతిపాదన వుందా?

ముఖ్యమంత్రి గారి తరపున పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) :

అ) గత ఐదు సంవత్సరాలుగా అంటే 2004-2005 నుండి 2008-09 లలో ఆంధ్రప్రదేశ్ బేవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆదాయం రూ. 5,11,412 /- లు.
ఆ) రాష్ట్రానికి చెందిన వివిధ జిల్లాలలో సంస్థ 20 గోడౌన్లను స్వంతంగా కలిగి వుంది. అవి ఏవంటే ఆదిలాబాదు, నిజామాబాదు, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, కర్నూలు, చిత్తూరు, అనంతపూర్, కడప, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, పశ్చిమ గోదావరి, (చాగల్లు), తూర్పు గోదావరి (సామర్లకోట), విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం.
ఇ) క్రొత్త గోడౌన్లను నిర్మాణానికి సత్వర ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన రిప్లై ఇచ్చేందుకు పంచాయితీ రాజ్ శాఖామాత్యులు తీసుకున్నందుకు చాలా ధన్యవాదాలు. ఇప్పుడు బాగా ఆదాయం వున్నటువంటి కార్పొరేషన్‌లల్లో బేవరేజీ కార్పోరేషన్ ఒకటి. బహుశా ఇది మన రాష్ట్రంలో వున్నటువంటి నవరత్నాలలో మొదటి రత్నం అని నేను అనుకుంటాను. కాని, మొత్తం 36 గోడౌన్స్ బేవరేజీ కార్పొరేషన్‌లలో వుంటే, అందులో 20 కార్పొరేషన్స్ సొంతానివి వున్నాయి అదే విధంగా మిగిలిన 16 గోడౌన్స్ ప్రైవేట్ వాళ్లు నడపుతున్నారు. ఆదాయం బాగా కార్పొరేషన్‌కు వస్తున్నప్పుడు, గోడౌన్స్‌ను సొంతంగా నిర్మించుకుంటే చాలా బాగుంటుంది. ఆ గోడౌన్స్ కిరాయికి ఇచ్చిన వాళ్లు కూడా బాధపడకుండ వుండడానికి వీలుంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటాను.

రెండవది మద్యం అమ్మకాల వల్ల ఆదాయాలు బాగా పెరుగుతున్నాయి. కానీ, కార్టన్స్ అంటే అట్టపెట్టెలు, గ్లాసులు త్రాగిన తర్వాత పారవేసే వ్యర్థపదార్థాలనన్నింటిని గ్రామ పంచాయితీ వాళ్లు ఎత్తి వేయవల్సి వస్తుంది. పంచాయితీ శాఖకు ఒక రూపాయి కూడా ఆదాయం లేకుండాపోతున్నది. కాబట్టి, లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్ అనేది ఒకటి క్రియేట్ చేసి ఒక్కొక్క కార్టన్‌కు 50 రూపాయలు అదనంగా లోకల్ ఏరియాకు ఇస్తే, 50 శాతం గ్రామ పంచాయితీకి, 30 శాతం మండలానికి, 20 శాతం జిల్లా పరిషత్తుకు ఇచ్చినట్లైతే, మద్యం త్రాగిన తరువాత అక్కడ పారవేసిన వాటిని ఎత్తి వేసుకోవడానికైనా వీలు వుంటుంది.

(సభలో నవ్వులు)

మూడవ విషయమేమిటంటే, ఒక్కొక్క సీసాకు ఒక రూపాయ అదనంగా, ఎట్లా త్రాగుబోతు వాళ్లు ఆపమంటే ఆపరు, కాబట్టి 50 రూపాయలు వరకు పెంచి లోకల్ ఏరియాను డెవలప్ చేయమని చెప్పి మీ ద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. తరువాత, మన న్యూ ఎంఎల్ఏ హాస్టల్ లాన్‌లో తెల్లవారుజామున 4 గంటలకు కల్లా వాకింగ్‌కు పోతే అక్కడ ఆ పరిసరాలు ఓపెన్ బార్‌లా కనబడుతున్నాయి అధ్యక్షా. కాబట్టి, ఆ సీసాలు ఈ సీసాలు అన్ని కూడా దాంట్లోనే వున్నాయి. కాబట్టి లోకల్ ఏరియా డెవలప్‌మెంట్‌కు కొంచెం ఫండ్‌ను క్రియేట్ చేయవల్సిందిగా నేను మీ ద్వారా కోరుకుంటూ సొంత భవనాలకు బేవరేజీ కార్పొరేషన్ ఇచ్చినటు వంటి స్టేట్‌మెంట్‌లో మంచి ఆదాయాలు, పట్టికలు ఇచ్చారు. As per the statement pertaining to 2008-09 Andhra Pradesh stood 36th position in I.M.L manufacturing. చదవకూడదని అంటారు. కానీ, ఇంత ఆదాయం పెట్టుకొని వాళ్లు సొంత గోడౌన్స్ నిర్మించుకోవడానికి ఎందుకు వెనకాడుతున్నారు. కావల్సిన స్థలం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఎందుకంటే కార్పొరేషన్‌కూ ఆదాయ వనరులు బాగా వున్నాయి. ప్రైవేట్ వాళ్లు మీద ఆధారపడవల్సినటువంటి అవసరం లేదు. సొంత గోడౌన్స్‌ను నిర్మించుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ ప్రశ్నతో పాటు ఇంకా రెండు, మూడు సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. వారు చెప్పినట్లు 36 డిపోలు వుంటే, 20 డిపోలు ప్రభుత్వానివి, 16 డిపోలు ప్రైవేటు వ్యక్తులవి అన్న మాట వాస్తవం. అయితే వారు ఏమనంటున్నారంటే దానిని కార్పోరేషన్‌కు వచ్చే ప్రాపర్టీగా వుంటుంది కదా! లాభాలు ఎక్కువగా వస్తున్నాయి. ప్రైవేట్ గోడౌన్స్ కంటే ఖర్చు అంత పెట్టుకుంటే బాగుంటుందని వారు అన్నారు. ఆ ప్రతిపాదన కూడా ఇంతకు ముందు ప్రభుత్వంలో వచ్చింది. స్థలాలు కావాలని లోకల్ ఆథారిటీ వాళ్లు వచ్చి అడగడం జరిగింది. కృష్ణా జిల్లాల్లో గాని, విశాఖపట్నం గాని, రాజేందర్ నగర్‌లో గాని అడగడం జరిగింది. ఆ ప్రతిపాదన కూడా వున్నది. అయితే కంపారిజన్ చేసుకుంటున్నప్పుడు ప్రభుత్వం కూడా గట్టిగా దానిని వినియోగించమని పెట్టి ఇవి అన్ని ఖర్చు చేస్తే ప్రైవేటు దానితో వస్తున్న దానితో కంపారిజన్ చేసుకుంటే ప్రైవేటుగా తీసుకోవడమే ప్రాఫిటబుల్‌గా వుంటుందని ఆ స్టేట్‌మెంట్‌లో వుందనేది ఒక విధానం. ఇంకా టైమ్ టు టైమ్ ఎండకాలము వచ్చిందంటే బీర్ కంజూమ్ ఎక్కువ అవుతుంది. దాని వినియోగం ఎక్కువ కాబట్టి ఆ సమయంలో కూడా ప్రైవేటు గోడౌన్స్ తీసుకోవల్సిన అవసరం వస్తుంది. పర్మనెంటుగా సంవత్సరం పొడువునా ప్రయివేటు గోడౌన్స్‌ను ఉపయోగించడమనేది జరగదు. సంవత్సారానికి ఒకసారి మూడు నెలలకు మాత్రమే ఆ గోడౌన్‌ను ఉపయోగించుకోవలసి వస్తుంది. మిగతా 9 నెలలు ఖాళీగా పెట్టుకోవల్సిన అవసరం కూడా వస్తుంది. వీటి అన్నింటిని కూడా బేరీజు వేసుకున్నాం. అలాగే గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని

పరిగణనలోకి తీసుకొని, ఈ ప్రభుత్వ ఆలోచనతో దానిని క్రోడీకరించి ఏ లైనంత వరకు ఆ సలహాను పాటించడానికి ప్రయత్నం చేస్తాము.

రెండవది, డెవలప్‌మెంట్ ఫండ్ గురించి కూడా చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వానికి ఏదైతే వస్తున్న ఆదాయములో సి.ఎం.ఆర్.ఎఫ్., కోసం ప్రతి సంవత్సరం కూడా దీంట్లో నుండి కొంత మొత్తాన్ని దాని కోసం తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని కూడా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2009 – 10 సంవత్సరములోనే 400 కోట్ల రూపాయలు దీంట్లో నుంచి సి.ఎం.ఆర్.ఎఫ్., కు మళ్లించడం జరిగిందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

లోకల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు 50 రూపాయలో ఎంతో కొంత పెడితే బాగుంటుందని అన్నారు. ఆ సలహాను కూడా తీసుకోని పరిశీలిస్తామనే విషయాన్ని కూడా చెబుతున్నాను. గౌరవ సభ్యులు ఎంఎల్‌ఏ క్వార్టర్స్ గురించి కూడా చెప్పారు. ఈ సమావేశమైన తర్వాత అధికారులను ఆదేశిస్తాము. ఎటువంటి పరిస్థితులలో ఎంఎల్‌ఏ క్వార్టర్స్ లోపల ఆలాంటి కార్యక్రమాలు జరగడానికి ప్రభుత్వ నిబంధనలు వర్తించబడవు. కాబట్టి నిబంధనలకు అనుగుణంగా కాకుండా వ్యతిరేకంగా అక్కడ ఏ కార్యకలాపాలు జరిగిన సరే, అందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని గౌరవ సభ్యుల నివాసానికి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఇంకా ఏదైనా వివరణ కావాలని గౌరవ సభ్యులు అనుకుంటే, లిఖితపూర్వకంగా ఇచ్చినట్లైతే వారికి వున్న అనుమానాలు కూడా నివృత్తి చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాచూరి రామి రెడ్డి: అధ్యక్షా, హాస్టల్ రూములలో విపరీతముగా త్రాగుతున్నారు. వాటి మీద చర్య తీసుకుంటారా?

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు హాస్టల్ రూముల్లో తాగుతున్నారని అంటున్నారు. గౌరవ సభ్యుల హాస్టల్ రూములు అన్ని కూడా తమరివే. మీరు వాటిని నియంత్రణ చేయాలి. ఎందుకంటే వాటికి చాలా నిబంధనలు వున్నాయి. తమరికి తెలియనిది కాదు. గౌరవ సభ్యులకు ప్రివిలేజెస్ వున్నాయి.

MR. CHAIRMAN: I am not allowing anybody. Mr.Laxman Rao you can discuss in the supplementary. Now, Question No.86, Minister for Secondary Education.

ఉ.11.10

<u>వై.ఎస్.ఆర్. మాధ్యమిక సర్వశిక్షా అభియాన్</u>

ప్రశ్న నెం.86 (3580)

సర్వశ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు (గుంటూరు), డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు), పాటూరి సుధాకర్ రెడ్డి ;

గౌంవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఉన్నత పాఠశాలల్లో వై.ఎస్.ఆర్. మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా :

ఆ) అయితే, ఆ వివరాలేమిటి : ఎప్పటిలోగా దానిని అమలు పరచడమవుతుంది ?

సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు) :

అ) అవునండి.

ఆ) I) ఈ పథకం లక్షాలు, ఉద్దేశ్యాల వివరాలు ఈ విధంగా వున్నాయి.

★ ప్రభుత్వ/స్థానిక సంస్థల విషయంలో ఆర్థిక మద్దతు ద్వారా, ఇతర పాఠశాలల్లో సముచితమైన రెగ్యులేటరీ యంత్రాంగం ద్వారా, నిర్ణీత ప్రమాణాల ప్రకారం భౌతిక సదుపాయలు, సరఫరాలు, సిబ్బందిని అన్ని సెకండరీ పాఠశాలలు కలిగివుండేటట్లు చూడడం.

★ ఓపెన్ స్కూల్‌తో సహా స్థానిక పరిస్థితుల ఆధారంగా సమీప ప్రదేశం (అంటే, సెకండరీ పాఠశాలలు 5 కి.మీ. లోపల, ఉన్నత సెకండరీ పాఠశాలలు 7-10 కి.మీ లోపల)/ సమర్థమైన, సురక్షిత రవాణా ఏర్పాట్లు / నైవాసిక సదుపాయాల ద్వారా ప్రమాణాల ప్రకారం యువజనులందరికీ సెకండరీ విద్యను అందించడాన్ని మెరుగుపరచడం. అయితే, కొండ ప్రాంతాలు, ఇబ్బందికరమైన ప్రాంతాలలో ఈ ప్రమాణాలను సవరించవచ్చు. అట్టి ప్రాంతాలలో ప్రాధాన్యంగా నైవాసిక పాఠ శాలలను ఏర్పాటు చేయవచ్చు.

★ బాలురు, బాలికల వివక్ష, సామాజిక ఆర్థిక స్థితి వైకల్యం మరియు ఇతర అవరోధాల వల్ల ఏ విద్యార్థీ సంతృప్తికరమైన సెకండరీ విద్యను కోల్పోకుండా చూడడం.

★ సెకండరీ విద్య నాణ్యతను మెరుగుపరచడం, తత్ఫలితంగా వివేకం, సామాజిక సాంస్కృతిక అభ్యాసం పెంపొందుతుంది.

★ ఉత్తమ విద్యను పొందేందుకు విద్యార్థులందరు సెకండరీ విద్యను అభ్యసించేటట్లు చూడడం.

ii) కేంద్ర ప్రభుత్వ, మానవ వనరుల మంత్రిత్వ శాఖ నుండి ప్రణాళిక ఆమోదం అందిన వెంటనే దీనిని అమలు చేయడమవుతుంది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, మీ ద్వారా రెండు విషయాలను అడగదలచుకొన్నాను. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమానికి మన రాష్ట్రంలో డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి పేరు పెట్టారు. ఈ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమాన్ని 2007వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించి, ప్రారంభించింది. కానీ నేటి వరకు మన రాష్ట్రంలో ప్రారంభం కాలేదన్న విషయాన్ని మంత్రి గారు చెపుతున్నారు. ఈ పథకానికి సంబంధించిన నిధుల్లో 75 శాతం కేంద్ర ప్రభుత్వం, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సిన 25 శాతం నిధులను మంజూరు చేయకపోవడం వల్ల ఈ పథకం ఆలస్యం జరిగిందని అనుకొంటున్నాము. ఈ పథకం తొమ్మిది, పది తరగతి విద్యార్థులకు మాత్రమే పరిమితమా? లేక హై స్కూల్లో ఉన్న ఆరు నుండి పదవ తరగతి విద్యార్థుల మొత్తానికి ఇది వర్తిస్తుందా?

డా. రాయపాటి శ్రీనివాస్ :అధ్యక్షా, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమం ప్రారంభమైన తరువాత, సర్వశిక్షా అభియాన్ ప్రోగ్రామ్ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించి ఉంది. అది కూడా కొనసాగుతుందా? రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమం ఇప్పటికే ప్రారంభించాల్సింది, ఎందుకు ఇంకా ప్రారంభించలేదు? కారణం ఏమిటి? నెక్స్ట్ అకడమిక్ ఇయర్‌కైనా ఈ కార్యక్రమం ప్రారంభ మౌతుందా? హై స్కూల్‌కి సంబంధించిన టోటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టీచర్స్‌కి సంబంధించిన రిక్రూట్‌మెంట్ ఈ కార్యక్రమం ద్వారా అమలు కాబడుతుంది. రాష్ట్రానికి సంబంధించినంత వరకు, ఈ కార్యక్రమానికి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి పేరు పెట్టారు. కాబట్టి, వచ్చే విద్యా సంవత్సరానికైనా దీన్ని ప్రారంభించేట్లు తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమం సెకండరీ పాఠశాలల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గారు చెప్పారు. ఈ మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమం టీచర్స్ నియామకాలకా లేక భవనాల నిర్మాణానికా? దేనికి ప్రాధాన్యత ఇస్తున్నారు? వీటితోబాటు టీచర్స్‌కి ట్రెయినింగ్‌అందించడానికి ప్రాధాన్యత ఇస్తారా? తెలియజేయాలని కోరుతున్నాను.

ఈ పథకానికి గాను కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వచ్చాయి? మనం నిధులు విడుదల చేసిన తరువాత, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందా? రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవడం వల్లే కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదన్న వార్త పత్రికల్లో వచ్చింది. ఈ మాధ్యమిక శిక్షా అభియాన్ ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం నిధులు విడుదల చేస్తే, కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వస్తాయి? ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని కోట్ల నిధులు వచ్చాయో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, ఈ సంవత్సరం అంటే, 2010-2011, 2011-2012 కి సంబంధించి తొమ్మిది, పదవ తరగతికి సంబంధించిన అప్రూవల్స్ ఉంటాయి. హై స్కూల్స్‌కి సంబంధించి 9వ తరగతి, పదవ తరగతికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, స్కూల్ బిల్డింగ్ తదితర అభివృద్ధి పనులు చేయడానికి దీంట్లో అవకాశం ఉంటుంది. సుధాకరరెడ్డి గారు చెప్పినట్లు, టీచర్స్ ట్రైనింగ్‌కి కూడా దీంట్లో ప్రొవిజన్ ఉంది. ఈ సంవత్సరం నుండి ఈ కార్యక్రమాన్ని చేపడతాము. రాబోయే విద్యా సంవత్సరంలో ఆ విషయాన్ని ఇనీషియేట్ చేయబోతున్నాము. రాయపాటి శ్రీనివాస్ గారు అడిగినట్లు, రాజీవ్ విద్యా మిషన్ కార్యక్రమం 8వ తరగతి వరకు కొనసాగుతుంది. ఇది కూడా కొనసాగుతోంది. కాకపోతే, ఇది ఇంటర్మీడియట్ వరకు ఉంటుంది. తొమ్మిది, పదవ తరగతి అటు పిమ్మట ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి 2011, 2013-2014లో ఇంటర్మీడియట్ ఉంటుంది. అందువల్ల హై స్కూల్, హయ్యర్ సెకండరీ స్కూల్స్‌కి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇతర సదుపాయలు, స్కూల్‌కి సంబంధించిన టీచర్స్ రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్ అన్ని వివరాలు దీంట్లో పొందుపరచడం జరిగింది. ఇది ఒక సమగ్రమైన ప్రణాళిక. దీన్ని ఉపయోగించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సంవత్సరాల సీడ్ మనీని మన రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన మ్యాచింగ్ గ్రాంట్‌ని కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసింది. ప్రాజెక్ట్ అప్రూవల్‌కి ఇంకా క్లియరెన్స్ రావాల్సి ఉంది. ఈ నెలాఖరు లోపల సెంట్రల్ గవర్నమెంట్ నుండి వస్తుందని అనుకొంటున్నాను. అది వచ్చిన తరువాత, వచ్చే విద్యా సంవత్సరం నుండి 'డా.వై.ఎస్.ఆర్. విద్యా మిషన్‌ని' ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. దీని ద్వారా రాష్ట్రంలోని హై స్కూల్ స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో గత 25 సంవత్సరాలుగా హై స్కూళ్లలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ జరగలేదు.

రానున్న ప్రణాళికలో ఈ కార్యక్రమం ద్వారా హై స్కూళ్లలో మంచి వాతావరణం, మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఔతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR. CHAIRMAN : I am not allowing anybody.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు మంజూరైనాయి? ఈ పథకంలో ఉపాధ్యాయ ప్రతినిధులకు అవకాశం ఉంటుందా? లేక ప్రజా ప్రతినిధులు దీంట్లో సభ్యులుగా ఉంటారా? లేదా? మంత్రి గారు చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్ : మళ్లీ మరో సప్లిమెంటరీ ప్రశ్న వేస్తున్నారు.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి: అధ్యక్షా, ఇది కొత్త కాన్‌సెప్ట్..

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, అవకాశం ఇవ్వండి. దాదాపు పది సంవత్సరాల నుండి.... ఈ అంశం చాలా ముఖ్యమైంది. మీరు చర్చకు అనుమతినివ్వండి.

MR. CHAIRMAN : Balasubrahmanyam garu, you come with a Motion. Then I will allow.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి: అధ్యక్షా, అడిగిన ప్రశ్నకు మంత్రి గారి నుండి సమాధానం రావాలి కదా!

మిస్టర్ ఛైర్మన్ : డిస్కషన్ అలౌ చేస్తానన్నాక ఇంకెందుకు మీరు అడుగుతారు.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : అడిగిన ప్రశ్నకు సమాధానం వస్తుందా? రాదా?

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, సుధాకరరెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు కూడా సభ్యులుగా ఉండడానికి అవకాశం ఉందా అని అడిగారు. దీనికి సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం గవర్నింగ్ కౌన్సిల్ అనేది ఒకటి ఉంది. ఎగ్జిక్యూటివ్ కమిటి ఉంది. వారు ఆఫీసర్స్‌ని ఇన్‌వాల్వు చేస్తారు. వారు చెప్పే విధంగా అవకాశం ఉందో లేదో తమరు ఎలాగా చర్చకు అవకాశం ఇస్తామని అంటున్నారు. ఆ రోజు ప్రొవిజన్స్ అన్నీ చూసిన పిమ్మట ఏ మాత్రం అవకాశం ఉన్నా చూస్తాము. ఇది చాలా మంచి ప్రాజెక్టు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇది నడవబోతోంది. హై స్కూల్స్‌ని బాగుచేయడానికి మీ అందరి ఇన్‌వాల్వుమెంట్, ప్రజాప్రతినిధుల సహకారం అవసరమై ఉంది. తప్పకుండా ఆ విషయాన్ని నెక్స్ట్ డిస్కషన్‌లో అవకాశాలను పరిశీలించి మీ ముందు పెడతాను.

(అంతరాయం)

సీడ్ మనీ క్రింద రూ2.5 కోట్లు వచ్చాయి. మన రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల రూపాయలను విడుదల చేసింది. మొత్తం ఆ సొమ్ము సీడ్ మనీ గా ప్రతి స్కూల్‌లో డిస్ట్రిక్ట్ లెవల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కి వాడుతాము.

## రాష్ట్రంలో చెరువుల మరమ్మతులు

ప్రశ్న నెం. 87 (3636)

శ్రీ గుండుమల తిప్పేస్వామి (అసెంబ్లీ), శ్రీ పాటిల్ వేణుగోపాల్ రెడ్డి (అనంతపురం) ;

గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో సాధారణంగా, ముఖ్యంగా అనంతపురం జిల్లాలోని అనేక చెరువులకు మరమత్తులు చేయకపోవడం వల్ల నీరు వృధాగా పోతున్నదన్న విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, ఈ చెరువుల మరమత్తులకు, ఆధునీకరణకు, నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి )

అ) లేదండీ. రాష్ట్రంలో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో గండి పడిన, పాడైన చెరువులను తక్షణం పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటూ, పంటలను కాపడటానికిగాను వాన నీటిని నిల్వచేయడానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంది.
ఆ) అవసరాన్ని బట్టి చిన్నతరహా సాగునీటి చెరువులకు మరమత్తులను చేపట్టడానికి వివిధ ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వం మంజూరులను ఇచ్చింది. మరమత్తులు అవసరమైనట్టి మిగిలిపోయిన చెరువులను కేంద్ర ప్రభుత్వం మరమత్తులు నవీకరణ, పునరుద్ధరణ పథకం క్రింద ప్రతిపాదించడం జరుగుతున్నది.

***

ఉ.11.20

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో, ఎప్పుడో శ్రీకృష్ణదేవరాయలు కాలంలో నిర్మించబడిన చెరువులు వున్నాయి. ఇప్పటికి 500 సంవత్సరాలు గడచిపోయింది. ఆనాడు త్రవ్వబడిన చెరువులు ఈనాడు గండ్లు పడిపోయాయి, తెగిపోయాయి. అందువల్ల వర్షాలు పడినపుడు నీటిని నిల్వ చేసుకునే అవకాశమే లేకుండా పోయింది. మంత్రి గారిని తమరి ద్వారా అడిగేది, ఇప్పటి దాకా ఎన్ని చెరువుల పునరుద్ధరణకు ప్రతిపాదించారు, ఎప్పటిలోగా తెగిపోయిన చెరువులను పునరుద్ధరించి నీటి నిల్వకు అవకాశం కల్పిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు భారీ నీటి పారుదల శాఖా మంత్రి గారు సమాధానం చెబుతూ అన్నారు. అనంతపురం జిల్లాలో కేవలం 11 శాతం మాత్రమే ఇరిగేషన్ జరుగుతోంది. అక్కడ వ్యవసాయం కేవలం చెరువుల మీదనే ఆధారపడి చేయడం జరుగుతోంది. 3 సంవత్సరాలకు ఒకసారి, 4 సంవత్సరాలకు ఒకసారి వర్షాలు వచ్చే పరిస్థితి వుంది. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం గల జిల్లా అనంతపురం జిల్లా. భారతదేశంలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ తరువాత, అత్యల్ప వర్షపాతం కురిసే జిల్లా అనంతపురం జిల్లా. అందుకనే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనంతపురం జిల్లాకు డిడిపి కార్యక్రమాన్ని అనౌన్స్ చేసాయి. 2, 3

సంవత్సరాలకు ఒకసారి వచ్చే వర్షాన్ని నిలబెట్టుకునే విధంగా ఎక్కువ నిధులు కేటాయించి, అక్కడ వున్న తెగిపోయిన చెరువులను మరమ్మత్తు చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, అనంతపురం జిల్లా గురించి అందరికీ తెలుసు. కరవు జిల్లాగా పేరు గాంచిన అనంతపురం జిల్లాలో అతి తక్కువ వర్షపాతం వుంటుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వంచే డిజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద జిల్లాను గుర్తించబడింది. డిడిపి క్రింద కొన్ని ప్రత్యేకమైన కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో అమలు చేయాలని, దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కొన్ని కార్యక్రమాలను చేపట్టడం కూడా జరిగింది. ఈ పురాతనమైన చెరువులు, కుంటలుతెగిపోయి గండ్లు పడడం వల్ల వాటిని రిపేర్ చేయాలనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో అర్‌అర్‌అర్ (రిపేర్, రినోవేషన్ అండ్ రిస్టోరేషన్) ను అమలు చేయడం జరుగుతున్నది.

అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా కాబట్టి పైలట్ ప్రాజక్టు క్రింద ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా తీసుకోవడం జరిగింది. అనంతపురం జిల్లాలో 100 ఎకరాలకు పైన వున్న చెరువులు 444 వున్నాయి. 100 కన్నా తక్కువగా వున్న చెరువులు 2199 వున్నాయి. 444 చెరువులకు గాను 148 చెరువులను కమ్యూనిటీ బేస్డ్ ట్యాంక్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం క్రింద తీసుకున్నాము. 117 చెరువులకు పైలట్ ప్రాజక్టు క్రింద రూ.12.64 కోట్లతో శాంక్షన్ చేయడం జరిగింది. రిపేర్, రినోవేషన్ అండ్ రిస్టోరేషన్ ప్రోగ్రామ్ క్రింద 142 చెరువులను రిపేర్ చేయడానికి దాదాపు 97.76 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగింది.

ఇప్పుడు ఇంకా 100 ఎకరాల కన్నా తక్కువగా వున్న పంచాయతీరాజ్ కుంటలు చాలా వున్నాయి కాబట్టి, వాటిని కూడా పునరుద్ధరించాలనే ఆలోచనతో దాదాపు అనంతపురం జిల్లాలో 311 చెరువులు 50 నుంచి 100 ఎకరాల వరకూ వున్నాయి కాబట్టి, దాంట్లో 150 ఎకరాలలో వున్న అటువంటి చెరువుల రిపేర్లకు రూ.19.27 కోట్లతో ప్రతిపాదించడమయింది. 2004 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా రూ.184 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. ఈ రిపేర్, రినోవేషన్ అండ్ రిస్టోరేషన్ తోపాటు, స్టేట్ యాక్షన్ ప్లాన్‌లో కాని, కమ్యూనిటీ బేస్డ్ ప్రోగ్రామ్‌లో కాని, జెబిఐసి లోకాని, నాబార్డులో కాని, ఎఐబిపిలో కాని, వంద ఎకరాలకు తక్కువగా వున్న చెరువులు, కుంటలు ఏవైతే వున్నాయో, వాటిని ఎన్‌ఆర్ఇజిఎస్ క్రింద చేపట్టడం జరుగుతోంది.

ఈ 3 సంవత్సరాల కాలంలో దాదాపు ప్రతి చెరువును, కుంటను రిపేర్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం అన్ని విధాలుగా ముఖ్యమంత్రి రోశయ్యగారి నేతృత్వంలో కార్యక్రమాలను చేపట్టి అమలు చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**ఎడ్‌సెట్, ఎంసెట్, ఇసెట్‌ల పరీక్ష రుసుము**

ప్రశ్న నెం .88 (3804)

శ్రీ రెడ్డివారి రెడ్డప్పరెడ్డి (చిత్తూరు) ;

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) గత విద్యా సంవత్సరంలో ఎడ్‌సెట్, ఎంసెట్, ఇసెట్ పరీక్షల కోసం దరఖాస్తుదారుల నుండి వసూలు చేసిన ఫీజు మొత్తం ఎంత ;

(ఆ) పరీక్షలు నిర్వహించటానికి ఖర్చు చేసిన మొత్తం ఎంత, ఈ వ్యయానికి సంబంధించి ఆడిట్ వివరాలు ఏమిటి ?

న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖా మంత్రి (శ్రీ మోపిదేవి వెంకట రమణారావు) :

(అ) 2009-10 సంవత్సరంలో ఫీజు నిమిత్తం ఎడ్‌సెట్ కోసం రూ.1,97,04,670, ఎంసెట్ కోసం రూ.9,48,61,370, ఇసెట్ కోసం రూ.50,73,380 వసూలు చేయడమయింది.

(ఆ) 2009-10 సంవత్సరంలో ఎడ్‌సెట్ కోసం రూ.1.75 కోట్లు, ఎంసెట్ కోసం రూ.4,70,10,000, ఐసెట్ కోసం రూ.40 లక్షలు మాత్రమే ఖర్చు చేయడమయింది. ఆడిట్‌ను రాష్ట్ర అడిట్ శాఖ చేపట్టింది. అది పురోగతిలో వుంది.

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి : అధ్యక్షా, లాస్ట్ టైమ్ వెబ్ కౌన్సిలింగ్ ఇంట్రడ్యూస్ చేసారు. రూ.12 కోట్లు కలెక్ట్ చేసారు, సరిపడ నిధులు వున్నప్పటికీ రూ.7 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. పూర్ క్వాలిటీ ఎక్విప్‌మెంట్ వల్ల ఈ వెబ్ కౌన్సిలింగ్ సఫర్ అయిందనే అభిప్రాయం వుంది. అడ్వర్‌టైజ్‌మెంట్ల మీద ఎక్కువగా ఖర్చు చేసారని, కరప్ట్ ప్రాక్టీసెస్ ఎక్కువగా వుండడం వల్ల స్టూడెంట్స్ సఫర్ అయ్యారని ఒక అపవాదు వుంది. When the Audit Report comes, it should be verified and to see that at least from next year onwards the students should not be suffered due to deficiencies.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : అధ్యక్షా, ఈ సెట్ల రూపంలో ఏ ఏ సెట్‌కు ఎంతెంత వచ్చిందనే డిటెయిల్స్ అన్నీ, ప్రభుత్వం ఎంత కలెక్ట్ చేసింది, ఎంత ఖర్చు చేసింది అనే వివరాలనును గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. వచ్చిన అమౌంట్ నుంచి కౌన్సిల్‌కు సంబంధించిన పరిపాలనా ఖర్చులు, జీతాలకు పోను, మిగిలిన రిజర్వు ఫండు నుండి రాష్ట్రంలో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి, సరియైన సమాచారం ఇవ్వడం కోసం కాని, మెరుగైన సౌకర్యాలు ఇవ్వడం కోసం కాని, అవసరమైన చోట్ల సుమారు 50 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు సంబంధించి ఇంటర్మీడియట్ స్థాయిలో కోచింగ్ ఇవ్వడానికి కొంత అమౌంట్ ఖర్చు చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, పోయిన సంవత్సరం వెబ్ కౌన్సిలింగ్‌ను ఏర్పాటు

చేసిన నేపధ్యంలో కొన్ని లోపాలు, ఇబ్బందులు ఎదురయ్యాయి. వెబ్ కౌన్సిలింగ్ సిస్టమ్ అనేది పోయిన సంవత్సరం మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టడం వల్ల, సిస్టమ్స్ తక్కువై, స్టూడెంట్స్ ఎక్కువై మనకు వెబ్ కౌన్సిలింగ్ అమలులో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి.

తరువాత అనేక కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఎంసెట్ కౌన్సిలింగ్ జరుపుతున్నాము. గడచిన సంవత్సరంలో ఎదురైన ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఇబ్బంది లేకుండా స్టూడెంట్స్‌కు అన్ని రకాలైన చర్యలూ తీసుకోవడం జరుగుతోంది.

## SURVEY OF WAKF BOARD ASSETS

Q. No. 89 (3793)

SRI SHAIK HUSSAIN (NOMINATED) ;

Will the Minister for Minorities Welfare, Wakf be pleased to state:

a) Whether it is a fact that survey is being conducted on the assets of Wakf Board;
b) If so, the details thereof together with the variation with the earlier and present survey;
c) Whether it is a fact that the survey is going on at snail pace due to lack of staff;
d) If so, the time by which the staff will be recruited for speedy completion of survey?

MINISTER FOR MINORITIES WELFARE, WAKF: (SRI MOHD. AHMADULLA SYED)

a) Yes Sir.
b) During the First Survey 35,200 Wakf institutions and 1,33,207.76 acres Wakfs lands were recorded, whereas during the Second Survey 70,795 Wakf Institutions with an extent of Ac.1,67,226 are identified.
c) No Sir.
d) Does not arise.

శ్రీ షేక్ హుసేన్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో 2వ సర్వేలో దాదాపు 70,795 వక్ఫ్ సంస్థలు వున్నాయని, వాటికి సంబంధించి రూ.1,67,226 ఎకరాల భూమి వుందని గుర్తించినట్లుగా మనవి చేసారు. ఈ భూములు చాలా మటుకు అన్యాక్రాంతమయ్యాయి. వాటిని తిరిగి స్వాధీనం చేసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా ? అటువంటి ప్రణాళికలు ఏమైనా ప్రభుత్వం సిద్ధం చేస్తున్నదా ?

మూడవ ప్రశ్నకు మంత్రి గారు లేదండీ అని అన్నారు. వక్ఫ్‌బోర్డుకు చైర్మన్ లేరు, ఆయన రాజీనామా చేసేసారు. ఈ రోజుకు కూడా ఆ పదవిని నింపలేదు. సిఇఒ తరచుగా మారుతూ వుంటారు. ఏ రోజు ఎవరు వుంటారో అర్ధం కావడం లేదు. ప్రతి జిల్లాకూ ఒక వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టరు వుంటారు. మంత్రి గారి జిల్లాలోనే వక్ఫ్‌బోర్డుకు ఇన్‌స్పెక్టరు ఇన్‌ఛార్జ్ వున్నారు. కాబట్టి సిబ్బందిని ఖచ్చితంగా పర్మనెంటుగా సజావుగా కార్యక్రమాలను నిర్వహించడానికి వీలుగా నియమించే పద్ధతి ఏమైనా ప్రభుత్వం ఆలోచిస్తూ వుందా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.11.30

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా ః అధ్యక్షా, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారి కన్సల్టేషన్‌తో రికార్డులన్నీ రీకౌన్సిల్ చేసి కంప్లీషన్ కంప్యూటర్ ఫీల్డ్ వెరిఫికేషన్ రెక్టిఫికేషన్ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న స్టాఫ్‌తో ఈ పనులు రెండు సంవత్సరాల్లో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటివరకూ 11 జిల్లాలకు సంబంధించిన రెండవ సర్వే రిపోర్ట్స్‌తో ఫార్మ్ 1 నుండి ఏ.పి., గెజిట్‌లో పబ్లిష్ చేయడానికి ప్రభుత్వం ద్వారా ఏపి స్టేట్ వక్ఫ్ బోర్డ్‌కి పంపించడం జరిగింది. వక్ఫ్ ఆస్తుల సర్వే కోసం పని చేస్తున్న సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి. సర్వే కమీషనర్ ఆఫ్ వక్ఫ్-1 పోస్ట్, జాయింట్ సర్వే కమీషనర్ వక్ఫ్ పోస్ట్ 1, అసిస్టెంట్ సర్వే కమీషనర్ ఆఫ్ వక్ఫ్ పోస్టులు 3, యుడి అకౌంటెంట్ పోస్టు 1 , యుడిసి 4 పోస్టులు జూనియర్ అసిస్టెంట్స్ 4 పోస్టులు, సర్వేయర్ పోస్టులు 2, చైన్‌మెన్ కమ్ అటెండర్ పోస్టులు 7 ఉన్నాయి. ఛైర్మన్ నియామకపు విషయం ప్రస్తావించారు. వారు రాజీనామా చేశారు. త్వరలో ఆ పోస్టును భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

SRI PEER SHABBIR AHMED:

جناب حافظ پیر شبیر احمد: منسٹر صاحب نے پہلے سروے میں ۱۳۳۰۰۰ ایکڑ، اور دوسرے سروے میں ۱۶۷۰۰۰ ایکڑ کا ذکر کیا۔ یہ بہت اچھی بات ہے کہ جملہ ۳۵۰۰۰ ایکڑز مین حاصل ہوئی ہے۔ لیکن میں آپ کے توسط سے منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ جو ۱۶۷۰۰۰ ایکڑز مین ہے، اس میں سے وقف بورڈ کے پاس کتنی زمین ہے، اور قبضہ میں کتنی ہے؟ اور جو قبضہ میں ہے، کیا اس کا پیسہ برابر وصول ہو رہا ہے؟ کیا وہ وقف بورڈ کو برابر مل رہا ہے، یا نہیں مل رہا ہے؟

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా ః ఇప్పటికే 11 జిల్లాల్లో సర్వే విషయంలో రెండు పూర్తి అయినాయి. మిగతావి కావలసి ఉంది. అవన్నీ అయిన తరువాత సభ్యులందరికీ వివరాలు పంపించడం జరుగుతుంది. తప్పకుండా సభ్యులకు సదరు వివరాలు పంపిస్తాము.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా రెండు సర్వేలు చేశారు. ఇన్ని ఎకరాలని తేల్చారు. ఈ సర్వేలో కడప జిల్లాలోని రవీంద్రనగర్‌లో ఒక మసీదుకు సంబంధించి సర్వే నెంః542 14.84 ఎకరాలు ఈ సర్వేలో వచ్చిందా? దానిని వక్ఫ్ బోర్డ్ స్థలంగా గుర్తించారా?

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా ః ఎం.ఎల్.సి గారి ఇల్లు రవీంద్ర నగర్‌లో ఉంది. తప్పకుండా సభ్యులు చెప్పిన విషయానికి సంబంధించి రికార్డ్ చూసి ఆ స్థలం మసీదుదా కాదా అనేది పరిశీలన చేస్తాను.

## ELECTRICITY BILLS OF GOVERNMENT BILLS

Q. No. 90 (3491)

SRI B. MOHAN REDDY, SMT K. RAJYALAKSHMI (NOMINATED),

Will the Chief Minister be pleased to state:

a) Whether there is any proposal to exempt the Government Schools from payment of electricity bills; and
b) If so, the time from which it will be implemented?

MINISTER FOR IRRIGATION & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH) - DEPUTIZING THE CHIEF MINISTER:

a) No sir.
b) Does not arise.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః పాఠశాలలకు కంప్యూటర్లు ఇచ్చాము. రాత్రి పూట పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పాస్ కావడానికిగాను క్లాసులు పెడుతున్నారు. రకర కాల రేడియో పాఠాలు వినాలి. ఇంతకుముందు వచ్చే కంటింజెన్సీ నిధులను నిలిపివేశారు. కరెంటు మినహాయింపు ఇవ్వకుండా, ప్రభుత్వం బిల్లులు కట్టకుండా ఉంటే ఈ కంప్యూటర్లు ఏ విధంగా నడుస్తాయి? విద్యార్థులు ఎలా చదువుకుంటారు? వేలాది కంప్యూటర్లు ఇచ్చారు. ఏ విధంగా అవి నడుస్తాయి?

డా. కె. రాజ్యలక్ష్మి ః అధ్యక్షా, చాలా పాఠశాలల్లో కరెంటు బిల్లులను కట్టలేకపోతున్నారు. సమయానికి కరెంటు బిల్లుకి సంబంధించి డబ్బు రిలీజు కాకపోవడంవల్ల ఆ బిల్లులకు డబ్బు వచ్చిన తరువాత కట్టే సమయానికి రీకనెక్షన్ ఛార్జీలు వస్తున్నాయి. అది కట్టాలంటే దాదాపు వారికి సంవత్సరం అవుతుంది. నా సూచన ఏమంటే, ఈ పాఠశాలలు అన్నీ కలిపి డిఇఓ., ద్వారా డబ్బు కట్టిస్తే బాగుంటుంది. ఎలక్ట్రిసిటి బిల్స్ కన్సాలిడేట్ చేసి డిఇఓ., ద్వారా కట్టేస్తే పాఠశాలల్లో కంప్యూటర్ విద్య సజావుగా నడవడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే సంవత్సర కాలం కంప్యూటర్లు వినియేగంలోకి లేకుండా పోతున్నాయి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, పరిశ్రమల స్లాబ్ రేటు, గృహ అవసరాల స్లాబ్ రేటుఅని యూనిట్‌కి ఇంత ఛార్జ్అని వసూలు చేస్తున్నారు. పాఠశాలల్లో ప్రత్యేకంగా యూనిట్ ఛార్జ్ తగ్గిస్తే కొంతవరకూ వెసులుబాటు అవుతుంది.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః ఉన్నత పాఠశాలలో కరెంటు బిల్లులు కట్టడానికి గతంలో కంటింజెన్సీ నిధులు ఉండేవి. తద్వారా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కట్టేవారు. ఇప్పుడు మాత్రం ఆ నిధులు ఇవ్వడం లేదు. విధిగా కనీసం అది ఎంత ఉందో దానిని రీ-ఇంబర్స్‌మెంట్ చేయమంటున్నాము. ప్రధానోపాధ్యాయుడు ఇతరత్రా కార్యక్రమాల ద్వారా కరెంటు బిల్లులు కడుతున్నారు. వాటిని రీ-ఇంబర్స్ చేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంటుందా, లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, నాలుగు అనుబంధ ప్రశ్నలు అడిగారు. విద్యుత్‌కి సంబంధించిన అనుబంధ ప్రశ్నలు కానే కావు. అయినా గౌరవ సభ్యులు సూచన చేశారు. మోహన్‌రెడ్డిగారు రాత్రిపూట విద్యార్థులకు కంప్యూటర్ల వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మాట్లాడారు.

( అంతరాయం )

నేను ఇరిగేషన్ శాఖను నిర్వహిస్తున్నాను. విద్యుత్‌కి సంబంధించిన ప్రశ్నలకు కౌన్సిల్‌లో సమాధానం చెప్పడానికి వచ్చాను. ఏది ఏమైనా, ప్రభుత్వమే ఈ ఛార్జీలను కట్టడానికి విద్యాశాఖ ద్వారా నిధులు కేటాయిస్తున్నది. విద్యాశాఖ నిధులు కేటాయించిన సమయంలో సరిగ్గా వస్తుందా లేదా అనేది వేరే అంశం.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః మంత్రిగారి వద్ద సమాధానం ఉంటే చెప్పమనండి. లేకుంటే లేదని చెప్పమనండి. ప్రశ్న అడిగినప్పుడు, సమాధానం లేకుంటే, క్వశ్చన్ తరువాత అడిగేవారము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః మొదటి ప్రశ్నకు లేదని సమాధానం చెప్పాను. మిగతా విషయాలు నేను చెబుతున్నాను. సభ్యులు మంచి సలహా ఇచ్చారు. విద్యాశాఖ, ఆర్థిక శాఖ వారితో మాట్లాడాలి. త్వరగా నిధులు విడుదల చేయాలనీ, ఇబ్బంది లేకుండా విడుదల చేయాలని చెప్పారు. ఇండివిడ్యుల్‌గా నిధులు కేటాయించడం వల్ల ఆలస్యం అవుతోందని శ్రీమతి రాజ్యలక్ష్మిగారు చెప్పినారు. డిఇఓ., ద్వారా ఒకటేసారి ఇచ్చేట్లు చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ, ఆర్థిక శాఖవారితో మాట్లాడతాను. స్లాబ్ రేట్ల గురించి అడిగారు. క్యాటగిరి 'ఎ' క్రింద చర్చిలు, గుళ్లు, మసీదులు, గురుద్వారాలు, ఇతర మతపరమైన స్థలాలతోబాటు ప్రభుత్వం నడిపే హాస్టల్స్, స్కూల్స్‌కి ఒకే రేటు ఉంది. దాదాపు 1,27,210 కనెక్షన్స్ ఈ విధంగా ఉన్నాయి.

ఉ.11.40

దాదాపు రూ.52.29కోట్లు ఇప్పటివరకు పాఠశాలల విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సి ఉంది. గత 8 సంవత్సరాల నుండి యూనిట్ ధర రూ.4లుగా ఉంది. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఇది కొంత తక్కువగా ఉన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏదేమైనా, ఆర్థిక శాఖ, విద్యా శాఖ రెండూ.. నిధులు సరైన రీతిలో కేటాయించేది ఆర్థిక శాఖ అయితే, పాఠశాలల విద్యుత్తు ఛార్జీలను సత్వరమే చెల్లించాల్సిన బాధ్యత విద్యా శాఖ మీద ఉంది కాబట్టి అవసరమైతే ఆ రెండు శాఖల అధికారులతో మాట్లాడతానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, విద్యుత్ బిల్లులు చెల్లించడం కోసం పాఠశాలలకు నిధులు కేటాయించలేదు కాబట్టి కేటాయిస్తారా అని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాం.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఆర్థిక శాఖతోను, విద్యా శాఖతోను మాట్లాడి విద్యుత్తు బిల్లుల చెల్లింపు కోసం నిధులు కేటాయించబడతాయని తెలియచేయడం జరిగింది.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, పాఠశాలలకు కమర్షియల్ కనెక్షన్ కింద చార్జీలు వసూలు చేస్తున్నారు. వాటిని డొమెస్టిక్ కనెక్షన్‌గా మారుస్తారా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాం.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు అడిగిన విషయం పరిశీలించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

LCQ No. 90-A (32-B)

MR. CHAIRMAN: LCQ No. 32-B is postponed at the request of the Member. We have completed all the questions. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.42 a.m., for fifteen minutes tea break)

మ. 12.10

(THE HOUSE REASSEMBLED AFTER A TEA-BREAK AT 12.12 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now we will take-up Special Mention....Presentation of petitions.

<u>అర్జీల సమర్పణ</u>

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, 1997లో స్పెషల్ డియస్సీ ద్వారా ఉర్దూ టీచర్ల నియామకం జరిగింది. ఆ నేపథ్యంలో తొందరపాటు కారణంగాఅధికారులు చాలా చోట్ల ఖాళీలను సరిగ్గా చూపించకపోవడం వల్ల, చాలా జిల్లాలలో ఎంతో నష్టం జరిగింది. దానిమీద కోర్టు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. సెక్రటరీ ఎడ్యుకేషన్ వారి నుండి ఈ మధ్యనే 2008లో నెం .2627 మెమో ద్వారా ఏఏ జిల్లాలలో ఎన్ని పోస్టులు ఇంకా మిగిలి ఉన్నాయనే విషయం స్పష్టంగా చెప్పడం జరిగింది. దాదాపు అన్ని జిల్లాలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఫిలప్ చెయ్యడం జరిగింది కానీ, కడప జిల్లాలో మాత్రం జరగలేదు. అయిదుమంది నిరుద్యోగులు అనునిత్యం దీని గురించి తిరుగుతున్నారు. దయచేసి దీనిమీద విచారణ చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించడమైనది)

శ్రీ గుండుమల తిప్పేస్వామిః పంచాయతీ రాజ్ శాఖలో గత 15,20 సంవత్సరాలనుండి బిల్ కలెక్టర్లు, కారోబార్లు, పంచాయతీ సెక్రటరీలు కాంట్రాక్ట్ బేసిస్ మీద పనిచేస్తున్నారు. ఇంతకు ముందు ఇదే సభలో పంచాయతీరాజ్ మినిస్టరు గారు హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకూ ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకోలేదు. వీళ్లందరినీ రెగ్యులరైజ్ చెయ్యవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించడమైనది)

<u>**311** వ నియమం క్రింద "మధ్యాహ్న భోజన పథకానికి నిధుల విడుదల" గురించి</u>

శ్రీ డి. రామిరెడ్డి : మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించినంతవరకూ రాష్ట్రంలో పెద్ద ఆందోళన జరిగింది. ఆ కారణంగా మేమందరమూ దీనిపై చర్చ జరపాలని కోరాము. మంత్రిగారు చాలా వివరంగానే సమాధానమిచ్చారు. అయితే ఒక విషయంపై ఇందులో స్పష్టత లేదు. మధ్యాహ్న భోజన పథకానికి కేంద్రం ఎంత నిధులు ఇస్తుంది, రాష్ట్రం ఎంత మొత్తంలో నిధులను ఇస్తుంది, వీటిని సకాలంలో విడుదల చేయకపోవడానికి కారణాలేమిటి? ఈ సంవత్సరం బడ్జెట్‌లోఅయినా సకాలంలో నిధులను విడుదలచేయడానికి ప్రయత్నిస్తున్నారా, లేదా అనేది స్పష్టం చెయ్యలేదు. అలాగే, వంటశాలలను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 300కోట్లు ఇస్తే అందులో రూ. 19కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి మిగతా డబ్బు మురిగిపోయేలాగా చేశారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా? ఇంత డబ్బు పోగొట్టుకోవడానికి కారణం ఎవరు అనేది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. మధ్యాహ్న భోజన పథకం ఫెయిల్ అవడానికి ఇదొక ముఖ్య కారణం. రేట్లు పెరిగిన సందర్భంలో నాణ్యమైన భోజనం పెట్టలేదని వారి మీద వత్తిడి తేవడం కూడా సమంజసం కాదు. కాబట్టి కేంద్రం ప్రకటించినట్లుగా ప్రత్యేక వేతనం ఇచ్చి మెనూ రేట్లను పెంచడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో రూ. 115 కోట్లను కేంద్రప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేశారని అన్నారు. అది ఎప్పుడు రిలీజ్ అయిందో తేదీని ఇచ్చి ఉంటే కొంత క్లారిటీ ఉండేది.

నిధులు రావడం లేదనే నెపంతో చాలాచోట్ల మధ్యాహ్న భోజన పథకంలో అంతరాయం ఏర్పడుతోంది. పులిహోర కూడా రెగ్యులర్ ఫుడ్ కింద ఇందులో ఉంది. కానీ సాంబారు రైస్ ఇస్తున్నారు గానీ, పులిహోరని రెగ్యులర్‌గా ఇస్తున్న సాంప్రదాయం మనకి కనిపించడం లేదు. దీనిని ఎగ్జామిన్ చేయవలసిందిగా కోరుతున్నాను. భోజనం విషయంలో క్వాలిటీ ఉండడం లేదు. ఊరికే ఇస్తున్నాము ఏదో ఒకటి తింటారులే అనే భావంతో చేస్తున్నారు. మెయింటెనెన్స్‌కి స్కూల్లో టీచర్లమీదనే ఆధారపడడం వల్ల మధ్యాహ్నం క్లాసులు సరిగ్గా జరగడంలేదు. ఉదయం పూటనే క్లాసులు జరుగుతున్నాయి. టీచర్ల మీద భారం పడడం వల్ల వాళ్లని ఆర్గనైజర్లుగా చేయడం వల్ల ఎకడమిక్ ప్రోగ్రామ్స్ దెబ్బతింటున్నాయి. మధ్యాహ్న భోజన పథకాన్ని స్ట్రెంగ్తెన్ చేయడానికి ఒక మెకానిజాన్ని కనుక్కోవలసిన అవసరం ఉన్నది. క్లాసులు డిస్టర్బ్ కాకుండా ఒక యంత్రాంగాన్ని తయారు చెయ్యాలని కోరుతున్నాను. భోజనం యొక్క క్వాలిటీని తనిఖీ చెయ్యడానికి మరియు సరైన సమయంలో పిల్లలకు సరిగ్గా భోజనం అందుతోందా లేదా అనే విషయాలను చూడడానికి కూడా అధికారులు ఎవరూ రావడం లేదు. ఇన్స్పెక్షన్ చేయడానికి కొంతమందిని కేటాయించినట్లైతే బాగుంటుంది. ఈ స్కీము నిమిత్తం చెల్లించవలసిన బకాయిలు ఏమయినా ఉన్నాయా? ఉంటే ఎప్పటిలోగా రిలీజ్ చేస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్, కాగ్ నివేదిక....

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు క్లారిఫై చేసుకోండి. You do not follow the procedure...I am not supposed to call you since your name is not there. But, still I am allowing you for clarification, after the Statement is made by the Hon'ble Minister.

మ. 12.20

**311 వ నిబంధన కింద మధ్యాహ్న భోజన పథకం నిధుల విడుదల గురించి**

**శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు (మాధ్యమిక విద్యాశాఖ మంత్రి):**

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని, 1 నుండి 8వ తరగతి పిల్లల కోసం కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద, 9,10 తరగతుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వ పథకం క్రింద అమలు చేయడమవుతుంది. పాఠశాలకు వెళ్లే బాలలలో ఎన్‌రోల్‌మెంటు, రిటెన్షను, హాజరీని పెంచడానికి, పౌష్టికాహారస్థాయిలను మెరుగుపర్చడానికి ఈ పథకాన్ని అమలు చేయడమయింది.

కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద 59,023 ప్రాథమిక పాఠశాలలోని 45-47 లక్షల మంది విద్యార్థులకు, 10,016 ప్రాథమికోన్నత పాఠశాలలోని 2.97 లక్షల మంది విద్యార్థులకు వర్తింపుచేయడమయింది. రాష్ట్ర ప్రభుత్వ పథకం క్రింద 9,10 తరగతుల కోసం 10,137 ఉన్నత పాఠశాలల్లోని 14.21 లక్షల మంది విద్యార్థులకు వర్తింపచేయడమయింది. ఆ విధంగా మొత్తం 84.65 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింపచేయడమయింది.

అన్నం, సాంబారు, పులిహోర ప్రధాన మెనూగా వుంటూ, వారానికి రెండు సార్లు గ్రుడ్డు లేదా అరటి పండును ఇవ్వడమవుతున్నది.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మండల రెవిన్యూ అధికారులచే గుర్తించబడిన డ్వాక్రా స్వయం సహాయక బృందాలు/పాఠశాల విద్యా కమిటీలు/మంచి రికార్డు వున్న ఎన్‌జిఓలు, చారిటబుల్ ట్రస్టులు వంటి ఇతర ఏజన్సీలు/తల్లిదండ్రుల బృందాల ద్వారా (ఈ ప్రాధాన్యతా క్రమంలో) అమలు చేయడమయింది.

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలు, విశాఖపట్టణం నగరంలో మెస్సర్స్ నందీ ఫౌండేషన్ ద్వారాను, తిరుపతి, తూర్పుగోదావరి, నెల్లూరు, కడపలలో ఇస్కాన్ ఫుడ్‌రిలీఫ్ ఫౌండేషను ద్వారాను, అనంతపురం జిల్లాలో నారాయణరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు తాడిపత్రి ద్వారాను, మెదక్‌లో, విశాఖపట్టణం జిల్లా పట్టణ ప్రాంతాలలో అక్షయ పాత్ర ఫౌండేషను ద్వారాను మధ్యాహ్న పథకాన్ని అమలు చేయడమవుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటులో పేర్కొన్న రూ.142.00 కోట్ల మొత్తాన్ని వంట ఖర్చు నిమిత్తం మధ్యాహ్న భోజన అమలు ఏజెన్సీలకు విడుదల చేయడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం 2009-10 సంవత్సరానికి 161014.37 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం 144912.93 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను తీసుకుంది. మిగిలిన ఆహార ధాన్యాలను 2010, మార్చి నాటికి తీసుకోవడమవుతుంది.

మొదటి త్రైమాసికానికి గాను కేంద్ర వాటాగా కేంద్ర ప్రభుత్వం 65.03 కోట్లను విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం 50.00 కోట్లను విడుదల చేసింది. ఈ మొత్తం 115.03 కోట్లు. ఈ పూర్తి మొత్తాన్ని పంపిణీ చేయడానికి జాల్లలకు విడుదల చేయడం జరిగింది.

రెండవ త్రైమానికానికి గాను, కేంద్ర వాటాగా కేంద్రప్రభుత్వం 50.00 కోట్లను విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం 22.50 కోట్లను విడుదల చేసింది. ఈ మొత్తం 72.50 కోట్లు. ఈ పూర్తి మొత్తాన్ని పంపిణీ చేయడానికి గాను జిల్లాలకు విడుదల చేయడం జరిగింది.

మూడవ త్రైమాసికానికి గాను, కేంద్ర వాటాను విడుదల చేయకపోయినా, రాష్ట్రప్రభుత్వం 34.00 కోట్లను విడుదల చేసింది. ఈ పూర్తి మొత్తాన్ని పంపిణీ నిమిత్తం జిల్లాలకు విడుదల చేయడం జరిగింది.

నాల్గవ త్రైమాసికానికి గాను, కేంద్ర వాటాగా ప్రభుత్వం 99.41 కోట్లను విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం 35.50 కోట్లను విడుదల చేసింది. ఈ మొత్తం 134.91 కోట్లు. 35.50 కోట్లు మొత్తాన్ని పంపిణీ నిమిత్తం జిల్లాలకు విడుదల చేయడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిగా వున్నట్టి రూ.103.00 కోట్లను కేంద్ర ప్రభుత్వం త్వరలోనే విడుదల చేస్తుందని ఆశించడమయింది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, కేంద్రప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడానికి కారణం, మన రాష్ట్ర ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపనందువల్లనే, కేంద్రం డబ్బులు ఇవ్వడం లేదు. మీరు రెగ్యులర్‌గా

యు.సి.లను పంపడం లేదు. యు.సి.లు పంపించకుండా ఉండడానికి కారణాలు ఏమిటి? మీరు ఇప్పటికైనా యు.సి.లను పంపించారా? యు.సి.లను పంపించకపోతే కేంద్రప్రభుత్వం నుంచి డబ్బులు రావు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన నిధులను ఏజెన్సీలకు సరిగ్గా విడుదల చేయకపోవడం వల్ల, వారు కూడా పిల్లలకు సరిగ్గా భోజనం పెట్టలేకపోతున్నారు. ఈ పథకం ప్రవేశపెట్టిన తరువాత సుమారు 10 లక్షలకు పైగా విద్యార్థుల శాతం పెరిగిన మాట వాస్తవం. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు బకాయి పడ్డాయనో, మరో రకంగానో చెప్పడం వలన వీళ్లు పిల్లలకు భోజనాలు పెట్టకుండా మాడుస్తున్నారు. ఇక రెండవ విషయం – స్కూళ్ళలో వంట చేయడం వలన వచ్చే పొగతో అందరూ ఇబ్బంది పడుతున్నారు. కేవలం మధ్యాహ్న భోజన పథకం గురించే మేము కేరళ, గుజరాత్ మరికొన్ని రాష్ట్రాలను పర్యటించి ఆ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందచేయడం జరిగింది. మేము అక్కడ చూసింది ఏమిటంటే, స్కూలులోనే ఒక మూలకు వంటగదిని నిర్మించి రెగ్యులర్‌గా వంటవాళ్ళతో భోజనం తయారు చేయించి, పిల్లలకు వేడివేడిగా భోజనం అందించడం మేము చూశాము. అటువంటిది మన రాష్ట్రంలో ప్రవేశపెట్టే ఆలోచన ఏమైనా ఉందా? మన రాష్ట్రంలో వంట చేయడం గురించి చాలా గొడవ జరుగుతోంది. భోజన సమయం కూడా డిస్టర్బ్ అవుతోందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో, ఏ తేదీలోగా చెల్లిస్తారో స్పష్టంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మధ్యాహ్న భోజనం మీదనే ప్రత్యేకంగా 'కాగ్ ' రిపోర్టు ఇచ్చింది. దానిని దయచేసి ప్రభుత్వం, అధికారులు గమనించాలని కోరుతున్నాను. 2003–2008 సంవత్సరానికి గాను, కేంద్ర ప్రభుత్వ నిధులతో సహా రూ.1702 కోట్లు మధ్యాహ్న భోజన పథకానికి వస్తే, రూ.1003 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఎందుకింత వ్యత్యాసం? ఈ నిధులను ఎందుకు ఖర్చు పెట్టలేకపోయారు? ఈరోజు 7 నెలలుగా బకాయిలు ఉన్న పరిస్థితులలో, 2003–08 సంవత్సరాలలో కాగ్ రిపోర్టు మేరకే, దాదాపు రూ.700 కోట్లు ఖర్చు కాకుండా, నిధులు మురిగిపోయినటువంటి అంశాన్ని నేను గుర్తు చేస్తున్నాను. అంటే 59 శాతం మాత్రమే ఖర్చు అయింది. వంటశాలలకోసం కేంద్ర ప్రభుత్వం నుంచి 95 శాతం వచ్చిన నిధులన్నింటిని ఎక్కడా ఖర్చుపెట్టకుండా, యధాతథంగా అలాగే ఉంచారు. ఆ నిధులను ఇతరులు డైవర్ట్ చేసుకున్నారు. ప్రతి డీఈఓ, మిస్‌లేనియస్ ఖర్చు క్రింద ఒక్కొక్కరు రూ.10 లక్షల చొప్పున డ్రా చేశారు. ఈవిధంగా నిధులు దుర్వినియోగమవుతుంటే, స్కూళ్ళలో వంట చేసేవాళ్లు చేరే అవకాశం లేదు. దయచేసి ఈ రిపోర్టును మంత్రిగారు, అధికారులు కూడా గమనించాలని కోరుతున్నాను. ఈ నిధులు విడుదలయి కూడా ఖర్చు పెట్టుకోలేని పరిస్థితి ఉంది కావున, ప్రస్తుతం జరుగుతున్న అలజడిని గమనిస్తే, 7 నెలల నుంచి డబ్బులు లేవంటే, నిధులు ఖర్చు పెట్టలేదని ప్రభుత్వం మీద కాగ్ రిపోర్టు ఇచ్చినప్పుడు, దీనిని కూడా గమనించకపోతే చాలా బాధాకరం. ఏరియర్స్ విషయంలో, రూ.103 కోట్లు వస్తాయని కేంద్రప్రభుత్వం మీద ఆధారపడ్డారు. గత సంవత్సరం ఏరియర్సే సుమారు రూ.36 లక్షలు ఒక్కొక్క జిల్లాకు చెల్లించాల్సి ఉన్నది. వీటిని కూడా చెల్లించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు అందక, 5 మాసాలు అయిందని పత్రికలలో చూశాము. ఎన్ని నెలలు బకాయిలు ఉన్నదో, ఎప్పటివరకూ పూర్తిగా చెల్లిస్తారో, చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. రెండవ విషయం – మధ్యాహ్నభోజన పథకంలో స్కూళ్ళలో వంట గదులకు సంబంధించి రూ.60,000 ; దానిని ఇప్పుడు రూ.70,000 అన్నారు. అసలు ఎక్కడా

కూడా ఈ గదులు పూర్తి కావడం లేదు. కనీసం లక్షన్నర రూపాయలైనా వంటగదులకు ఇవ్వకుండా, వంటగది నిర్మాణం అసాధ్యమైన విషయం. కానీ పేరుకు రూ.70వేలు, రూ.60వేలు ఇచ్చి వదిలేశారు. అసలు ఇప్పటివరకూ వీటికి సంబంధించి మంజూరు ఇచ్చినవి ఎన్ని, పూర్తి అయినవి ఎన్ని, పూర్తి కాకపోవడానికి గల కారణాలు ఏమిటి? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఈ అంశాలను కూడా వివరించవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, పాఠశాలలో వంట వండే వాళ్ళకు బిల్లులు లేటుగా వస్తున్నాయి. రెండవది – ఇచ్చేదే తక్కువ డబ్బులు. వంటపాత్రలు వాళ్ళనే కొనుక్కోమని చెబుతున్నారు. మనం వాళ్ళకి వంటపాత్రలకి సంబంధించి డబ్బులు ఇస్తున్నామా! లేకపోతే ఇస్తున్న డబ్బులలోనే వాళ్లు పళ్ళాలు కానీ, గ్లాసులు కానీ కొనుక్కోవాలా? ఈ విషయాలను తెలియపరచవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదులో నేను చూసిన మేరకు, ఛారిటబుల్ ట్రస్టు ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుంటే, పిల్లలు తక్కువగా ఉంటున్నారు. అదే సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా ఈ పథకాన్ని ప్రవేశపెడితే పిల్లలు ఎక్కువగా వస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ఏమైనా గమనించిందా? గమనిస్తే వీటిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, గతంలో కూడా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి చర్చకు వచ్చిన మాట వాస్తవం. సూటిగా చెప్పాలంటే, విద్యాశాఖ ఈ కార్యక్రమాలను నిర్వహించలేదు. సివిల్ సప్లైస్‌తోను, మధ్యాహ్నభోజన పథకానికి సంబంధించిన పొదుపు గ్రూపులతోను, మొదలైన వాటితో ముడిపడి ఉందని చెప్పారు. భారతదేశంలో అత్యంత సమర్థవంతంగా ఈ పథకాన్ని అమలు జరుపుతున్నటువంటి తమిళనాడులో రూరల్ డెవలప్‌మెంట్ వాళ్ళకు అప్పచెప్పారు. అటువంటి ఆలోచన ఏదైనా మన ప్రభుత్వం చేస్తే, ఈ పథకం ఒక కొలిక్కి వస్తుంది తప్ప, లేకపోతే రాదు. దీనిని ఆలోచిస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మ. 12.30

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, ఉన్నత పాఠశాలల్లో డ్రింకింగ్ వాటర్ లేకపోవడం వలన మిడ్‌డే మీల్స్ పథకానికి ఆటంకం కలుగుతున్నది. దీనికోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చాలామంది మాట్లాడారు. ముఖ్యంగా బాల సుబ్రహ్మణ్యంగారు ఒక ప్రశ్న లేవనెత్తారు. తమిళనాడు మోడల్ అయితే బాగుంటుందని అన్నారు. వారు చెప్పింది వ్యాలీడ్ పాయింట్. తమిళనాడు మోడల్ స్టడీ చేసేందుకు మా అధికారులను పంపుతాము. అవసరం అయితే ఎంఎల్‌సిలను కూడా ఇన్‌వాల్వ్ చేసి వారి సలహాలు ఇన్‌పుట్ చేసుకోడానికి మాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు మాట్లాడిన సభ్యులంతా చాలావరకు టీచర్స్‌గా ఉన్నవారే. ఈ స్కీము పారదర్శకంగా పని చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలియజేస్తూ, ఇందుకు సంబంధించి మీ సలహాలు సూచనలు పాటిస్తాము. మన వీరభద్ర రావుగారు పెండింగ్ బిల్స్ గురించి అడిగారు. అవన్నీ కూడా మ్యాగ్జిమం క్లియర్ చేశాము. వచ్చే పదిరోజులలో, ఇప్పటివరకు ఉన్న పెండింగ్ బిల్స్ క్లియర్ చేయడం జరుగుతుందనిగౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. కేంద్రప్రభుత్వం నుండి రావలసిన నిధులు మనం యుటిలైజేషన్ సర్టిఫికెట్ పంపకపోవడం

వలన రాలేదని గౌరవసభ్యులు అనుకుంటున్నారు. పంపాము. దానికి సంబంధించి రిలీజ్ వచ్చింది. 26.2.10 నాడు రూ. 99 కోట్లు రిలీజ్ చేసినట్లుగా కేంద్రప్రభుత్వం నుండి సమాచారం వచ్చింది. కేంద్రప్రభుత్వం నుండి రావలసిన నిధులు తప్పకుండా రాబట్టడం జరుగుతుంది. కిచెన్‌షెడ్స్ గురించి 2006-07, 2007-08, 2009-10 లకు రూ. 303.16 కోట్లు రిలీజ్ చేయగా, రూ.19.15 కోట్లు ఖర్చుచేశాము. మిగిలిన దానికి ప్రాక్టికల్ సమస్యలు ఉన్నాయి. వాటిపైన స్టడీ చేస్తున్నాము. ఎలా ఉపయోగించుకోవాలనేది స్టడీ చేస్తున్నామని తెలియజేస్తున్నాము. మిడ్‌డే మీల్స్ స్కీము వలన చాలా ఉపయోగం కలుగుతుంది. పాఠశాల ఎన్‌రోల్‌మెంట్ పెరిగింది. ఇతర పెద్దలు, ఇక్కడ అనుభవం ఉన్న టీచర్లు వారందరికీ తెలుసు. ఇంకా ట్రాన్స్‌పరెంట్‌గా పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా చేయడానికి రాష్ట్రప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తుంది. ఇంప్లిమెంట్ చేయడానికి ఇతర సూచనలు, సభ్యుల సూచనలతో పాటు అధికారులను ఇతర రాష్ట్రాలకు పంపి, వారు ఇచ్చిన రిపోర్టులను కూడా క్రోడీకరించుకుని బెస్ట్ కార్యక్రమంగా మన రాష్ట్రంలో అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పారు. రూ.3030.16 కోట్లు కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన నిధులు. ఇందులో రూ.19.15 కోట్లు ఖర్చయింది. మిగిలింది ఇంకా ఎప్పటికి ఖర్చుచేస్తారు? కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బులు కూడా ఖర్చుపెట్టలేని హీనస్థితిలో ఈ ప్రభుత్వం ఉందా? దానికి కారణం ఏమిటి? ఈ సంవత్సరం మనం ఈ రూ.303 కోట్లు ఖర్చుచేయకపోతే, వచ్చే సంవత్సరం కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తుందా? మనం ఖర్చుచేసి యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇస్తే నే, నిధులు రావడం కష్టంగా ఉన్న పరిస్థితిలో, ఇచ్చిన డబ్బులు ఎందుకు ఖర్చుచేయలేదు? మధ్యాహ్న భోజనంతో పాటు వారికి కావలసిన ఇతర వసతులు అందుతున్నాయా లేదా అనేది మనం స్వయంగా వెళ్లి చూచివస్తున్నాము. గౌరవ రాజశేఖర రెడ్డిగారు ఉన్నపుడు ప్రతి హాస్టల్ విజిట్ చేయండి, అక్కడ రాత్రి పడుకుని సలహాలు ఇవ్వండి అని చెబితే, మేము హాస్టల్స్‌లో పడుకుని విజిట్ చేశాము. మనం కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బులు కూడా ఖర్చుచేయలేని దయనీయమైన స్థితిలో ఉన్నాము. ఇది ఖర్చు పెట్టకపోవడం వలన రెండువిధాలుగా నష్టం. రేపు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులు రాకుండా ఆపివేసే ప్రమాదం ఉంది. ఇప్పుడు మటుకు కారణం ఏమిటి? ఎందుకు ఖర్చుచేయలేదు అనే విషయం చెప్పాలి ఎప్పటివరకు ఖర్చు చేస్తారు? వచ్చే సంవత్సరం నిధులు తెస్తారా? దానిపైన సమగ్రమైన చర్చ జరగాలి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, వంటశాలలు ఇప్పటివరకు ఎన్ని ఏర్పాటు చేశారు? ఇంకా ఎన్ని ఏర్పాటుచేయవలసి ఉందో తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, కాగ్ రిపోర్టును పరిగణనలోకి తీసుకోకపోతే ఎట్లా? రూ.1502 కోట్లు అని కాగ్ రిపోర్టులో ఉంది. రూ.103 కోట్లు ఖర్చుచేశారు. మిగిలింది ఎందుకు ఖర్చుచేయలేదు?

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, కాగ్ రిపోర్టు గురించి మీకు కూడా తెలుసు. రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసిన దాని ఎకౌంట్స్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం కాగ్ రిపోర్టు ఇస్తారు. ఆ రిపోర్టులో వచ్చినంతమాత్రాన మనకు రావలసిన నిధులు ఆగలేదు. యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడం వలన కేంద్రప్రభుత్వ బడ్జెట్ ఉపయోగించుకోలేమని సుబ్బారెడ్డిగారి వాదన. కిచెన్‌షెడ్స్‌కు సంబంధించి కొంత పెండింగ్ ఉన్నమాట వాస్తవం. వారు ఇచ్చిన డబ్బు అందుకు సరిపోదు. దానికి మ్యాచింగ్ ఎమౌంట్ ఇచ్చి,

నిర్మించాలనే దానికి చాలామంది కాంట్రాక్టర్లు రాకపోవడం వలన కిచెన్‌షెడ్స్ ప్రిపరేషన్ కాకపోవడం తో స్పెండ్ చేయలేకపోయాము తప్ప ఇంకేమీ సమస్య లేదు. ఆ ఎమౌంట్ పెంచి కట్టించాల్సిన అవసరం ఉంది. దానికి మన గౌరవసభ్యులు కాగ్ రిపోర్టు వలన మాకు రావలసిన నిధులలో కోత పెడతారు అనడం సరికాదు. కాగ్ రిపోర్టు ప్రతి సంవత్సరం ఖర్చులు కేటాయింపుల దామాషా ప్రకారం సరిగా చేశారా లేదా అనే దానిపైన ఉంటుంది. అందులో అబ్జర్వేషన్స్ ఉన్న మాట వాస్తవం. వాటిని సరిచేసుకుంటున్నాము. కిచెన్‌షెడ్స్ పెంచాల్సిన అవసరం ఉంది. దానికి చర్యలు తీసుకుంటున్నాము. తప్పకుండా కిచెన్‌షెడ్స్ యుటిలైజేషన్ పెంచుకుంటాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సుబ్బారెడ్డిగారు అడిగారు . రు . 700 కోట్లు ఖర్చుచేయలేదని కాగ్ రిపోర్టులో స్పష్టంగా ఉంది . ఖర్చు పెట్టకపోవడానికి కారణం ఏమిటి ? ఇతర శాఖలకు డైవర్ట్ చేశారా ? స్పష్టంగా చెప్పండి .

శ్రీ డి మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, డైవర్షన్ చేయలేదు . అలాంటిదేమీ లేదు .

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, 23 జిల్లాల్లోని ప్రతి డిఇవో రూ.10 లక్షల వంతున మిస్‌లేనియస్ క్రింద డ్రా చేసుకున్నారనేది వాస్తవమా? ఎందుకు డ్రా చేశారు? ఎందుకు ఖర్చుచేశారు? ఈ మధ్యాహ్నభోజన నిధులు ఎంత డైవర్ట్ కాబడ్డాయి?

శ్రీ డి . మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, సుబ్బారెడ్డిగారు చెప్పినట్లుగా మిస్‌యూజ్ అయిందని తెలిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము . ఎందుకు తీసుకున్నారనేది తెలిస్తే చెప్పండి . తీసుకోడానికి కారణం ఉంటుంది, రకరకాల ఖాతాల క్రింద అవసరం ఉంటుంది . మిస్ యుటిలైజ్ చేశారు అని ప్రూవ్ ఐతే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, గవర్నమెంటే ఆడిట్ రిపోర్టు ఇస్తే, మేము చెప్పేది ఏముంటుంది? ఆడిట్ రిపోర్టులో ఉన్నదానిని చెప్పమని ఎంటే మేము చెప్పి ప్రయోజనం ఏమిటి సార్ ?

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఫలానా దాంట్లో మిస్ యుటిలైజ్ చేసుకున్నారు. ఫలానా డిఇవో ఫలానా జిల్లాలో దుర్వినియోగం చేశారని రిపోర్టు ఇవ్వండి. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, రూ. 700 కోట్లు మిస్ అయిందంటే చర్యలు ఏమిటి ? ఖర్చుపెట్టలేదని వాళ్లే చెప్పారు .

శ్రీ డి .మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, కాగ్ అబ్జర్వ్‌చేసి ఎకౌంట్స్ సరిగా యూజ్ చేయలేదని చెప్పింది . దానివలన ఇబ్బంది ఏమిటి ?

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, కాగ్ రూ. 700 కోట్లు ఖర్చుచేయలేదని చెప్పారు. ఎందుకు ఖర్చుచేయలేదని అడిగారు. వచ్చినదానిని దేనికి ఖర్చుచేశారు? చెప్పండి.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, మీద్వారా వీరభద్ర రావుగారికి తెలియజేస్తున్నాను. కిచెన్‌షెడ్స్, ఇతరవాటికి కేటాయించిన నిధులు సరిగా వాడుకోలేదని కాగ్ రిపోర్టులో ఉన్నమాట వాస్తవం. దానికే చెప్పాను. కిచెన్‌షెడ్స్‌కు రూ.19.15 కోట్లు వాడాము. మిగిలింది వాడలేదు. దానికి సమగ్రమైన ప్రణాళిక తయారుచేస్తున్నామని తెలియజేస్తున్నాను. కొన్ని అబ్జర్వేషన్స్ కాగ్ రిపోర్టులో వచ్చాయి. దానిని మేము సవరించుకుని మరింత ట్రాన్స్‌పరెంట్‌గా ముందుకు వెళ్లి ఈ సంవత్సరం ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంది. రూ. 700 కోట్లను మొత్తం ఎందుకు వినియోగించలేకపోయాము అనే దానికి సరిగా సమాధానం చెప్పలేకపోతున్నారు. డబ్బు ఉందా లేదా? ఏమయింది? ఎక్కడకు వెళ్లిందనేది చెప్పాలి కదా? మీ సమాధానం చెప్పండి. మీ డిపార్ట్‌మెంట్‌లో మీరు ఎప్పుడూ రెవ్యూ చేయలేదా? మీకు బాధ్యత ఉంది. ఈరోజు చెప్పలేకపోతే, రేపు సరైన సమాచారం తెప్పించుకుని చెప్పమనండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : రేపటికి పోస్ట్‌పోన్ చేద్దాము.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, కాగ్ రిపోర్టు తమ దగ్గర పెడతాను. ఎట్లా యుటిలైజ్ చేసుకున్నదీ చెపుతాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : కాగ్ రిపోర్టుతో పాటు వారి తాలూకు ఎక్స్‌ప్లనేషన్, వారు సెంట్రల్ గవర్నమెంట్‌కు ఏమి ఇచ్చారనేది కూడా ఛైర్మన్‌గారి ముందు పెడతారా?

12.40

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, కిచెన్ షెడ్‌లు చిన్న గదులుగా వున్నాయి. దానిని పెద్దవి చేయాలి.

శ్రీ పోచిరెడ్డి సుబ్బా రెడ్డి: అధ్యక్షా, కాగ్ రిపోర్టు మాకు ఎందుకు సార్? అన్ని రిపోర్ట్స్ ముందు పెట్టండి.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు: అధ్యక్షా, కాగ్ రిపోర్టు దానికి సంబంధించిన అకౌంట్స్, యుటిలైజేషన్ మొత్తం కూడా తమరి దగ్గర పెడతాము. దానిని మీరు చూడవచ్చు.

<u>అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుట</u>

MR. CHAIRMAN: Now the Hon'ble Minister for Mines and Geology will make a statement on the notice given under Rule 70 Notice No. 140 by Sri Jupudi Prabhakar Rao, MLC and ohters regarding "death of 30 workers at Chimakurthy Mines"

**70 వ నిబంధన కింద ప్రకాశం జిల్లాలోని చీమకుర్తి గని కార్మికుల మృతిని గురించి**

**శ్రీ బి. శ్రీనివాసరెడ్డి (గనులు, భూగర్భ శాఖ మంత్రి) :**

e A3

**"చీమకుర్తి గనులలో 30 మంది కార్మికుల మృతి"కి సంబంధించి శాసనపరిషత్తు నియమావళిలోని 70వ నియమం క్రింద, ఎంఎల్‌సి శ్రీ జూపూడి ప్రభాకరరావు, మరియు ఇతరులు ఇచ్చిన నెం. 140 నోటీసుకు సమాధానంగా గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు చేయు వివరణ.**

1. ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, ఆర్.ఎల్.పురం గ్రామంలో మెస్సర్స్ హంస మినరల్స్, ఎక్స్‌పోర్ట్స్‌కు లీజుకిచ్చిన గ్రానైట్ క్వారీలో 25-2-2010 తేదీన సాయంత్రం 6.30-7.00 గంటల మధ్య దురదృష్టకరమైన ప్రమాదం సంభవించిందని భాదాతప్త హృదయంతో విన్నవించుకొంటున్నాను.

2. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం, ఆర్ఎల్‌పురం గ్రామంలోని సర్వే నెం. 64/1, 66/2 లలోని 2.309 హెక్టార్ల పై బడి గల విస్తీర్ణాన్ని 20 సంవత్సరాల కాలానికి అంటే 27-11-1991 నుంచి 26-11-2011 వరకు బ్లాక్ గ్యాలెక్సీ గ్రానైటు కోసం మెస్సర్స్ హంస మినరల్స్, ఎక్స్‌పోర్ట్సుకు క్వారీ లీజును మంజూరు చేయడం జరిగింది. అదే సంస్థ ఈ ప్రాంతానికి ఆనుకొని మరో 3 లీజులను కూడా కలిగి వుంది. ఈ లీజులన్నిటికీ కలిపి 9.377 హెక్టార్ల విస్తీర్ణంతో వుంది.

3. మెస్సర్స్ హంస మినరల్స్, ఎక్స్‌పోర్ట్స్ కేంద్ర ప్రభుత్వం శాసనం చేసిన 1952, గనుల చట్టం, 1955 గనుల నియమావళిలోని నిబంధనల క్రింద ఫస్ట్ క్లాస్ మైన్స్ మేనేజరు అయిన శ్రీ ఎ. బాలకృష్ణా రెడ్డి గారి పర్యవేక్షణ క్రింద ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను నిర్వహిస్తున్నది.

4. మైనింగ్ కార్యకలాపాలను కౌలుదారు సాధారణంగా ఉదయం 8.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సాధారణ షిఫ్టులో నిర్వహిస్తారు. అంతేగాక, అత్యవసరం అయినపుడు, సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు రెండవ షిఫ్టులో మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తారు.

-2-

5. పై గనిలో 25-2-2010 తేదీన సాయంత్రం 6.30 - 7.00 గంటల మధ్య క్వారీకి తూర్పు వైపున 30 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పు, 40 మీటర్ల పైబడి లోతు గల క్వారీ గోడ విరిగి పడిపోవడం వల్ల ప్రమాదం సంభవించింది. పడిపోయిన మొత్తం పరిమాణాన్ని 36,000 టన్నులు ఉంటుందని లెక్కకట్టడమయింది. క్వారీ స్థలాన్ని పరిశీలించగా, నిలువైన ఉమ్మడిగా వున్న సమతలం కొద్దిగా ఆగ్నేయ దిశగా క్రుంగిపోయి వుంది. గని గోడ వాలు వెంబడి కూలిన శిధిలాలు గనిలో అపరిమిత పరిమాణంలో దుమ్ముధూళిని ఏర్పాటు చేశాయి. ప్రమాదం జరిగిన తరువాత దానిని తొలగించడానికి సుమారు 45 నిమిషాల సమయం పట్టింది.

6. ప్రమాదం సమయంలో 3 పొక్లెయిన్స్‌తో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయి. యంత్రాల ఆపరేటర్లతో సహా 16 మంది కార్మికులు గని అడుగు భాగాన పని చేస్తున్నారు. మైన్ గోడ నుండి ఆకస్మాత్తుగా శిధిలాలు కుప్పకూలి పోవడంవల్ల అక్కడికక్కడే 14 మంది వ్యక్తులు మరణించి[illegible] ఇద్దరు వ్యక్తులు గాయపడడం జరిగింది. గాయపడ్డ వ్యక్తులను ప్రసిద్ధ ఆసుపత్రులలో చేర్చడమయింది.

7. శిధిలాలను తొలగించడం కోసం అవసరమయిన చర్య తీసుకోవడానికి జిల్లా కలెక్టరు, తదితర అధికారులు తక్షణమే సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. రెస్క్యూ అపరేషన్లలో సహాయ పడడం కోసం 100 మంది కానిస్టేబుళ్ళతోపాటు పోలీసు అధికారులను నియోగించడమయినది.

8. 25-02-2010 తేదీన రాత్రి సుమారు 9 గంటలకు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు జిల్లా అధికారులను సంప్రదించి, పరిస్థితిని సమీక్షించారు. రెస్క్యూ అపరేషన్లను పర్యవేక్షించడానికి సంఘటన స్థలానికి వెంటనే వెళ్ళవలసిందిగా ఆయన నన్ను ఆదేశించారు. ఆ ప్రకారంగా, నేను గనులు, భూగర్భ శాఖ డైరెక్టరుతో కలిసి 26-2-2010 తేదీన ఉదయం 10 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకోగలిగాను. గనులు, భూగర్భ శాఖ, గనుల

-3-

భద్రతకు సంబంధించిన ఇతర సీనియరు అధికార్లతో నేను, జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు పరిస్థితులను సమీక్షించాము. సంఘటన స్థలంలో రెండు పోక్లెయిన్లు, ఒక వైర్ రంపం కట్టింగ్ మిషను, ఒక స్లాటర్, రెండు కంప్రెసర్లు ఆపరేషనులో వున్నాయని ప్రాథమిక నిర్ధారణ తెలియజేసింది. సుమారు 37,000 ~~36,000~~ టన్నులు గల శిధిలాలు పడిపోవడం వల్ల ఏదీ కనబడలేదు. సంఘటన స్థలంలో మొత్తం 16 మంది వ్యక్తులు పని చేస్తున్నారని, వారిలో ఇద్దరు వ్యక్తులు గాయాలతో తప్పించుకున్నారని, అక్కడ రెండు మృత దేహాలను కనుగొనడమయిందని విచారణలో తెలిసింది. అక్కడికక్కడే 14 మంది వ్యక్తులు చనిపోయినట్లు అంచనా వేయడమయింది.

9. ఇంకా పెద్ద గుండ్రాయి వ్రేళ్ళాడకుండా వుండేటట్టు చూడటానికి శిధిలాలను తొలగించడానికి ముందే చుట్టుప్రక్కల ప్రాంతాల తనిఖీని తాము చేపట్టడమవుతుందని కేంద్ర ప్రభుత్వ గనుల భద్రత డైరెక్టరు తెలియజేశారు. వారు 26-02-2010 తేదీ 2 గంటల సమయానికే లక్ష్యాన్ని పూర్తిచేయగలిగారు. నేను మరల అధికారులందరితో సమావేశాన్ని నిర్వహించాను. శిధిలాల క్రింద ఎవరు బ్రతికి వుండే అవకాశం లేదని ధృడీకరించుకున్న తరువాత ఆపరేషనును ఆరంభించాలని నిర్ణయించడమయింది. 10 టన్నుల నుంచి 15 టన్నుల వరకు బరువు వున్నట్టి విడి గుండ్రాళ్ళను బ్లాస్టింగు చేయడం ద్వారా మిగిలిన మృత దేహాలను వెలికి తీయడానికి శిధిలాల తొలగింపు ఆపరేషన్లను చేపట్టడవుతుందని సంఘటన స్థలం నుండి శిధిలాల తొలగింపును ఆరంభించడమవుతుందని కేంద్ర ప్రభుత్వ గనుల భద్రత డైరెక్టరు తెలియజేశారు. ఆ ప్రకారంగా మధ్యాహ్నం 2.30 గంటలకు పనిని ప్రారంభించడమయింది. మరల సాయంత్రం సుమారు 7.30 గంటలకు నేను, గౌరవ రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయిన శ్రీ ఎస్. విజయరామరాజు కలసి సంఘటనా స్థలాన్ని సందర్శించాం. వెలికితీత పనులు జరుగుతున్నాయి. 26-2-2010 తేదీ అర్ధ రాత్రి సమయంలో మరో మృత దేహాన్ని శిధిలాల నుండి వెలికితీయడమయింది. 27-2-2010 తేదీన ఇంకొక మృత దేహాన్ని శిధిలాల నుండి వెలికి తీయడమయింది. పని ఇంకా జరుగుతున్నది. ప్రస్తుతం గనుల భద్రత శాఖ డైరెక్టరు, గనులు, భూగర్భ శాఖ డైరెక్టరు పర్యవేక్షణ క్రింద శిధిలాల తొలగింపు కోసం 7 పోక్లెయిన్లను, 10 జాక్ హామర్లను,

3 టామారాక్స్‌లు, 2క్యాటర్ ఫిల్లర్లు, 100 మంది వ్యక్తులను నియోగించడమయింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడు చెందిన రెస్క్యూ బృందాలు కూడా ఈ ఆపరేషన్‌లో వున్నాయి. నేను ఇప్పుడు చదివిన సమయం వరకు 13 ~~ఇంత వరకు 1-3-2010 తేదీ సాయంకాలం 5.00 గంటల వరకు 11~~ మృతదేహాలను వెలికి తీయడమయినది.

10. దుర్ఘటనకు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ బాధ్యులైన ఈ క్రింద తెలియజేసిన వ్యక్తులపై చర్య తీసుకోవలసిందిగా కోరుతూ చీమకుర్తి తాసిల్దారు ఈ సంఘటనపై చీమకుర్తి స్టేషను హౌస్ ఆఫీసరు వద్ద 25-2-10 తేదీ గల ఆర్‌సిడి/74/2010 నెంబరులో ఒక రాతపూర్వక పిర్యాధును ఇచ్చారు.

1) శ్రీ వారణాసి విక్రమ్ రెడ్డి, హంస మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడు, మేనేజింగు డైరెక్టరు, యజమాని.
2) శ్రీ వనికిరెడ్డి సురేంద్రనాథ్‌రెడ్డి, హంస మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు
3) శ్రీ నాగా చంద్ర శేఖర్ రెడ్డి, హంస మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజరు
4) శ్రీ అల్ల బాలకృష్ణారెడ్డి, హంస మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడు, గనుల మేనేజరు
5) M. శ్రీనివాసరావు, Asst Manager.

11. పోలీసులు శ్రీ ఎ. బాలకృష్ణా రెడ్డి, మొదటి తరగతి గనుల మేనేజరు, శ్రీ M. శ్రీనివాస రావు, అసిస్టెంట్ మేనేజరును అరెస్టు చేశారు. ~~చంద్రా రెడ్డి లయజన్ ఆఫీసరును అరెస్టు చేశారు~~. నియమాల ప్రకారం వారిని ప్రాసిక్యూట్ చేయడమవుతుంది. తదుపరి, వాస్తవాలను తెలుసుకోవడానికి ఒక విచారణను నిర్వహించడమవుతుంది. ఈ సంఘటనకు బాధ్యులైన వ్యక్తులందరిపై చర్య తీసుకోవడమవుతుంది. మరియు శ్రీ చంద్రా రెడ్డి, లయిజన్ ఆఫీసరును కస్టడీలోకి తీసుకోవడము జరిగింది.

-5-

## 12. వివిధ చట్టపరమైన నిబంధనలకు సంబంధించి వివరాలు

లీజు గ్రాంటు చేయడానికి రెగ్యులేషను, రాయల్టీ వసూలు చేయడం వంటి వాటికి సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం 1966 ఎపిఎంఎంసి నియమావళిని అమలు పరుస్తున్నది. కార్మికుల క్రమబద్ధీకరణ, గనులలో భద్రతకు సంబంధించి 1955 గనుల నియమావళిని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అది అర్హత గల వ్యక్తుల నియమాకం, గని కార్మికుల భద్రత, వంటి అన్ని విషయాలను నిర్వహిస్తుంది. అంతేకాక, 1961 మెటల్లీఫెరస్ గనుల రెగ్యులేషన్ల క్రింద ఇది ప్రత్యేకించి భద్రతా ప్రమాణాలను పరిరక్షిస్తుంది. గనుల చట్టం, మెటల్లీఫెరస్ గనుల రెగ్యులేషన్ల నియంత్రణ, పర్యవేక్షణ కోసం, గనుల భద్రత డైరెక్టరు జనరలును కేంద్రప్రభుత్వం నియమించింది. ఆయన ప్రధాన కార్యస్థానం ధన్‌బాద్‌లో ఉంది. గనుల భద్రత డైరెక్టరు ఆంధ్రప్రదేశ్‌కు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఆయన దక్షిణ జోను ఆధ్వర్యంలో పనిచేస్తారు. ప్రకాశం జిల్లా, నెల్లూరులోని గనుల భద్రత డిప్యూటీ డైరెక్టరు నియంత్రణ క్రిందకు వస్తుంది. ఆయన తన సిబ్బందితో గనులలో భద్రతా ప్రమాణాలను పర్యవేక్షిస్తారు. ప్రస్తుతం గనుల భద్రత డైరెక్టరు రెస్క్యూ ఆపరేషన్లను పర్యవేక్షిస్తున్నారు. త్వరలోనే తాను సంఘటన పై సవివరమైన నివేదికను సమర్పిస్తానని తెలియజేశారు. సంబంధిత నియమావళి ప్రకారం అవసరమయిన చర్య తీసుకోవడానికి ఆయన హామీ ఇచ్చారు.

13. శిధిలాలను తొలగించే ఆపరేషన్లను పర్యవేక్షించి, త్వరితగతం చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ లిమిటెడు వైస్-చైర్మను, మేనేజింగు డైరెక్టరును, గనులు, భూగర్భ శాఖ డైరెక్టరు కార్యాలయంలోని జాయింటు డైరెక్టరును ఆర్.ఎల్. పురానికి పంపడమయినది.

14. గనుల భద్రతా డైరెక్టరు సిఫార్సులపై రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్య తీసుకుంటుంది.

-6-

-6-

15. కార్మికులకు చెల్లించదగు పరిహారం విషయానికి సంబంధించి, దానిని కార్మికుల నష్ట పరిహార చట్టం క్రింద నిర్వహించడమవుతుంది. మృతులకు, గాయపడ్డ వ్యక్తులకు చెల్లించదగు నష్ట పరిహార మొత్తాన్ని నష్టపరిహార కమీషనరు లెక్క కడతారు.

16. ఈ ప్రాంతంలో అన్ని గనులను తనిఖీ చేసి నివేదికను సమర్పించడం కోసం కేంద్ర ప్రభుత్వ గనుల భద్రతా శాఖ, కేంద్ర ప్రభుత్వ భారత గనుల బ్యూరో, గనులు, భూగర్భ శాఖ, రెవిన్యూ శాఖల ప్రతినిధులతోకూడిన ఒక ఉన్నతాధికార కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనల ప్రకారం ఆపరేటు చేయడానికి భద్రత లేని గనులను, భద్రత పని నిర్వహణా పరిస్థితులకు తీసుకొని వచ్చేంతవరకు వాటిని మూసివేయడమవుతుంది.

17. గని యజమాని ఒక్కొక్క మృతునికి ఎక్స్‌గ్రేషియాగా రూ. 6 లక్షలను, గనుల యజమానుల సంఘం రూ. 2.00 లక్షలను చెల్లించడానికి హామీ ఇవ్వడమయింది. దీనితోపాటు, కార్మిక చట్టాలలోని నిబంధనల ప్రకారం పరిహారాన్ని నెలా పదిహేను రోజుల లోపల చెల్లించడమవుతుంది. ఒక్కొక్క మృతుని కుటుంబం అన్ని కలిపి సుమారు రూ. 11.00 లక్షల మొత్తాన్ని పొందుతుంది.

18. ప్రమాదం జరిగిన ప్రాంతంలో, 1961, మెటల్లీఫెర్రస్ గనుల రెగ్యులేషన్ల లోని 106 నియమం క్రింద క్వారీ ఆపరేషన్లను నిషేధిస్తూ, నెల్లూరులోని గనుల భద్రత డిప్యూటీ డైరెక్టరు 26-2-2010 తేదీన ఉత్తరువులను జారీ చేశారు.

బాలినేని శ్రీనివాస రెడ్డి,
గనులు, భూగర్భ, చేనేత,
జౌళి, స్పిన్నింగు మిల్లుల శాఖ మంత్రి

మ. 12.50

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ప్రకాశం జిల్లా చీమకుర్తిలో జరగిన ఘోర ప్రమాద సంఘటనలో చనిపోయిన వ్యక్తులు, వారి కుటుంబానికి తీరని లోటని తెలియజేస్తున్నాను. మంత్రిగారు ఇచ్చిన సమాధాన పత్రాన్ని చూస్తే, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు మంత్రి గారు త్వరితగతిన ఆ ప్రాంతాలను సందర్శించి రెస్క్యూ ఆపరేషన్స్‌లో ఇన్‌వాల్వు అయినట్లు తెలిసింది. నేను డి.ఆర్.సి. మీటింగ్‌కి వెళ్లి, అలాగే కేంద్ర మంత్రి శ్రీమతి పనబాక లక్ష్మి గారితో ఆ గనులను చూడ్డం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : అవన్నీ పేపర్‌లో చదివాము. క్లారిఫికేషన్ అడగండి. బడ్జెట్ డిస్కషన్ ఉంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, అక్కడి విషయాలు పరిశీలించిన తరువాత, నాకు కొన్ని విషయాలు అర్థమయ్యాయి. ప్రధానంగా, భద్రతను చూడాల్సిన అధికారులు ఎవరైతే ఉన్నారో, కేంద్ర మంత్రులు వచ్చినప్పుడు కూడా అక్కడకు రాలేదు. కేంద్ర మంత్రి గారు వస్తున్నారని మంత్రి గార్కి సంబంధించిన శాఖ వారంతా కూడా అలర్ట్‌గా ఉన్నారు. మంత్రి గారు డి.ఆర్.సి. సమావేశంలో ఉండిపోయారు. కేంద్ర మంత్రి పనబాకలక్ష్మి గారు మైన్‌కి సంబంధించిన అంశాలను ఎవరు దీన్ని చూస్తున్నారని అక్కడి వారిని అడిగితే, గంట సేపటి వరకు సంబంధిత వ్యక్తులెవ్వరూ రాలేదు. దీన్ని సభ ద్వారా రికార్డ్ చేయాల్సిందిగా కోరుతున్నాను. అక్కడున్న లోకల్ ఆర్గనైజర్స్ చాలా దారుణంగా ప్రొటెక్ట్ చేశారు. స్వయానా మంత్రి గారు వచ్చినా కూడా అక్కడ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నది సత్యం.

రెండవది, ఈ రెస్క్యూ ఆపరేషన్స్ అయిన తరువాత, అక్కడ మూడు పొక్లైనర్స్‌పై ఆ పెద్ద బండ కూలి పోవడానికి ప్రధానమైన కారణం.. చిన్న చిన్న ఏరియాలను ఎక్కువ మందికి లీజ్‌కి ఇవ్వడమని చెపుతున్నాను. విశాలమైన ప్రాంతం దొరక్క పోవడం వల్ల వారేమి చేస్తున్నారంటే, వారు ఒక బావిలాగా త్రవ్వుకోవాల్సిన దాన్ని మెట్లు మెట్లుగా స్టెప్ వదిలి త్రవ్వుకోడానికి, బదులు ఎకానమీ పాయింటాఫ్ వ్యూ లో డైరెక్టుగా నిట్ట నిలువుగా త్రవ్వడం వల్ల, ఎక్కడైనా ఏ ప్రాంతంలోనైనా ఆ లూజ్ సాయిల్ కనిపిస్తే, ఆ పెళ్ల మొత్తం విరిగి పడిపోయే ఒక ప్రమాదకరమైన ఘటన అక్కడ కనిపించింది. ఈస్ట్ ప్రాంతంలో ఏదైతే ఘటన జరిగిందని చెపుతున్నారో, అక్కడ గ్యాప్ ఏమాత్రం లేదు. నేను స్పష్టంగా చూశాను. గనులను ఎవరైతే లీజ్ కి తీసుకొన్నారో, వీరొక్కరే కాదు, ఇటువంటి వారు 60,70 మంది ఉన్నారు. ఈ లీజ్‌ని 20 సంవత్సరాలకు ఇచ్చినట్లుగా చెపుతున్నారు. ఈ లీజ్ తీసుకొన్న దొరగారు ఇప్పుడు అమెరికాలో ఉన్నారు. ఆక్కడ ఉన్న లాస్ట్ గ్రేడ్ ఎంప్లాయిని మీరు అరెస్ట్ చేశారు. ఏ సెక్షన్ క్రింద వీరిని అరెస్టు చేశారని నేను అడుగుతున్నాను. 14 మంది ప్రాణాలు పోయిన తరువాత, వారిపైన పెట్టిన సెక్షన్స్ ఏమిటి? 11 లక్షల రూపాయలను నష్ట పరిహారంగా ఇచ్చినట్లు చెపుతున్నారు. ఒక చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి అడిగితే, వారు వేదనతో 'తన ఒక కుమారుడు ఇటీవలే ఉరి వేసుకొని చనిపోయినట్లు రెండవ వాడు ఈ దుర్ఘటనలో చనిపోయినట్లు' చెప్పారు. మీకు ఏమి సహాయం కావాలని మంత్రి గారు అడిగితే 'మా బిడ్డలు మాకు రారు కాబట్టి మాకు డబ్బులు అవసరం లేదు, మేము డబ్బులు అడగడం లేదు, మా పిల్లల ప్రాణాలకు విలువ కట్టకండి' అని చెప్పారు. మనం ఎంత ఇచ్చామనేది ముఖ్యం కాదు. రెస్క్యూ ఆపరేషన్స్‌లో మంత్రి గారు చాలా ఎఫర్ట్స్ పెట్టారు. రెస్క్యూ ఆపరేషన్స్‌లో manpower involved, lot of experts involved no doubt about it. ఇవన్నీ జరగడానికి ఇది ఒక్కటే ఇన్‌సిడెంట్ కాదు. చీమకుర్తి గనులు ఉన్న ఏరియాలో ప్రతి మూడు నెలలకు ఒకసారికొంత మంది చనిపోతున్నారు. ఈ మైనింగ్ ద్వారా అక్కడ ఉన్న గ్రామాలు, వీకర్ సెక్షన్ కాలనీల వారంతా భయభ్రాంతులకు గురౌతున్నారు. ఏ గని, ఏ బాంబు ఏ టైమ్‌లో పేలుతుందో, ఎక్కడ క్రాక్స్ వస్తాయో తెలీదు. వీటన్నిటిని ప్రొటెక్ట్ చేయాల్సిన అవసరం మనపైన ఉందని తెలియజేస్తున్నాను. వీరందరికీ డబ్బులు ఒక్కటే ప్రధానం కాదు. ఆ కుటుంబాలను పరామర్శించే క్రమంలో అవసరమైతే ఆ కుటుంబానికి ఉద్యోగం గానీ, ఎవరైతే దీంట్లో ఇన్‌వాల్వు కాబడి ఉన్నారో వారిని కఠినంగా శిక్షించాలి. 2010 వరకు వారికి ఇచ్చిన లీజ్‌ని వెంటనే క్యాన్సిల్ చేయాలని మంత్రిగార్ని కోరుతున్నాను. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సేఫ్టీ మెజర్స్ తీసుకోవాలి. వీకర్ సెక్షన్స్ వారికి సరైన హామీ కూడా ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, ఆ దుర్ఘటన జరిగిన ప్రాంతానికి చంద్రబాబునాయుడు గారు, నేను, స్థానిక శాసనమండలి సభ్యులు రాఘవరావుగారు వెళ్లి చూసి రావడం జరిగింది. అది ఒక

దురదృష్టకరమైన సంఘటన. గనులకు పర్మిషన్స్ ఇస్తున్నారు. గనుల సేఫ్టీ నిమిత్తం కేంద్ర ప్రభుత్వ శాఖ ఒకటి అక్కడ ఉంది. కానీ ఆ శాఖ పర్ఫార్మెన్స్ ఎక్కడా కనిపించడం లేదు. గనులను లీజ్‌కి ఇచ్చిన తరువాత ఆ గనులను రూల్స్ ప్రకారం త్రవ్వుతున్నారా? లేదా? అలాగే, సేఫ్టీ మెజర్స్ పాటిస్తున్నారా? లేదా? అన్న విషయాలను కనీసం చెక్ చేయాల్సిన బాధ్యత ఆ శాఖపై ఉంది. కేంద్ర ప్రభుత్వంకి సంబంధించిన ఆ శాఖ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌ఛార్జీగా ఉన్నారు. నెల్లూరులో రీజనల్ డైరెక్టర్ ఉన్నారు. వీరి ఫర్ఫార్మెన్స్ కరెక్టుగా ఉంటే, ఇటువంటి దుర్ఘటనలు జరిగి ఉండే పరిస్థితి ఉండదు. స్టీప్‌గా దాన్ని త్రవ్వినట్లు కనిపిస్తోంది. అక్కడ కొంత మంది టెక్నికల్‌గా చెప్పిందేమంటే, స్టీప్‌గా త్రవ్వడం వల్ల కాకుండా, కాస్త 'వి ' షేప్‌లో పెట్టినట్లైతే బాగుండేదని కొంత మంది చెప్పారు. ఇటువంటి అంశాలను చూడాల్సిన బాధ్యత ఆ శాఖపై ఉంది. ఆ శాఖ పర్ఫార్మెన్స్ సరిగా కనిపించడం లేదు. లీజులు ఇచ్చిన తరువాత కరెక్టుగా త్రవ్వుతున్నారా? లేదా? అన్న విషయాలపై మైనింగ్ శాఖ పర్యవేక్షణ కొరవడుతోంది. అవన్నీ కూడా పద్ధతి ప్రకారం చూడాల్సిన అవసరం ఉంది. మంత్రి గారు సమాధానం ఇచ్చారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ నివేదిక ప్రకారం రేపు చర్యలు తీసుకొంటామని చెప్పారు. అసలు మైన్స్ డైరెక్టర్ పైనే చర్యలు తీసుకోవాలి. సేఫ్టీ మెజర్స్ తీసుకొనే డైరెక్టర్‌నే ఇందులో పార్టీగా చేర్పించాలి. ఆయనపైనే యాక్షన్ తీసుకోవాలి. ఆయన తప్పించుకొని మరెవరినో బాధ్యుల్ని చేసే పరిస్థితి వచ్చి, రిపోర్ట్ తయారు చేయడం ఏమిటి? ఇన్‌సిడెంట్ జరిగే వరకు ఆయన ఏనాడు కనిపించలేదు. ఇన్స్‌పెక్షన్ జరిపిన పాపాన పోలేదు. దీని గురించే కాదు. ఇంకా అనేక రకాలైన మైన్స్ రాష్ట్రంలో ఉన్నాయి. ఈ జిల్లా ముఖ్యమంత్రి గారి జిల్లా, రాష్ట్ర మంత్రి గారి జిల్లా. అక్కడ కూడా ప్రభుత్వాధికారులు సరైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడమనేది విచారకరమైన విషయం.

మిస్టర్ ఛైర్మన్ : రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రి గారిది.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇది వారి సొంత జిల్లా సార్. మంత్రి గారి జిల్లా కూడా. ముఖ్యమంత్రి గారిది ప్రకాశం జిల్లా అంటున్నారు. చీరాలలో ప్రాతినిధ్యం ఉంది. కాబట్టి, ఎక్కడ పడితే అక్కడ, ముఖ్యమంత్రిగారి జిల్లా అనే ప్రజలు అంటున్నారు. వారు, వీరు ఇచ్చింది మొత్తం రూ.11 లక్షలు ఎక్స్‌గ్రేషియా అని మంత్రి గారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియాని ఇంతవరకు అనౌన్స్ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను అనౌన్స్ చెయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం తరపున ఎంత సహాయం చెల్లించారన్న విషయాన్ని మంత్రి గారు ప్రకటన చేయాలి. ఒక్కో కుటుంబానికి కనీసం పది లక్షల రూపాయలు చెల్లించే విధంగా మంత్రి గారు ప్రకటన చేయాల్సిందిగా కోరుతున్నాను. సంబంధిత అధికారులు ఎవరైతే ఉన్నారో వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న మైన్స్ అన్నింటిపై ఈ సేఫ్టీ ప్రికాషన్స్ చూసే అధికారులు అలర్ట్‌గా పనిచేసి, లీజ్ హోల్డర్స్‌కి తగినటువంటి డైరెక్షన్స్ ఇచ్చి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

మ.1.00

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఫిబ్రవరి నెల 25వ తారీఖు నాడు ఈ యాక్సిడెంటు జరిగితే, నేను 26వ తేదీనాడు మన సభలో ఎడ్జర్నమెంటు మోషనును ఇవ్వడం జరిగింది. అప్పటికి ఇద్దరే చనిపోయారు. కాని శిధిలాల క్రింద చాలా మంది వున్నారు. పత్రికలన్నీ దాదాపు 20 మంది చనిపోయినట్లుగా వ్రాసాయి. మంత్రి గారితో నాకు పర్సనల్‌గా ఏమీ విరోధం లేదు. మంత్రి గారు అక్కడకు పర్సనల్‌గా వెళ్లి ఆపరేషన్స్ చూసి స్టేట్‌మెంట్లు ఇచ్చారు. ఎవరో ఒకరు బాధ్యులు కావాలి. ఆయన మీద వ్యక్తిగతంగా ఆరోపణ చేయడం లేదు.

నైతిక బాధ్యత గురించి చెబుతున్నాను. లాల్‌బహదూర్ శాస్త్రి గారి లాంటి మహానుభావులను చూసాము. నీలం సంజీవరెడ్డి గారి లాంటి పెద్దలను చూసాము.

హైకోర్టు ఒక కేసులో స్ట్రిక్చర్స్ పాస్ చేసినందుకు రాజీనామా చేసారు. రైల్వే యాక్సిడెంటు జరిగితే రాజీనామా చేసారు. ఒక కుంభకోణం జరిగితే, ఆర్థిక శాఖా మంత్రిగా వున్న దేశ్‌ముఖ్ గారు రాజీనామా చేసారు. Who will take up the responsibility? Even today, nobody is taking responsibility. సంఘటన జరిగి 7 రోజులు గడచిపోయింది. రోజుకు ఒకరిద్దరు చనిపోతున్నారు. ఈ ఒక్క రోజునే ఐదుగురు చనిపోయారని చెబుతున్నారు. డెబ్రిస్ ఇంకా చాలా వుంది. You did not remove it. ఇంత పెద్ద టెక్నాలజీ వుంది, సైంటిఫిక్ డవలప్‌మెంటు వుంది. కాని అక్కడ వున్న డెబ్రిస్‌ను తొలగించలేకపోతున్నారు. తియ్యడానికి వెళితే వాసన వస్తోందని చెబుతున్నారు. డెబ్రిస్ అడుగున మనుషులు వున్నారు. చాలా మంది కూలీలు పోతూ పోతూ తోడు తీసుకుపోతారట. లెక్కలలో వ్రాయని వారు ఎంతోమంది వున్నారు.

36000 టన్నుల డెబ్రిస్ పడిపోయింది. Is it a small accident? మీరు ఏమి ఆలోచిస్తున్నారు? ఇటువంటిది ఆంధ్రదేశంలో ఎప్పుడైనా జరిగిందా ? బొగ్గు గనులలో 5 టన్నులు, 10 టన్నులు పడిపోతే చూసాము. 36000 టన్నుల డెబ్రిస్ పడిపోయింది. 30 మీటర్లు పొడవు, 14 మీటర్లు వెడల్పుతో క్రింద పడిపోయింది. అంత డీప్ మైనింగు చేయడానికి ఎవరు పర్మిషను ఇచ్చారు ? Who has given permission? ఎవరు సూపర్‌వైజ్ చేసారు ? ఆ ప్రాంతంలో 100 కంపెనీలు వున్నాయని అంటున్నారు. అక్కడ అంతా ధూళి కనిపిస్తోంది. వెహికిల్స్ ఆ దారిలో వెళుతూ వుంటే, చాలా ఇబ్బందికరమైన పరిస్థితి కనిపిస్తోంది. మైన్స్ డైరక్టర్‌ను శాక్ చేయాలి. Simply they are eating away.

ఈ జాతి యొక్క ఔన్నత్యాన్ని బలి పెడుతున్నారు. వందల కోట్ల రూపాయలు లంచాలు తినేస్తున్నారు. మైలవరం, ఓబుళాపురంలలో ఏమి జరుగుతున్నాయో అందరికీ తెలుసు. ఆ విషయం గురించి ఈ సభలో తరువాత మాట్లాడతాము. అక్కడ అనేక రకాలైన అవకతవకలు జరుగుతున్నట్లుగా అనేక అభియోగాలు వున్నాయి. అయినప్పటికీ ఇంకా వ్రాస్తున్నాము, ఎంక్వైరీ చేస్తాము అంటే ఇంకెప్పుడు చేస్తారు ? నెల్లూరు జిల్లా డెప్యూటీ డైరక్టరు వున్నారు. He should be sacked immediately. He is not supervising. 14 మంది చనిపోయారు. ఇంకా కొంత మంది అక్కడే వున్నారని చెబుతున్నారు. It is a major accident. దాని గురించి ఆలోచించండి.

అట్లాగే, somebody should take moral responsibility. The concerned officer must be punished vigorously and the Government should give maximum relief to the victims. ప్రభుత్వం మాగ్జిమమ్ రిలీఫ్ ఇచ్చినప్పటికీ, పోయిన వారిని వెనుకకు తీసుకురాలేము. రూ. 2 లక్షలు ఇచ్చినా, 11 లక్షలు ఇచ్చినా, రూ.15 లక్షలు ఇచ్చినా వారు వెనుకకు రారు. మరి అందుకు బాధ్యులైన వారిని ఎందుకు అరెస్టు చేయలేదు ? పోలీసు స్టేషనులో తహసీల్దారు గారు రిపోర్టు ఇచ్చారు. ఎంతమందిని అరెస్టు చేసారు? అక్యూజ్డ్‌గా మీరు పెట్టిన వారిలో బాలకృష్ణారెడ్డిని తప్ప, మైన్స్ తరపున ఎవరినైనా చేర్చారా? కన్‌సర్న్డ్ పీపుల్‌ను మీరు ఇప్పటి దాకా అరెస్టు చేయకుండా వుండడం వల్ల they are at large వారిని పట్టుకోవాలని, శిక్షించాలని మీకు ఆలోచన లేదు. మీరు వారిని సకాలంలో పట్టుకోకపోవడం వల్ల వారు చాలా మందిని కొనేస్తున్నారు.

My request is somebody should take the moral responsibility from the Government side and the officer concerned must be punished vigorously. దీనికి కావలసిన రిలీఫ్ మెజర్స్‌ను చేపట్టి, టోటల్‌గా మైనింగ్‌ను కొంత కాలం పాటు ఆపి, సేఫ్టీ మెజర్స్ గురించి ఒక కమిటీని వేయండి, స్టడీ చేయనివ్వండి. అట్లాగే మన లాస్ 1955 లో తయారు చేసారు. కాని నేటి పరిస్థితులకు అవి సరిపోవు. అప్పుడు ఇటువంటి గ్రానైట్ ఫాక్టరీలు లేవు. ఇటువంటి ప్రమాదాలు లేవు. ఇట్లా రిజిస్టరు కాని కార్మికవర్గాలను పెట్టుకుని కంపెనీలు మైనింగు చేస్తూ వుండే అవకాశాలు అప్పుడు లేనే లేవు. ఖచ్చితంగా కమిటీ వేసి, కావలసిన ఏర్పాట్లను చేసి, దోషులను పనిష్ చేయాలి. Maximum relief should be given to the victims. మీరు రూ.20 లక్షలు ఇస్తారా ఎంత ఇస్తారనేది చూడండి.

తరువాత కన్‌సర్న్డ్ పీపుల్‌ను అరెస్టు చేసి ఈ హౌజ్‌లో రిపోర్టు ఇవ్వండి. We will be very happy. బాలినేని గారిని రిక్వస్ట్ చేస్తున్నాము. రోజూ ఫ్రెష్ ఇన్‌ఫర్మేషన్ yes we did this job అని చెప్పమనండి. మీరు వెళ్లి వచ్చారు, సంతోషమే. ఏదైనా రిజల్ట్ ఓరియంటెడ్‌గా వుండాలి. ప్రభుత్వం తరపున ఆవేదన లేదు. చనిపోయిన వారి కుటుంబాలకు మా సంతాపాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాము. ప్రభుత్వం ఇంత కంటే చురుగ్గా ఆలోచించాలి. మైనింగ్ డిపార్టుమెంటును ఓవర్‌హాల్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, జరిగిన సంఘటనలో మనం చూసినట్లయితే, ప్రభుత్వం, యజమానులు, అధికారులు, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారని నా అభిప్రాయం . ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ అంశం వుంది. వారు చెప్పింది, సాధారణంగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాధారణ షిఫ్టులు నిర్వహిస్తారు. అత్యవసరమైనపుడు సాయంత్రం 6 నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా పని చేస్తారని చెప్పారు. అత్యవసరమైనపుడు అంటే రోజూ అత్యవసరమేనా ? దానికి నియమ నిబంధనలు వున్నాయా ? అధికారలు వాటిని పాటిస్తున్నారా లేదా ? ఈ విషయం తెలియజేయాలని కోరుతున్నాను.

ఇంకొక అంశం ఏమిటంటే, ఈ ప్రమాదం ఎప్పుడు జరిగింది ? సాయంత్రం ఆరున్నర – ఏడు గంటల మధ్య అన్నారు. అత్యవసరమైన పని చేస్తున్నపుడు ఈ ప్రమాదం జరిగింది. ఇందులో సాయంత్రం ఆరున్నర – ఏడు గంటల మధ్య అన్నారు. అది రాత్రి పూట 8.30 –9 గంటల మధ్య అయి కూడా వుండవచ్చు. వారు చెప్పిందే వేదం. అయితే రాత్రిపూట ఈ ప్రమాదం జరిగిందని అధికారుల నివేదికను బట్టి మనకు అర్థమవుతోంది. అంటే, అధికారుల పాపమే దీనికంతటికీ కారణం. మరి వారి మీద ఎటువంటి చర్య తీసుకున్నారు? అపరిమితమైన పరిమాణంలో దుమ్ము, ధూళి లేచాయని ఇందులో వ్రాసారు. ఇవన్నీ చదివితే చాలా ఇబ్బందికరమైన అంశాలు చాలా వున్నాయి.

పెద్దలు ఇప్పుడే చెప్పారు. గనులు, భూగర్భ శాఖ డైరక్టరు గారు ఈ పాపాలకు బాధ్యులనని నేను అభిప్రాయపడుతున్నాను. వారి మీద చర్యలు తీసుకోవాలి. పేదవారు చనిపోయినపుడు రూ. 15 లక్షలు, రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామని అంటున్నారు. అంటే పేద వారి జీవితాలకు లక్షల రూపాయలతో వెల కట్టడమా ?

మ. 1.10

అధ్యక్షా, ఇప్పుడు మేము రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఒక ఉద్యోగం, ఇల్లు ఇవ్వాలని అంటున్నాము. అయితే ఇదేనా? భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదం జరగకుండా అధికార యంత్రాంగం ఏమి చర్యలు తీసుకుంటున్నది? భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఏమి చర్యలు తీసుకోబోతున్నారో తెలపవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం, ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా సమధానం ఇవ్వాలి. అధికారులను అరెస్ట్ చేయాలని అన్నారు. ముగ్గురిని వదిలిపెట్టారు. నాలుగవ ఆయనను పట్టుకున్నారు. అసలు బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదు? అటువంటి వారిని అరెస్ట్ చేయాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రజలు నమ్మే విధంగా సమాధానం ప్రభుత్వం చెప్పాలని కోరుతున్నాను. చనిపోయిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలి. యాజమాన్యం వారు ఇవ్వడమేకాకుండా, ప్రభుత్వమే రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఈ ఘటన జరిగిన స్థలానికి నేను వెళ్లి వచ్చాను. వాస్తవమైన స్టేట్‌మెంట్ రాలేదు. వాస్తవాలను చెప్పాలని ఉన్నాను. రెండు గనులకు అనుమతి ఇస్తే రెండు గనుల సరిహద్దుల వద్ద అటు 7 మీటర్లు, ఇటు7 మీటర్ల బఫర్ స్థలం వదలాలి. అలా వదల లేదు. ఆ స్థలంలోనే మైనింగ్ జరిగేటప్పుడు ఈ ప్రమాదం జరిగింది. రెండవ పాయింట్, సింగిల్ రాయి అయితే ప్రమాదం జరిగేది కాదు. మట్టి పొర రాయి, రాయికి మద్య ఉన్నది. ప్రమాదం జరిగిన ముందు రోజు అంటే 24వ తేది బ్లాస్ట్ చేశారు. అప్పుడు క్రాక్ వచ్చింది. ప్రమాదం జరుగుతుందని ముందుగానే కార్మికులు చెప్పారు. అయినా మేనేజ్‌మెంట్ పట్టించుకోకుండా ఆ రోజు పని ప్రారంభించారు. అందువల్ల ఇది జరగడానికి అవకాశం ఏర్పడింది. మూడవది, రెండు షిఫ్ట్‌లు మాత్రమే అని చెప్పారు. అన్ని గనుల్లో ఒకటి, రెండు తప్ప మూడు షిఫ్ట్‌లలో పని జరుగుతోంది. రెండవ షిఫ్ట్ రెగ్యులర్‌గా ఉంది తప్ప ఆ రోజు అత్యవసరంగా జరిగింది కాదు. ఒక్క సేఫ్టీ మెజర్ లేదు. హెల్మెట్, బూట్లు, మాస్క్‌లు ఇవ్వడం లేదు. స్ప్రింక్లర్స్ పెట్టి డస్ట్ రాకుండా నీరు చల్లాలి. ఒక్క మైన్‌లో కూడా ఆ ప్రయత్నం లేదు. అన్నింటికన్నా కీలకమయినది నివేదికలో లేదు. అల్ల బాలకృష్ణారెడ్డి, హంస మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ గనుల మేనేజర్‌అని అన్నారు. గనుల మేనేజ్‌మెంట్ అంటే ఆ విషయంలో క్వాలిఫైడ్ వారే ఉండాలి. అటువంటి వారు ఎక్కడా లేరు. రిటైర్ అయిన వారు ఉన్నారు. అల్ల బాలకృష్ణారెడ్డి రెటైర్ అయ్యారు. వారు ఉన్నారు తప్ప రెగ్యులర్ వారు లేరు. గనుల విషయంలో ప్రావీణ్యులైన వారు మాత్రమే ఉండాలి. అటువంటి వారు ఒక్కరూ లేరు. రెగ్యులర్‌వారు గనుల మేనేజర్‌గా ఉండాలి. ఇంత ముఖ్యమైన విషయం పట్టించుకోవడం లేదు. గనులు మన రాష్ట్రంలో ఉన్నాయి. ప్రజలు మన వారు. కేంద్రంవారి చట్టాలు ఉన్నాయి. అవసరమయితే ప్రత్యేకంగా గనులకు సంబంధించి చట్టం చేసి మన అదుపు ఉండేలా చేయమనండి. చీమకుర్తి అని కాదు. అక్కడ 30 గనులు ఉన్నాయి. అన్నింటిలో పరిస్థితిని చర్చించాలి. నష్టపరిహారానికి మంత్రిగారు చెప్పిన స్టేట్‌మెంట్ ఆశ్చర్యంగా ఉంది ఎక్కడో కాలువలు కొట్టుకుపోయినప్పుడు, పడవలు మునిగినప్పుడు నష్ట పరిహారం ఇచ్చే మన ప్రభుత్వం కోట్లాది రూపాయల సెస్ వసూలు చేసే మన ప్రభుత్వం ఈ గనుల్లో వచ్చే సంపదకి మూల కారకులు కార్మికులు చనిపోతే నష్టపరిహారం గురించి ఇలా చెప్పడం బాగాలేదు. ప్రైవేట్ వారి నుండి సీనరేజ్ వస్తుంది. కార్మికులు చనిపోతూ ఉంటే రూ.10 లక్షలు, రూ.15 లక్షలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం రూ.15 లక్షలు ఇవ్వాలని కోరుతున్నాను. వారికి దిన కూలి రూ.150, రూ.200లు ఇస్తున్నారు. శాశ్వతంగా వారి కుటుంబంలో ఒక్కరికైనా ఉద్యోగం ఇవ్వాలి. ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, నేనూ ఆ జిల్లావాడినే. నాకూ మాట్లాడడానికి అవకాశం ఇప్పించండి.....

MR.CHAIRMAN: Balasubrahmanyam garu, your name is not mentioned in the list. Shall I go by list or not?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మా నియోజకవర్గానికి సంబంధించింది. నేను మాట్లాడాలి. నాకు రెండు నిమిషాలు సమయం కేటాయించండి.

మిస్టర్ ఛైర్మన్: మీ పేరు ఇందులో లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ సమయంలో నేను పూర్తి చేసేవాడిని. అధ్యక్షా, దాదాపు 10 ఇన్సిడెంట్స్ ఫిబ్రవరి నెలలో జరిగాయి. తీవ్రమైన గాయాలతో కార్మికులు ఇబ్బంది పడ్డారు. పెద్ద సంఘటన ఇప్పుడు జరిగింది కాబట్టి అది చిన్న ఇన్సిడెంట్ అయింది. ఫిబ్రవరి నెలలో ఇద్దరు చనిపోయారు. దీని సంగతి ప్రస్తావన కాలేదు. సీరియస్ ఇష్యూ అయినప్పుడు డిస్కస్ చేయడం జరుగుతోంది కానీ, రోజువారీగా గాయాలయి, వికలాంగులు అవుతున్నారు. చాలా జరుగుతూ ఉన్నాయి. గనులలో వెళ్లేటప్పుడు వారి పేర్లు నమోదు చేసుకొనే రిజిష్టర్ మెయిన్‌టైన్ చేస్తారు. అందులో పుట్టు మచ్చలతో సహా వ్రాస్తారు. అటువంటిది ఏమీ లేదు. ఐటెంటి కార్డ్స్ ఉండాలి. అంటే లోపల వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదుకదా! ఎవరనేది తెలియదు. బెంచ్ కటింగ్ పనులు కాకుండా స్ట్రయిట్ కటింగ్ చేయడానికి అనుమతి ఎవరు ఇచ్చారు? ఎవరూ ఇవ్వలేదు. 2007లో ఈ క్వారీలో డంప ఆపరేటర్ రాంమోహన్‌రెడ్డి చనిపోయారు. ఆయనకు రూ.10 లక్షలు ఆ రోజు నష్టపరిహారం యాజమాన్యం చెల్లించడం జరిగింది. ఆ రోజు రూ.10 లక్షలు యాజమాన్యంవారు చెల్లించారు. ఇప్పుడు ఇద్దరూ కలిసి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వడం ఏమిటి? ఇంత పెద్ద ప్రమాదం జరుగుతూ ఉంటే ప్రభుత్వం ఇవ్వాలి. ఏ రూపంగా చూసినా రూ.15 లక్షలకు తక్కువ ఇవ్వడానికి వీలు లేదు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) : 2004కి ముందు కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో ఇదే మంత్రి కన్నా లక్ష్మీనారాయణగారు లేబర్ మినిస్టర్‌గా ఉన్న రోజుల్లో అనేకసార్లు ఫైల్ దగ్గరకు వెళితే, వారు రిజెక్ట్ చేయడం జరిగింది. లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఇన్స్‌పెక్షన్ పవర్స్ ఉండేవి. 2002లో ఆ రోజు ఉన్న ప్రభుత్వం ఉత్తర్వు నెం:40, 33 ద్వారా లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు ముందుగా నోటీస్ ఇవ్వకుండా ఏ ఎస్టాబ్లిష్‌మెంట్, ఏ ఫ్యాక్టరీ గాని ఇన్స్‌పెక్ట్ చేయడానికి వీలు లేదని ఉత్తర్వు ఇచ్చారు. అందువల్ల ఇది అన్నింటికి, మైన్సే కాకుండా అర్గనైజ్డ్, అనార్గనైజ్డ్ అన్ని సెక్టార్‌లలో కూడా లేబర్ డిపార్ట్‌మెంట్ రిజిస్టర్ లేదు. దాని వల్ల ప్రావిడెంట్ ఫండ్ లేదు. సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉన్న మైనింగ్ వర్కర్స్ లేబర్ వెల్‌ఫేర్ ఫండ్‌లో అనేక రాయితీలు ఉన్నాయి. కాని అక్కడ ఐడెంటిటి కార్డ్స్ లేవు. వీటన్నింటికి మూల కారణం. ఆ ఉత్తర్వులు వాటిని రద్దు చేయించడానికి కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వంలో గతంలో వినోద్‌గారు ఇదే సభలో హామీ ఇచ్చారు. ఉత్తర్వు నెం: 40, 33 రద్దు కాలేదు. ప్రభుత్వం వెంటనే వాటిని రద్దు చేస్తుందా లేదా?

(అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః హామీ ఇచ్చి రద్దు చేయలేదు.

శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి : సభ్యులు జూపూడి ప్రభాకరరావుగారు చెప్పినట్లుగా కేంద్ర మంత్రిగారు పనబాక లక్ష్మిగారు వచ్చినప్పుడు రిస్క్ ఆపరేషన్స్ జరుగుతున్నప్పుడు మైన్స్ వారు అక్కడ పనులలో ఉన్నారని నాకు తెలిసింది. ఎంక్వయిరీ చేయడం జరిగింది. రిస్క్ ఆపరేషన్స్‌లో ఉన్నాం కాబట్టి కొంచెం ఆలస్యం అయిందని అన్నారు. మేము దాని మీద చర్యలు తీసుకుంటున్నాము. ప్రక్కనే ఉన్న గుడిసెల విషయం చెప్పారు. గుడిసెలు తీసివేయించి వారికి వేరే చోట ఇళ్లు కట్టించే ఏర్పాటు చేయడం జరుగుతుంది. దాడి వీరభద్రరావుగారు అడిగారు. మైన్స్ వారి వల్ల జరిగింది, వారి మీద ఎంక్వయిరీ వేయమని అన్నారు. సభ్యుల సూచన మేరకు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

మ.1.20

అధ్యక్షా, ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా ఏమీ ఇవ్వడం లేదనీ, ఆ మొత్తాన్ని గనుల యజమానుల ద్వారా, మైనింగ్ అసోసియేషన్ ద్వారా ఇప్పిస్తున్నారని గౌరవ సభ్యులు అనడం జరిగింది. అధ్యక్షా, చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులను ఏదో విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది. గనుల యజమానులు మైనింగ్ ద్వారా కోట్లు, కోట్లు సంపాదిస్తున్నారు కాబట్టి నష్టపరిహారం వాళ్ల దగ్గర నుండి ఇప్పించడంలో తప్పు లేదనేది ప్రభుత్వ భావన. అవ సరమైనప్పుడు ప్రభుత్వపరంగా ఆదుకునే ఏర్పాటు తప్పకుండా చేస్తామని తెలియచేస్తున్నాను. దాదాపు రూ.12లక్షలు ఎక్స్‌గ్రేషియాగా ఇప్పించడం జరిగింది. అలాగే, సేఫ్టీ మైనింగ్ విషయంలో చాలా అవకతవకలు జరిగాయని గౌరవ సభ్యులు అన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఆరుగురు సభ్యులతో ఒక హై-పవర్ కమిటీని ఏర్పాటుచేయబోతుంది. ఈ ఆరుగురి సభ్యులలో ఒక్కొక్కరి చొప్పున నామినీ ఫ్రం మైనింగ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్, నామినీ ఫ్రం మైన్స్ అండ్ జియాలజి డిపార్టుమెంటు, నామినీ ఫ్రం రీజనల్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్, హైదరాబాదు, నామినీ ఫ్రం లేబర్ డిపార్టుమెంట్, నామినీ ఫ్రం డిస్ట్రిక్టు కలెక్టరు, ప్రకాశం, నామినీ ఫ్రం మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలతో కూడిన ఒక హై-పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం అక్కడున్న క్వారీలన్నింటిని మైనింగ్ చేయకుండా ఆపివేయడం జరిగింది. ఈ హై-పవర్ కమిటీ వెరిఫికేషన్ చేసిన తరువాత ఎవ్వరైతే సేఫ్టీ నార్మ్స్ ప్రకారం మైనింగ్ చేయని వారందరిని క్వారీ చేయకుండా నిలిపివేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలలో ఉన్నవారందరిని గనుల యజమానులు కొంటున్నట్లు చెప్పారు. ఎవరేమనుకున్నా నన్ను మటుకు కొనలేదని తెలియచేస్తున్నాను. ఖచ్చితంగా రూల్సు ప్రకారం మైనింగ్ ఆపరేషన్ జరిగేటట్లు ప్రభుత్వం చూస్తుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ చెరుపల్లి సీతారాములు : అధ్యక్షా, సభా సంఘాన్ని వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ప్రస్తుత ప్రమాదం గురించి సాంకేతిక పరంగా విచారణ జరపవలసి ఉంది కాబట్టి డిపార్టుమెంటు తరపున హై-పవర్ కమిటీని వేయడం జరిగింది. సేఫ్టీ నార్మ్స్‌ను ఫుల్‌ఫిల్ చేసేదాకా చీమకుర్తిలో ఎక్కడా కూడా మైనింగ్ ఆపరేషన్ చేసే పరిస్థితి రాదని సభ ముఖంగా తెలియచేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, గనుల యజమాని నుండి నష్టపరిహారం ఇప్పించడమే కాకుండా నైతిక బాధ్యతగా చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేస్తుందో తెలియచేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రామిరెడ్డి గారూ, మంత్రి గారు సమాధానాన్ని ఇంకా పూర్తి చేయలేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రిగారిని తప్ప మిగతా వారిని కొన్నట్లు మంత్రి గారి సమాధానంలో అర్థమవుతుంది.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, సీతారామలు గారు అన్నది కరెక్ట్ కాదు. సభ్యులు ఏదో పాయింటు తీయడమనేది మంచి పద్ధతి కాదు.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : (మైక్‌లేకుండా) అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో ఎవ్వరిని ఎలా కొన్నా, నన్ను మాత్రం కొనలేదన్నారు. దీనిని బట్టి డైరక్టరును మిగతా వారిని కొన్నట్లు అర్థం వస్తుంది. రికార్డులు చూడండి.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, కొన్నారని చెప్పలేదు. సభ్యులు లేనిపోనివి కల్పించవద్దు.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : (మైక్‌లేకుండా) అధ్యక్షా, అనుకోకుండా మంత్రిగారి మనస్సులోని మాట బయటకు వచ్చింది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఇంతమంది సభ్యులు ఒకే సబ్జెక్టుపై మాట్లాడతామంటే ఎట్లా? దయచేసి సభ్యులందరూ కూర్చోండి.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, పెడర్థాలు తీయవద్దని సభ్యులకు చెప్పండి. బఫర్ జోన్ గురించి సభ్యులు అడిగిన దానికి, బఫర్ జోన్ అంటే దాని ప్రక్కన మరో క్వారీ ఉండాలి. ప్రమాదం జరిగిన క్వారీ ప్రక్కన ఉన్న బఫర్ జోన్ క్వారీ ఖాళీగా ఉంది. దీనిని ఇంకా ఎవ్వరికి అలాట్ చేయలేదు. అక్కడ తక్కువ భూమి ఉండడం వల్ల సేఫ్టీగా క్వారీ జరగడం లేదని గౌరవ సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. దీనికి సంబంధించి సేఫ్టీ మైన్స్ డిపార్టుమెంట్ వాళ్లతో కూడా మాట్లాడడం జరిగింది. దీని మీద అమాల్గమేషన్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. హై-పవర్ కమిటీ వెరిఫికేషన్ చేసిన తరువాత వారిచ్చే రికమండేషన్ల ప్రకారం తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. సేఫ్టీ మెజర్స్ విషయంలో కూడా కమిటీని వేస్తున్నాం. దీనికి సంబంధించి వివరాలు వచ్చిన తరువాత ఆ డీటైల్స్ ప్రకారం విచారణ జరిపి ఎవ్వరి రికమండేషన్లకు తావు లేకుండా కూలీలకు ఇబ్బంది లేకుండా కరెక్ట్‌గా క్వారీని అమలుచేయడానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దీనిలో అధికారుల తాలూకు నిర్లక్ష్యం కూడా ఉంది కాబట్టి ప్రభుత్వం కూడా కాంపెన్సేషన్ చెల్లించే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరో ప్రైయివేటు వ్యక్తుల చేత ఇప్పిస్తామంటే ఎలా? అడిగినా, అడగకపోయినా ప్రైయివేటు వాళ్లు కాంపెన్సేషన్ ఇస్తారు కాని ప్రభుత్వం నుండి కాంపెన్సేషన్ ఇప్పించే బాధ్యతను మంత్రి గారు తీసుకోవాలి. ప్రభుత్వం నుండి ఎంత మొత్తాన్ని కాంపెన్సేషన్‌గా ఇవ్వబోతున్నారో ఇప్పుడు సభలో మంత్రి గారు అనౌన్స్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, క్వారీ ప్రాంతాలలో రిస్క్ టీంలుంటే కొందరైనా బ్రతకడానికి అవకాశం ఉంటుంది కాబట్టి రిస్క్ టీంలను ఏర్పాటు చేసే విషయంలో మంత్రి గారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, ఆ ప్రాంతంలో చాలా మైన్స్ ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా రిస్క్ టీం ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తిరుమల శ్రీనివాసులు : అధ్యక్షా, పోస్ట్‌మార్టమ్ అయిన తరువాత నేను చెప్పదలచుకున్నదేమిటంటే, what is required for the future? There should be a better liaison between the Director of Mines Safety and the Director of Mines and Geology. జనరల్‌గా మైన్స్‌లో పనిచేసేవాళ్లకు మైన్ సేఫ్టీ గురించి అవేర్‌నెస్ చాలా తక్కువగా ఉంటుంది. వేరే రాష్ట్రాలలోని కార్మికులు మైన్ సేఫ్టీ గురించి అబ్జర్వ్ చేస్తారు. సేఫ్టీ వారోత్సవాలను ఏర్పాటుచేస్తే, so that there can be more awareness.

(శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారి నుండి ప్రొటెస్ట్ చేస్తామంటూ అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మరల మొదటికి వస్తున్నారు. What is this?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ప్రొటెస్ట్ చేసే ముందు నేను చెప్పేది వినమని గౌరవసభ్యులను కోరుతున్నాను. ప్రభుత్వం సీరియస్‌గా ఈ అంశాన్ని తీసుకుంది కాబట్టే రూ.12లక్షలను సదరు గని యజమాని నుండి కాంపెన్సేషన్‌గా ఇప్పించడం జరిగింది. నార్మల్‌గా అయితే, ఓనర్ తప్పుకోవడానికో లేక లక్ష రూపాయలో, లక్షన్నర రూపాయలో కాంపెన్సేషన్‌గా ఇచ్చి సరిపెట్టుకోవడానికే ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వం సీరియస్‌గా ఉంది కాబట్టే రూ.12లక్షల దాకా కాంపెన్సేషన్‌గా ఇవ్వడం జరిగింది. ఫ్యాక్టరీలలో జరిగే ఇన్సిడెంట్లలో కాని, ఇతర యాక్సిడెంట్లలో కాని రూ.12లక్షలు కాంపెన్సేషన్‌గా ఎక్కడ ఇచ్చారో చెప్పమనండి. కార్మికులు ధర్నా చేస్తే రూ.12లక్షలు కాంపెన్సేషన్‌గా ఇప్పించిన సందర్భం ఒక్కటైనా ఉంటే చెప్పమనండి. అనవసరంగా సభ్యులు ఎందుకు మాట్లాడతారు? రాములు గారి లాంటి ట్రేడ్ యూనియన్ నాయకులు చాలా మంది ఈ సభలో ఉన్నారు. జనరల్‌గా ఫ్యాక్టరీలలో యాక్సిడెంట్లు జరిగితే లేబర్ చట్టం ప్రకారం..

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రభుత్వం ఏ విధంగా నైతిక బాధ్యత తీసుకుంటుంది?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇటువంటి సంఘటనలు జరగడమనేది దురదృష్టకరం. కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తున్నామని మంత్రి గారు చెప్పారు. కమిటీ విచారణ నివేదిక రాగానే ఎవ్వరు బాధ్యులైతే, వారి మీద తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. నాగేశ్వరరావు గారు చాలా ఇన్సిడెంట్లను, యాక్సిడెంట్లను చూసే ఉంటారు. ఎప్పుడైనా ఇంత కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగిందా? ప్రభుత్వం స్ట్రిక్టుగా ఉండి శ్రద్ధ తీసుకోబట్టే రూ.12లక్షలు కాంపెన్సేషన్‌గా బాధిత కుటుంబాలకు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదనను అర్థం చేసుకున్న ఈ ప్రభుత్వం, కార్మికుడు బాధ పడితే కంట తడిపెట్టే ఈ ప్రభుత్వం ..

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

గని యజమాని నుండి నష్టపరిహారంగా రూ.6లక్షలు, మైనింగ్ అసోసియేషన్ వాళ్ల నుండి రూ.2లక్షలు ఇప్పించడం జరిగింది. చనిపోయిన కార్మికుల వివరాలు తెప్పించడం కూడా జరిగింది. వర్క్‌మెన్ కాంపెన్సేషన్ క్రింద పై. కొండలరావు అనే కార్మికునికి రూ.4,30,560లు, జి. శివారెడ్డి అనే కార్మికునికి రూ.4,39,900లు ఇవ్వడం జరిగింది.

మ.1.30

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : చట్ట ప్రకారం వాళ్లకు చెందుతాయి. ప్రభుత్వం ఎంత ఎక్స్‌గ్రేషియా ఇస్తోందనేది మా ప్రశ్న.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : ప్రభుత్వ పరంగాఒక్కొక్క కుటుంబానికి ....

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వ పరంగా కాదు, ప్రభుత్వం ఎంత ఇస్తుందో చెప్పండి.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : ప్రభుత్వపరంగా అన్నా, ప్రభుత్వమన్నా ఒకటే.

శ్రీ దాడి వీరభద్రరావు : రెండూ ఒకటి కాదు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వ్యవహరిస్తోంది. ప్రభుత్వానికి ఏ మాత్రం సానుభూతి లేదు. ప్రభుత్వం తాలూకు బాధ్యతలను విస్మరిస్తున్న వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ చేరుపల్లి సీతారాములు తదితరులు వాకౌట్ చేశారు.)

(శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు వైపు నుండి అంతరాయం)

MR. CHARIMAN: I am not allotting any time to you. I have given you forty five minutes. Still you want me to extend the time for this item?

SRI PUVVADA NAGESWARA RAO: Please permit us to register our protest. మీరు, లీవ్ ది ఛైర్ అనండి వెళ్లిపోతాను. మా అభిప్రాయం మేము చెప్పాలి కదాసార్! ఒక్క నిముషం టైం ఇవ్వండి. మీ ద్వారా ప్రభుత్వాన్ని చర్య తీసుకోమన్నాము. నైతిక బాధ్యత తీసుకుంటారా? అందుకు బాధ్యులైనవారిని శిక్షిస్తారా? కన్నా లక్ష్మీనారాయణగారు ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పారు – అది చాలా పెద్ద మొత్తమే, మేము కాదనడం లేదు ఇంకా ఎక్కువ ఇవ్వండి మేము కాదనడం లేదు. ఏదైనా, ఎంక్వైరీలో నిజాలు బయటకు రావడంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. వారు మనసువిప్పి మాట్లాడడానికి సిద్ధంగా లేరు కాబట్టి మేము మా ప్రొటెస్ట్ తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

MR. CHAIRMAN: Now, discussion on budget.

(శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం అజెండా ప్రకారం రెండవ కాలింగ్ అటెన్షన్ తీసుకోవలసిందిగా ఛైర్‌ను రిక్వెస్ట్ చేయసాగారు.)

**70వ నిబంధన కింద సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల నియామకాల గురించి**

**శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు (మాధ్యమిక శాఖ మంత్రి) :**

**"సెకండరీ గ్రేడ్ టీచర్ల రిక్రూట్‌మెంటుకు" సంబంధించి శాసనపరిషత్తు నియమావళిలోని 70వ నియమం క్రింద, ఎంఎల్‌సి శ్రీ దాచూరి రామిరెడ్డి, ఇతర ఎంఎల్‌సిలు ఇచ్చిన నెం. 139 నోటీసుకు సమాధానంగా సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు చేయు వివరణ.**

2008 డిఎస్‌సి క్రింద రిక్రూట్‌మెంటు కోసం ప్రభుత్వం 5-12-2008 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 159 ద్వారా, 11,832 స్కూలు అసిస్టెంట్ పదవులను, 2,719 పిఇటి పదవులను, 6,965 భాషా పండితుల పదవులను, 28,289 ఎస్‌జిటి పదవులను ప్రకటించడం కోసం హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ డైరెక్టరుకు అనుమతినిచ్చింది.

2008, ఆంధ్రప్రదేశ్ టీచర్ల నేరు నియామక (ఎంపిక పథకం) నియమావళిని 6-12-2008 తేదీగల విద్యా (సర్వీసు.VI) శాఖ ఎంఎస్ నెం. 161 జి.ఓ. లో జారీచేయడమయింది. మొత్తం 49,805 పదవులను భర్తీ చేయడానికి సి & డిఎస్‌ఇ 6-12-2008 తేదీన ప్రకటనను జారీచేసింది. 29-1-2009 తేదీగల విద్యా (సర్వీసు.VI) శాఖ ఎంఎస్.నెం. 28 జి.ఓ.లో ప్రభుత్వం డి.ఇడి అర్హతను కలిగివున్న అభ్యర్థులకు 30 శాతం ఎస్‌జిటి పదవులను రిజర్వు చేస్తూ 7వ నియమానికి నిబంధనను చేర్చుతూ 6-12-2008 తేదీగల విద్యా (సర్వీసు.VI) శాఖ ఎంఎస్.నెం. 161 జి.ఓ. కు సవరణను జారీచేసింది.

2009, మే నెలలో వ్రాత పరీక్షను నిర్వహించి, 2009, జూన్ నెలలో ఫలితాలను ప్రకటించడమయింది. 6-10-2009 తేదీగల ఎంఎస్.నెం. 112 జి.ఓ.లో ప్రభుత్వం స్కూలు అసిస్టెంటులు, ఫిజికల్ ఎడ్యుకేషను టీచర్లు, భాషా పండితుల పదవులకు నియామక ప్రక్రియను ప్రారంభించడానికి ఉత్తరువులను జారీచేసింది. అందువల్ల, వాస్తవంగా లభ్యంగా వున్న ఖాళీల మేరకు, 11,852 స్కూలు అసిస్టెంటు పదవులను ప్రకటించగా, 10,959 పదవులకు, 2,719 పిఇటి పదవులను ప్రకటించగా 2,422 పదవులకు, 6,965 భాషా పండితుల పదవులను ప్రకటించగా 5,158 పదవులకు నియామక ఉత్తరువులను జారీచేయడమయింది. 2008 డిఎస్‌సి లో ప్రకటించిన పదవులలో 200 స్కూలు అసిస్టెంటులు, 136 ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, 813 భాషా పండితులు మొత్తం 1,149 పదవులకు కొరత ఏర్పడింది.

-2-

బి.ఇడి అర్హతతో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి) పదవుల నియామకాన్ని ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్‌లోను, గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోను ప్రశ్నించడం జరిగింది. ప్రస్తుతం ఈ విషయాన్ని ఎస్ఎల్‌పి (సి) నెం. 27031/2008, ఎస్ఎల్‌పి (సి) నెం. 30860/2008, ఎస్ఎల్‌పి (సి) నెం. 24396/2009 లో గౌరవ భారత సుప్రీంకోర్టు దృష్టికి తీసుకుని రావడం జరిగింది. గౌరవ భారత సుప్రీంకోర్టు తన ఉత్తరువు తేది 9-11-2009 న ఈ విషయాన్ని విస్తృత ధర్మాసనానికి పంపింది. గౌరవ భారత సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తన తీర్పును ప్రకటించే వరకు, ఎస్‌జిటి పదవులకు తదుపరి రిక్రూట్‌మెంట్‌ను చేపట్టడానికి వీలు కలుగదు. గౌరవ భారత సుప్రీంకోర్టు ద్వారా కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ విషయాన్ని కొత్త ఢిల్లీలోని అడ్వకేటు-ఆన్-రికార్డ్స్ తో సంప్రదిస్తున్నది. అయితే, ఎస్ఎల్‌పి లలో తుది విచారణ అయ్యేంత వరకు, సెకండరీ గ్రేడు టీచరు పదవులను భర్తీ చేయడానికి అనుమతించవలసిందిగా ప్రార్థిస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అదనపు అఫిడవిట్‌ను దాఖలు చేసే విషయంపై అడ్వకేటు జనరలు సలహాను కోరడం జరుగుతున్నది.

**డి. మాణిక్య వరప్రసాదరావు,**
**సెకండరీ విద్య, ప్రభుత్వ ఎగ్జామినేషన్లు, ఆంధ్రప్రదేశ్**
**రెసిడెన్షియల్ పాఠశాలలు, హైదరాబాదు పబ్లిక్ స్కూళ్లు,**
**ఇంటర్మీడియట్ విద్యా శాఖ మంత్రి.**

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇది కేవలం నిరుద్యోగులైన ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్య కాదు. 40 వేల మంది టీచర్లు లేకుండానే, ఈ రోజు ఎలిమెంటరీ స్కూళ్లలో పిల్లలకు పాఠాలు చెప్పబడుతున్నాయి. అందువల్ల ఆ వైపునుండి కాకుండా, స్కూళ్లను దృష్టిలో పెట్టుకొని చూడండి. వాళ్ల ఉద్యోగాల సంగతి దృష్టిలో పెట్టుకొని, ఏదో విద్యా వాలంటీర్లను అపాయింట్ చేశామని కాకుండా ఇప్పుడు మీరు సుప్రీంకోర్టు తీర్పు త్వరగా వచ్చేవిధంగా ప్రభుత్వమేమైనా తగు చర్యలు తీసుకుంటోందా? స్కూళ్లవైపునుండి ఆలోచించి ప్రత్యేకమయిన పర్మిషన్ తెచ్చుకునేట్లుగా మీరు చెయ్యగలరా? వీలున్నంతలో స్పెషల్ విద్యా వాలంటీర్ల రూపంలో ఎవరైతే సెలక్ట్ అవుతారో వాళ్లను అకామడేట్ చేసి సమస్యను పరిష్కరించగలరా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మెగా డియస్సీ అని నోటిఫికేషన్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇరవై అయిదు వేల మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే, ఈ రిక్రూట్‌మెంట్ జరగకపోవడం వల్ల ట్రాన్స్‌ఫర్ కాబడిన వాళ్లందరూ ఆ స్కూలు నుండి వెళ్లే అవకాశం లేకుండా యథాతథంగా పాతస్కూలులోనే ఉండవలసిన పరిస్థితి ఉన్నది. అంటే పిల్లలను దృష్టిలో పెట్టుకొని ఈ పని చేయవలసి వచ్చింది. ఎప్పటిలోగా రిక్రూట్‌మెంట్ చేస్తారు? 2006 లో ఇదే పరిస్థితి ఏర్పడితే అడ్వకేట్ జనరల్ సలహా తీసుకొని సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ ఫైల్ చేసి అప్పటి పరిస్థితులకనుగుణంగా వీరిని తాత్కాలికంగా నియమించడం జరిగింది. కనీసం ఏప్రియల్ నాటికైనా ఆయా పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాము. ఈనెల 5 వ తేదీనాడు చలో అసెంబ్లీ అంటూ కొన్ని వేలమంది హైదరాబాదు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఖచ్చితంగా స్కూలు పుర్తయ్యేనాటికి టీచర్లకు బదిలీలు జరిగి, రిక్రూట్‌మెంట్ జరగాలని కోరుతున్నాము. సబార్డినేట్ సర్వీసు రూల్సు ప్రకారం 10A కింద తీసుకునే అవకాశముంది. గతంలో కూడా ఇలా చేసిన దాఖలాలు ఉన్నాయి కాబట్టి, ఇప్పుడు కూడా వాళ్లందరికీ ఉద్యోగాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : మంత్రిగారు రెండు పేజీలు రిపోర్టు ఇచ్చారు. ఇది రెండు భాగాలుగా ఉన్నది. మొదటిది స్కూలు అసిస్టెంట్లు, భాషా పండితులు, పిఇటిలు మొత్తం 1149 పోస్టులు దొరకక అపాయింట్‌మెంట్ ఇవ్వలేదనే మాట వాస్తవమని పేర్కొన్నారు. పోస్టులు దొరకకపోతే డిపార్టుమెంట్ వాళ్లు బై గ్రేడ్‌లో అయినా సరే అపాయింట్ చేసుకోవడానికి ప్రతిపాదన పంపితే ఆర్థిక శాఖవారు పేచీ పెట్టారని తెలిసింది. ఇది చాలా అన్యాయం. తెలంగాణాలో చాలా సంవత్సరాలు ఆ పద్ధతి ఉన్నది. రెండవది సెకండరీ గ్రేడ్ టీచర్ల విషయంలో సుప్రీంకోర్టు విషయం గురించి చెప్పారు. ఏకీకృత సర్వీసు రూల్స్ రాకపోయినా అడ్‌హక్ రూల్సు ప్రకారం కొన్ని వేల ప్రమోషన్లు ఇచ్చాము. ఈ పోస్టులు తక్కువగా చెప్పడానికి కారణం లెక్కల తప్పులతో పాటు ప్రైమరీ స్కూళ్లలోని కొన్ని పోస్టులను సప్రెస్ చేసి సెకండరీ గ్రేడ్ పోస్టులను, సక్సెస్ పాఠశాలలో అప్‌గ్రేడ్ చేయడం వల్ల ఈ సమస్య వచ్చింది. ఏది ఏమైనా వీటిని భర్తీ చేయడం గవర్నమెంట్ ప్రతిష్టకు సంబంధించినటువంటి విషయం. సుప్రీంకోర్టులో ఏప్రియల్ 12 వతేదీన విచారణ ఉన్నట్లు పేపర్లో వచ్చింది. తీర్పు వచ్చినా రాకపోయినా వాళ్లను స్పెషల్ టీచర్లుగా తీసుకొని ఈ నెలాఖరులోపల నియమిస్తారని ఆశిస్తున్నాను.

మ. 1.40

శ్రీ బి. మోహన్ రెడ్డి : డియస్సీలో తప్పుడు నివేదికలు ఇచ్చినటువంటి ఆఫీసరుపైన ఎటువంటి చర్య తీసుకున్నారు? గతంలో ఇదే హౌజ్‌లో మేము గొడవ చేశాము. పట్టించుకోలేదు. రెండవది ఈ టీచర్లు ఎవరైతే

ఉన్నారో నోటిఫికేషన్ ప్రకారం అపాయింట్ చేయవలసినవసరం ఉంటుంది. ఎన్ని పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారో, అన్ని పోస్టులను తాత్కాలికంగానైనా 10ఏ ప్రకారం అపాయింట్ చేస్తే బాగుంటుంది. (మైక్ లేదు.) ఉపాధ్యాయులందరూ మాకు ఎందుకు అపాయింట్‌మెంట్‌లు ఇవ్వరని, ఈనెల 5వ తారీఖున హైదరాబాదుకు బయల్దేరి వస్తున్నారు.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు : అధ్యక్షా, డిఎస్‌సి రిక్రూట్ మెంట్లో, ఎస్‌జిటి పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టులు ఒక వివాదం పెండింగ్‌లో ఉంది. దానికి సంబంధించిన స్టేట్‌మెంట్ అంతా ప్రస్తుత స్టేట్‌మెంట్లో రావడం జరిగింది. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు లార్జర్ బెంచ్‌కి రిఫర్ చేయడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : (సెకండరీ విద్యా శాఖా మంత్రిని ఉద్దేశించి మాట్లాడారు.) మనకు స్టాండింగ్ కమిటీలు లేవు. Kindly you hold review meetings with these Members on periodical basis. The Hon'ble Members will give their suggestions and you can sort out the issues. Other wise, we cannot allow every thing for discussion on the Floor of the House.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, నేను వాళ్ళను రెగ్యులర్‌గా కలుస్తూనే ఉంటాను. ఈ వివాదం మొత్తం సుప్రీంకోర్టులో ఉండడం వలన రాష్ట్ర ప్రభుత్వం దీనిలో ముందుకు వెళ్ళడానికి సుప్రీం కోర్టు అడ్వకేట్ అభిప్రాయం, గౌరవ సభ్యుల అభిప్రాయాలను కూడా తీసుకుని, నిరుద్యోగుల సమస్యనుంచి పూర్తిగా బయటపడగలగడానికి తగు ప్రత్యామ్నాయాల కోసం స్టడీ చేస్తున్నాము. ఇది చాలా కీలకమైన సమస్య. ముఖ్యమంత్రిగారు ఎక్కడకు వెళ్ళినా ఉపాధ్యాయులందరూ రెక్వెస్ట్ చేస్తున్నారు. టీచర్ ఎం.ఎల్.సి.లు కనుక వచ్చినట్లయితే, వారిని కూడా తీసుకుని ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెడతాను. మనమందరం కలిసి ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని ఆలోచిద్దాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి : (మైక్ లేదు.) అధ్యక్షా, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారి వద్దకు వెడదామన్నారు. ఖచ్చితంగా తేదీ, సమయం చెప్పమనండి.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : నేను ఈ రోజు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి టైం ఫిక్స్ చేసి, మీకు చెబుతాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్లోనో, 1149 పోస్టులను భర్తీ చేయలేకపోయాము. మేము అడిగేదేమిటంటే ఈ పోస్టులను ఎందుకు భర్తీ చేయలేకపోయారు? దీనికి ఏమీ లిటిగేషన్ లేదు. సుప్రీంకోర్టు, హైకోర్టు, ట్రిబ్యునల్ ఏదీ లేదు. ఇవన్నీ నోటిఫైడ్ వేకెన్సీస్.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు : అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారు అడుగుతున్న సమస్యకి సంబంధించి, ఆ పోస్టులకు శాన్‌క్షన్ లేదు. శాన్‌క్షన్ కోసం ఆర్థిక శాఖకు వ్రాశాము. ఆర్థిక శాఖ నుంచి పర్మిషన్ వచ్చిన వెంటనే వీళ్ళకి రిక్రూట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది.

(అంతరాయం)

నోటిఫై చేశాము, డిఎస్సి జరిపాము, ఆర్థిక శాఖ నుంచి అనుమతి వచ్చిన వెంటనే వారందరికీ జాబ్స్ ఇస్తామని చెబుతున్నాము.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : (మైక్ లేదు) మీరే చెప్పారు, జీవోల ప్రకారంగా ఇన్ని పోస్టులను భర్తీ చేస్తాము...

(అంతరాయం)

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే, డిఎస్సికి సంబంధించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కానీ, ఎస్జిటి పోస్టులు కానీ, కొంత షార్ట్ ఫాల్ ఉంది. ఈ షార్ట్ ఫాల్ని గౌరవ ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేశారు. దీనికి సంబంధించిన ఫైల్ సర్క్యులేట్ చెయ్యమని చెప్పారు. స్కూల్ అసిస్టెంట్ల పోస్టులకు సంబంధించి ఆల్రెడీ ఆర్థిక శాఖకు వెళ్ళింది. దీనికి సంబంధించి మేము వర్కవుట్ చేయడం జరిగింది. ఈ సమస్య మొత్తాన్ని కూడా ఏ విధంగా పరిష్కరించాలని ముఖ్యమంత్రిగారితో నూ, మీ అందరితో ఒక మీటింగ్ పెట్టి తగు ఆలోచన చేద్దాము.

(అంతరాయం)

MR. CHAIRMAN: Now, the Papers to be laid on the Table are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy of the Annual Statement of Account of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2008-2009, as required under Section 619-A(3) (b) of the Companies Act, 1956.

2. A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2008-2009, as required under Sections 617, 619, 619 (A) and 619 (B) of the Companies Act, 1956.

**2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు**

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ) : అధ్యక్షా, 2010–11 సంవత్సరం బడ్జెట్పై సిపిఐ తరఫున చర్చలో పాల్గొనే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారు సాంప్రదాయంగానే ఈ సంవత్సరం కూడా భారీ బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగింది. అదే సందర్భంగా గత సంవత్సరం బడ్జెట్కన్నా శాస్త్రీయంగా 10 శాతం పెంచుకుంటూ, ఈ సంవత్సరం కూడా ప్రెస్టేజ్ కోసమే ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టినట్లు మాకు అర్థమవుతోంది. ప్రపంచంలో, దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం కారణంగా, అదేవిధంగా మన రాష్ట్రంలో ప్రత్యేకమైన పరిస్థితులు, వరదలు, కరవు ఉన్నాయంటూనే, ఈ సంవత్సరం భారీ బడ్జెట్ని పెట్టడం జరిగింది. ముఖ్యంగా 40 లక్షల టన్నుల ఆహారధాన్యాలు తగ్గిపోతాయని చెప్పి, వారు చెపుతున్నారు. దీనికి ఒక ముందస్తు ప్రణాళిక మన ప్రభుత్వం వైపు నుంచి ఉండాలి.

(శ్రీ గిడుగు రుద్రరాజు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

అధ్యక్షా, మన ప్రణాళికేతర బడ్జెట్‌లో 65 శాతం దీనికి కేటాయింపులు జరగడమనేది, అలాగే ప్రణాళికలకు 35 శాతం మాత్రమే బడ్జెట్‌లో కేటాయింపులు జరగడమనేది ఇది మన రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గత సంవత్సరం ప్లానింగ్ బడ్జెట్‌కి, ఇంకా ఈ సంవత్సరం దాదాపు రూ.108 కోట్లు కోత విధించి, ఈ రాష్ట్రం ఏమాత్రం అడుగు ముందుకు వెయ్యలేనటువంటి పరిస్థితిలో ఉంది. అలాగే మన బడ్జెట్‌లో రాబడికి తగ్గట్లుగా అప్పులు చూపిస్తున్నారు. కానీ గతంలో ఆశించినట్లుగా మనకు రాబడులు అంతగా రాలేదు. దాని ఫలితంగా ఈ సంవత్సరం బడ్జెట్ అమలులో దాదాపు 10 నుంచి 20 శాతం వరకు కోత విధించడం జరిగింది. ఏది ఏమైనా ప్రజల మీద పన్నులు వెయ్యాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్లు అర్థమవుతోంది. విద్యుచ్ఛక్తి, రవాణా, భూముల అమ్మకం, ట్రాన్స్‌పోర్టుకి సంబంధించి, ముఖ్యంగా ఎక్సైజ్ మొదలైన రంగాల ద్వారా పన్నులు పెంచి, నడక సాగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి కలలు, ఆయన ఆశయాలన్నీ ముందుకు తీసుకువెడతామని చెపుతున్నా, ఆయన ప్రారంభించిన పథకాలన్నింటిపై కూడా ఇవాళ నీళ్లు పోసే పరిస్థితిలో ఈ ప్రభుత్వంలో కన్పిస్తున్నది. ఈరోజు ఆహారభద్రత కల్పిస్తామని చెప్పినా, లేకపోతే రాష్ట్రపతి ద్వారా చెప్పినా, ఈరోజు మన రాష్ట్రం ఆ వైపుగా పయనించే పరిస్థితిలో లేదు. ఎన్నికల ప్రణాళికలో నాలుగు కిలోల నుంచి 6 కిలోల వరకు సబ్సిడీ బియ్యం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆవైపుగా ప్రయాణం చెయ్యడం లేదు. పైగా దీనికి 500 కోట్ల రూపాయలు కోత విధించి ఇవ్వడం జరిగింది. దానిని ఏవిధంగా భర్తీ చెయ్యాలంటే, రేషన్ కార్డులలో బోగస్‌వి ఉన్నాయి కాబట్టి, తద్వారా వాటిని రద్దు చేసి, ఈ లోటుని భర్తీ చేసుకోవాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్లు అర్థమవుతోంది.

మ. 1.50

అంతే కాదు. రేషన్‌కార్డుల వెరిఫికేషన్ విషయమై చాలామంది పేదప్రజలలో భయాందోళనలు ఉన్నాయి. అవసరమైన అర్హతలున్న వారిని ఆదుకోవాలనే ఆలోచన వైపుగా ఈ ప్రభుత్వం పయనించని పరిస్థితి ఉంది. అలాగే ధరలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఇంతకుముందు బడ్జెటులో ధరల నియంత్రణ మండలికి రూ. 30 కోట్లు కేటాయించినా, ఈ ప్రభుత్వం ఈసారి ధరల వూసే లేకుండా ధరల భద్రత ఈ రాష్ట్రప్రభుత్వం కల్పిస్తుందనే మాట లేకుండా చేసిన పరిస్థితి ఉంది. ధాన్యం నిల్వలు విపరీతంగా గోడౌన్లలో దాచుకునే పరిస్థితి ఉంది. వాటిని బయటకు లాగి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ఆలోచన లేని పరిస్థితి ఉంది. విద్యుత్ సబ్సిడీభారం దాదాపు రూ. 1500 కోట్లు తగ్గించడం జరిగింది. 7 గంటల నుండి 9 గంటలు విద్యుత్ ఇస్తామని చెబుతున్నారు. ఆ మాట చతికిలబడిన పరిస్థితి ఉంది. డిమాండ్‌కు సరిపడిన జనరేషన్ లేని పరిస్థితి కనిపిస్తోంది. అలాగే విద్యుత్‌ను ఆదా చేసుకోవలసిన అవసరం కూడా ఉంది. గ్యాస్‌ద్వారా నికర ఉత్పత్తిని సాధించుకుని మనకు కావలసిన డిమాండ్‌కు సరిపడ చేసుకోవాలి. జాతీయ విధానంలో పేదలకు ఆవాసగృహాలు చేర్చాలని మేము చెబుతున్నాము. రాజశేఖర రెడ్డిగారి ఆశయాలు ముందుకు తీసుకునిపోతామని చెబుతున్నా, ఈ ప్రభుత్వం జలయజ్ఞానికి తూట్లు పొడిచిందని చెబుతున్నాను. గతంలో రూ.17,900 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.15,110 కేటాయించి రూ.2800 కోత పెట్టిన పరిస్థితి ఉంది. ఇందులో పెండింగ్ బిల్స్ పోను, జలయజ్ఞం సాఫీగా జరుగుతుందా లేదా అనేది మాకు అనుమానం. ఖచ్చితంగా ముందుకు సాగుతుందని ఇరిగేషన్ శాఖ నుండి క్లారిఫికేషన్ కావాలి. ఇరిగేషన్ శాఖ తన అవసరాల నిమిత్తం ఆర్థిక శాఖను ఎంత అడిగిందనేది మనకు తెలిసిన విషయమే. ప్రాజెక్టులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టి ఏది అవసరం ఉంటుందో, ఏది త్వరగా పూర్తవుతుందో వాటిని పూర్తిచేయాలి. అలాగే పులిచింతలకు రూ. 150 కోట్లు

పోయినసారి కేటాయించితే, ఈ సంవత్సరం రూ. 125 కోట్లు కేటాయించారు. కృష్ణా డెల్టాకు గత సంవత్సరం రూ. 50 కోట్లు ఇస్తే దానిని రూ. 34 కోట్లుగా ఇపుడు కుదించడం జరిగింది. పునరావాసానికి సంబంధించి కూడా మానవతా దృక్పథంతో పరిష్కారం చేయాలి.

పక్కా ఇంటి కోసం గతంలో రూ. 1800 కోట్లు కేటాయించారు, ఈ సంవత్సరం కూడా రూ. 1800 కోట్లు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు, పక్కా ఇండ్లు ఈ బడ్జెటుతో ఏవిధంగా ముందుకు తీసుకునిపోతారని అడుగుతున్నాను. పూర్తయింది మూడవ వంతు. ఇంకా మూడింట రెండవంతులు నిర్మాణం జరగలేదు. స్వంత ఇంటి కల కలగానే మిగిలిపోయే పరిస్థితి ఉంది. ఇల్లు పీకి పందిరి వేసే పరిస్థితి కనిపిస్తోంది. అదే సామెత మనకు గుర్తుకు వస్తున్నది. రాజశేఖర రెడ్డిగారి పథకాలు – ఉపాధి, జలయజ్ఞం, ఉచితవిద్య, ఇబిసి స్కాలర్‌షిప్స్‌కు రూ. 4879 కోట్లు కోతపెట్టడం గమనించవలసిన అంశం. వ్యవసాయ అనుబంధ రంగాలకు కూడా కోతపడింది. రూ. 3028 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది చాలా ప్రాధాన్యత కలిగిన రంగం. దీనికి అధిక మొత్తాలు కేటాయించాల్సి ఉండగా, గ్రామీణాభివృద్ధి, రైతుకూలీలు, చేతివృత్తులు, సంక్షేమ కార్యక్రమాల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. ఇందులో కొనుగోలు శక్తి పెంచాల్సిన అవసరం ఉంది. రైతులకు నమ్మకమైన విధానం కల్పించాలి. రైతు పండించిన పంటకు కావలసిన మద్దతుధర ఇప్పించాలి. అలాగే స్వా మినాథన్ కమిటీ సిఫారసులను కూడా అమలుచేయాలనే ఆలోచన లేదు. పంచాయతీరాజ్, మునిసిపాలిటీలు, స్త్రీ ల విద్యావకాశాలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు అన్నింటికీ గత బడ్జెటుతో పోలిస్తే ఈ సంవత్సరం రూ. 5520 కోట్లు పెంచారు. అందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. హైచ్ ఐ వి రోగులకు, రాజీవ్ బాల రక్షక్ పథకం పెట్టారు దానికి అభినందిస్తున్నాను. ఉపాధి హామీ నిధులు అవినీతి, అక్రమ మార్గాలు పడుతున్న పరిస్థితిని స్వయంగా ప్రభుత్వాలే ఒప్పుకునే పరిస్థితి కనిపిస్తోంది. రూ. 300 కోట్లు మన రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుండి అధిక నిధులు రాబట్టే ఆలోచన మన ప్రభుత్వానికి లేని పరిస్థితి ఉంది. తద్వారా ప్రతి ఒక్క పనిచేసే కుటుంబానికి 100 రోజులు పనికల్పించే అంశం, రూ. 120 లు కూలి ఇచ్చే దిశగా ఈ పథకం పకడ్బందీగా అమలుచేయాల్సిన అవసరం ఉంది. వై ఎస్ ఆర్ మానసపుత్రిక రాజీవ్ ఆరోగ్యశ్రీకి నిధులు తగ్గించారు. ఆయన బ్రతికివున్నంత కాలం ఆరోగ్యశ్రీకి ఆ పరిస్థితి లేదు. నిమ్స్ వెళితే దాని పరిస్థితి అర్థం అవుతుంది. పిహెచ్‌సి గ్రామాలలో జాతీయ ఆరోగ్య విధానం క్రింద రాష్ట్ర బడ్జెటులో 7 శాతం కేటాయించాల్సి ఉండగా, 4 శాతం మాత్రమే కేటాయించిన పరిస్థితి ఉంది. పిహెచ్‌సిలలో 24 గంటలు పనిచేసే హాస్పిటల్స్ ఉన్నాయి. అందులో గైనకాలజిస్ట్, పీడియాట్రీషియన్ వంటి స్పెషలిస్ట్‌లు లేని కారణంగా ఆ హాస్పిటల్స్ 24 గంటలు పనిచేసే పరిస్థితి లేదు. మందులు, పరికరాలు లేవు ఎంఎల్‌ఏలతో పాటు ఎంఎల్‌సిలకు ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం నిధుల వినియోగంలో కనీసం ఈ ఆర్థిక సంవత్సరం నుండయినా భాగాస్వాములను చేయాలని మరీ మరీ కోరుతున్నాను. అలాగే ఎంఎల్‌సిలకు కూడా నియోజకవర్గ నిధుల కేటాయింపులో విచక్షణాధికారం ఇవ్వాలి. ఇన్‌చార్జి మంత్రులకు ఇస్తే సమస్యలు, ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. రాజీవ్ విద్యామిషన్ ద్వారా పాఠశాలలకు గాని, టీచర్స్‌కు గానీ ఇచ్చే గ్రాంటులు రెట్టింపు చేయాలని కోరుతున్నాను. అలాగే కృష్ణా యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. చివరగా భూభారతి అంటున్నాము. దానికి మార్గదర్శకం అంటున్నాము. దానికి సమగ్రమైన సర్వే చేయడానికి నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న భూభారతిని అన్ని జిల్లాలకు విస్తరింపజేసి చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వభూములను గుర్తించాలి. రైతులకు మధ్య తగవు లేకుండా చేయాలి. కోనేరు రంగారావు భూ కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ సిఫారసులు అమలుచేయడానికి సరైన యంత్రాంగం లేని పరిస్థితి ఉంది. అలాంటివి చేయాల్సిన అవసరం ఉంది. పంచినభూములకు హక్కు కల్పించాలి. విజయవాడ నగరంలో పట్టాలు

ఇచ్చారు. వాటికి హక్కులు లేవు, రిజిస్ట్రేషన్ సౌకర్యం లేదు. దాని ద్వారా ప్రభుత్వానికి రాబడి వస్తుంది. దానిని చేయాలని కోరుతున్నాను. ఇందిరమ్మ గ్రామాలు అంటున్నారు. పక్కా ఇండ్ల నిర్మాణానికి రోడ్స్, లైట్లు, మంచినీరు వంటి సదుపాయాలు చేయాల్సిన అవసరం ఉంది.

మ. 2.00

అధ్యక్షా, ప్రతి శాఖలో మీరు అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులను తీసుకుంటున్నారు. అయిదు సవంత్సరాలు పైబడిన వారందరిని కూడా పర్మనెంట్ చేయాలని మిమ్మలను కోరుతున్నాను. చివరిగా మీరు రాజీవ్ ఉద్యోగ శ్రీ పథకానికి చాలా తక్కువగా నిధులు కేటాయిస్తున్నారు. ఈ రోజు ఉపాధి లేక యువకులు ప్రక్క మార్గాన పడుతున్న పరిస్థితి వుంది. వీరందరికి కూడా వారికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు మన బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సినటువంటి అవసరం వుంది. సంక్షేమ బాటలో చేపట్టినటువంటి హాస్టళ్ల నిర్మాణాలు, వాటికి కావలసిన సౌకర్యాలను కల్పించి మొత్తం పూర్తి చేయాలని నేను కోరుతున్నాను. అలాగే చేనేత వృత్తిదారులందరినీ మనం ఆదుకోవాల్సినటువంటి పరిస్థితి వుంది. చేనేత రంగానికి కేటాయించినటువంటి 312 కోట్ల రూపాయలు ఈనాటి వరకు కూడా వినియోగం చేయలేదు. వాటిని వినియోగించాలని ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: The House is adjourned to meet at 10.00 a.m., tomorrow, Wednesday the 3rd March, 2010.

(Then the House adjourned at 2.01 p.m., to meet again at 10.00 a.m., Wednesday, the 3rd March, 2010)